'జగనన్న విద్యా దీవెన'
పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్..
క్రమం తప్పకుండా ఏ త్రైమాసికం ఫీజు ఆ త్రైమాసికం అయిన వెంటనే చెల్లిస్తూ..
జులై-సెప్టెంబర్, 2023 త్రైమాసికానికి 8.09 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుస్తూ రూ. 584 కోట్లను నేడే పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరంలో బటన్ నొక్కి నేరుగా తల్లులు, విద్యార్థుల జాయింట్ ఖాతాల్లో జమ చేయనున్న గౌ॥ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

'జగనన్న విద్యా దీవెన'
పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్..
నేడు అందిస్తున్న రూ. 584 కోట్లతో కలిపి ఇప్పటి వరకు విద్యా దీవెన, వసతి దీవెనల క్రింద జగనన్న ప్రభుత్వం చేసిన, చేస్తున్న వ్యయం మొత్తంగా రూ. 18,576 కోట్లు.. ఇది గత ప్రభుత్వం చేసిన వ్యయం కంటే రూ. 6,435 కోట్లు అధికం..

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
29-12-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 329, పేజీలు : 10+4 వెల : 6.50




శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

జగనన్న విద్యా దీవెన
పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్..
క్రమం తప్పకుండా ఏ త్రైమాసికం ఫీజు ఆ త్రైమాసికం అయిన వెంటనే చెల్లిస్తూ..

జులై - సెప్టెంబర్, 2023 త్రైమాసికానికి 8,09,039 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుస్తూ రూ. 584 కోట్లను నేడే పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరంలో బటన్ నొక్కి తల్లులు, విద్యార్థుల జాయింట్ ఖాతాల్లో నేరుగా జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..



జగనన్న విద్యా దీవెన క్రింద నేడు అందిస్తున్న రూ.584 కోట్లతో కలిపి ఇప్పటి వరకు విద్యా దీవెన, వసతి దీవెనల క్రింద జగనన్న ప్రభుత్వం చేసిన, చేస్తున్న వ్యయం మొత్తంగా రూ.18,576 కోట్లు.. ఇది గత ప్రభుత్వం చేసిన వ్యయం కంటే రూ. 6,435 కోట్లు అధికం..



'జగనన్న విద్యా దీవెన'

గత ప్రభుత్వ హయాంలో ఎన్నడూ జరగని విధంగా పేద విద్యార్థులు కూడా పెద్ద చదువులు చదవాలన్న సమున్నత లక్ష్యంతో.. ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు చదివే పేద విద్యార్థులు కాలేజీలకు చెల్లించాల్సిన పూర్తి ఫీజుల మొత్తాన్ని క్రమం తప్పకుండా ఏ త్రైమాసికానికి ఆ త్రైమాసికం ముగిసిన వెంటనే కుటుంబంలో ఎంత మంది పిల్లలుంటే అంత మంది పిల్లలకు ఇస్తూ, తల్లులు, విద్యార్థుల జాయింట్ అకౌంట్లో నేరుగా జమ చేస్తున్న జగనన్న ప్రభుత్వం..

'జగనన్న వసతి దీవెన'

గత ప్రభుత్వ హయాంలో ఎన్నడూ జరగని విధంగా ఉన్నత చదువులు చదివే పేద విద్యార్థులు భోజన, వసతి ఖర్చుల కోసం ఇబ్బంది పడకుండా ప్రతి విద్యా సంవత్సరంలోనూ (జూన్ -జూన్) రెండు వాయిదాల్లో ఐటిఐ విద్యార్థులకు రూ.10 వేలు, పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ.15 వేలు, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు అభ్యసించే వారికి రూ. 20 వేల చొప్పున ఆర్థిక సాయం.. కుటుంబంలో ఎంత మంది చదువుతుంటే అంత మందికీ.. తల్లులు, విద్యార్థుల జాయింట్ ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్న జగనన్న ప్రభుత్వం..

ఫైనల్ పరీక్షలు రాసిన, కోర్సు ముగుస్తున్న విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదన్న ఉద్దేశ్యంతో ఆయా త్రైమాసికాలు ముగియక ముందే మే 2023, ఆగస్టు 2023 లలో 2,00,648 మంది విద్యార్థులకు మేలు చేస్తూ రూ.185.85 కోట్లు ఇప్పటికే విడుదల చేయడం జరిగింది.. ఫైనల్ పరీక్షలు ఇటీవలే ముగిసిన లేదా పరీక్షలకు సన్నద్ధం అవుతున్న 59,724 ఫైనల్ ఇయర్ విద్యార్థులకు కూడా ప్రస్తుత జగనన్న విద్యా దీవెన లో భాగంగా నిధులు విడుదల చేయబడుతున్నాయి..

తల్లులకు, విద్యార్థులకు మనవి..

మీ ఖాతాల్లో జమ అయిన ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్మును వారం, పది రోజుల్లో కళాశాలలకు చెల్లించాలని విజ్ఞప్తి.. ప్రభుత్వం విడుదల చేసిన ఫీజు మీకు అందిన తర్వాత కూడా మీరు కళాశాలకు చెల్లించకపోతే, తదుపరి విడత నేరుగా కాలేజీలకే జమ చేయవలసి వస్తుంది..

అధికారంలోకి వచ్చిన ఈ 55 నెలల కాలంలో కేవలం విద్యా రంగ సంస్కరణలపై మన జగనన్న ప్రభుత్వం చేసిన, చేస్తున్న వ్యయం అక్షరాలా రూ.73,417 కోట్లు..




"జగనన్న విద్యా దీవెన" కు సంబంధించి సందేహాలు, సూచనలు, ఫిర్యాదుల కొరకు
జగనన్నకు చెబుదాం
1902
టోల్ ఫ్రీ నంబర్



శ్రీ. మేరుగు నాగార్జున, సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు
శ్రీ. బొత్స సత్యనారాయణ, విద్యా శాఖా మాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి "జగనన్న విద్యా దీవెన" కార్యక్రమంలో భాగంగా 29 డిసెంబర్, 2023 ఉదయం 10 గంటలకు పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో బటన్ నొక్కి ఫీజు రీయింబర్స్‌మెంట్ ను తల్లుల, విద్యార్థుల జాయింట్ ఖాతాల్లో నేరుగా జమ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు..
జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌరసంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



గురువారం బెంగళూరులో టిడిపి ఫోరం సమావేశంలో మాట్లాడుతున్న చంద్రబాబు

# ప్రపంచమే హద్దుగా తెలుగుజాతి ఎదగాలి

## ఎక్కడున్నా రాష్ట్రం కోసం అడుగువేయాలి

## ప్రతి ముగ్గురు ఐటి ప్రొఫెషనల్స్‌లో ఒక తెలుగువాడు

## బెంగళూరు టిడిపి ఫోరం సమావేశంలో చంద్రబాబునాయుడు

**అమరావతి, డిసెంబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు ప్రజల జీవితాల్లో నవశకం రావాలని, తెలుగు జాతి నెంబర్1 కావాలని టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అన్నారు. దేశ విదేశాల్లో ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి ఉద్యోగాలు ఇచ్చేస్థాయికి ఎదగాలన్నారు.. తెలుగువారు ఎక్కడున్నా, ఎన్నికల సమయంలో రాష్ట్రం కోసం అడుగువేయాలని చంద్రబాబు పేర్కొన్నారు. గురువారం బెంగళూరులో టిడిపి ఫోరం సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా చంద్రబాబు ముఖ్యాంశాలు గతంలో థింక్ గ్లోబల్లీ.. యాక్ట్ లోకల్లీ ..ఉండేది, కానీ ఇప్పుడు థింక్ గ్లోబల్లీ.. యాక్ట్ గ్లోబల్లీ అనేది తన కొత్త నినాదమనితెలిపారు. సొంత నియోజకవర్గం కుప్పంలో మూడు రోజులపర్యటనకు వెళ్లేందుకు బెంగళూరు ఎయిర్‌పోర్ట్‌కు వచ్చిన చంద్రబాబు ఇక్కడ జరిగిన బెంగళూరు టిడిపి ఫోరం సమావేశంలో విశేష సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఎయిర్‌పోర్టు వద్ద చంద్రబాబుకు పార్టీ నేతలు.., కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.. అనంతరం కెంపం కన్వెన్షన్ హాలుకు చేరుకున్న చంద్రబాబు పార్టీ బెంగళూరు ఫోరంసభ్యులు నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీలో మేం అన్నిరంగాల వింగ్‌లు ఏర్పాటు చేశాం కానీ, మీరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బెంగళూరు ఫోరం ఏర్పాటు చేసేనందుకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని చెప్పారు. మనదేశంలోనే కాదు ప్రపంచం మొత్తంలో తెలుగువారు విస్తరిస్తున్నారని చంద్రబాబు అన్నారు. ఒక కూలీ చేసుకునే వ్యక్తి వారి కొడుకుని ఐటి ప్రొఫెషనల్ ఎందుకు చేయకూడదు..అని ఆలోచించానని, అందుకే నాలెడ్జ్ ఎకానమీకి శ్రీకారం చుట్టానని చంద్రబాబు అన్నారు అదే ఐటీ, ఎన్ఎ బండ్ నుంచి డ్రైవర్‌లెస్ కార్ల దాకా టెక్నాలజీ వచ్చిందని, అభివృద్ధిలో చాలా ముందుకు వెళ్తున్నామన్నారు.. నాడు నేను జబీన ప్రారంభించినప్పుడు ఎగతాళి చేశారని, గతంలో ఐటి అంటే బెంగళూరు మాత్రమే ఉండేదని, కానీ బెంగళూరుకు పోటీపడి హైదరాబాద్ ఉందని, నాలెడ్జ్ ఎకానమీతో హైదరాబాద్‌ను ప్రపంచపటంలోనే పెట్టామన్నారు.. ముగ్గురు ఐటి ప్రొఫెషనల్స్‌లో మన తెలుగువారు ఒకరున్నారని చెప్పారు. ప్రపంచంలో ఏ దేశానికెళ్లినా మనవాళ్లు ఉద్యోగాలు చేస్తూ పెట్టుబడులు పెట్టి స్టార్టప్ కంపెనీలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు.. దేశానికి మంచి ఆస్తిగా టెక్నాలజీని అందించాలనేది నా ఆశ అన్నారు. బెంగళూరు టిడిపి ఫోరం సభ్యులు నేటి నుంచి వందరోజుల ప్రణాళిక తయారుచేసుకోవాలని, మీ భవిష్యత్తుతోపాటు ఎపిభవిష్యత్తును తీర్చిదిద్దే బాధనయతలను కూడ తీసుకోవాలన్నారు. షార్ట్ టర్మ్ యాక్షన్‌ప్లాన్ ద్వారా ఏం చేయగలుగుతారో ముందే ఆలోచించుకోండని అన్నారు. మీ గ్రామాలకు వెళ్లి ప్రజలను చైతన్యపర్చాలని, విద్యార్థి నాయకుడిగా ఉండి కూడా నేను మొదటిసారి ఎమ్మెల్యే అయ్యింది యువత వల్లనే అన్నారు. రోజుకు ఒక గంట మీరు ఇతరులతో ఫోన్‌లో మాట్లాడాలని, ఎన్నికలు రాష్ట్రానికి ఎందుకు ముఖ్యమో వివరించాలన్నారు.

# అందరి సంక్షేమమే లక్ష్యం

>> 5 నుంచి 14వరకు కొనసాగుతుందన్నారు.ప్రతి కార్యక్రమానికి ప్రీలాంచ్, లాంచ్, పోస్టు లాంచ్ కార్యక్రమాలు ఉంటాయన్నారు.అవి సక్రమంగా నడిచే విధంగా కలెక్టర్లు షెడ్యూల్ చేసుకోవాలన్నారు.జనవరి1వ తేదీ నుంచి వైఎస్సార్ పెన్షన్ కానుకను రూ.3వేలు పెంచి అందిస్తామన్నారు.ఈ విధంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీని పూర్తిగా నెరవేరుస్తున్నామన్నారు.జనవరి 1 నుంచి 8వ తేదీ వరకు పెన్షన్ల పెంపు కార్యక్రమం అమలు అవుతుందన్నారు.మన ప్రభుత్వం రాకముందు ఎన్నికలకు రెండు నెలల ముందు వరకు రూ.1000మాత్రమే పెన్షన్ ఇచ్చేవారన్నారు.మనం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.2250లు చేసామన్నారు.రూ.3వేలకు పెంచుకుంటూ వచ్చామన్నారు.నెలకు రూ.400కోట్లు మాత్రమే గత ప్రభుత్వంలో నగటున పెన్షన్లకోసం ఖర్చు చేసేవారన్నారు.ఇప్పుడు మనం రూ.1950కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు.మన ప్రభుత్వం అధికారంలోకి రాకముందు పెన్షన్ల సంఖ్య 39లక్షలు,ఇప్పుడు 66లక్షలు అన్నారు.ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు.అర్హత ఉండి ఎవరైనా ఎక్కడైనా మిగిలిపోయిన సందర్భాల్లో వారికి పథకాలు వర్తింపు చేసే బైయాన్యువల్ కార్యక్రమం జనవరి 5న జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమం జరిగే లోపే దాదాపు 1,7లక్షల పెన్షన్లు జనవరి1వ తేదీ నుండే ఇస్తారన్నారు.66,34,742 మందికి పెన్షన్లు రూపంలో రూ.1968 కోట్లపైగా అందుతాయన్నారు.మన ప్రభుత్వం విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచింది.ఈ సందేశం ప్రతి ఒక్కరికి చేరాలన్నారు.పెన్షన్ల పెంపు కార్యక్రమంలో భాగంగా జనవరి 3వ తేదీన కాకినాడలో తాను పాల్గొంటానన్నారు.అవ్వా,తాతలు వేచి చూసే పరిస్థితిలేకుండా 1వ తారీఖునే కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు.ప్రజా ప్రతినిధులు అందరు పెన్షన్ కానుక కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు.ఎమ్మెల్యేలు ప్రతిమండలంలో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు.దీనిపై షెడ్యూల్ చేసుకోవాలన్నారు.8 రోజుల పాటు పెంచిన పెన్షన్లతో ఫించన్ పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు..పెన్షన్‌తో పాటు నా లేఖను కూడా లబ్ధిదారులకు అందించాలన్నారు.తాను అందించే వీడియో సందేశం కూడా లబ్ధిదారులకు చేరవేయాలన్నారు.ప్రజా ప్రతినిధులు, వాలంటీర్లు,ఉత్సవాలు,లైన్‌మెన్లు ఈ కార్యక్రమంలో పాల్గోనే విధంగా చూడాలన్నారు. చరిత్రలో ఎప్పుడు కూడా అవ్వతాతలకు ఈ విధంగా పట్టించుకున్న ప్రభుత్వమే లేదన్నారు.వారి ఆత్మగౌరవాన్ని కాపాడుతూ,వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇంటి వద్దకే పెన్షన్ అందిస్తున్నామన్నారు.దీని కోసం వాలంటీర్ల ,సచివాలయ వ్యవస్థను నెలకొల్పామన్నారు.దేశంలో కూడ ఇంత పెద్ద మొత్తంలో పెన్షన్ డబ్బు ఇవ్వలేదన్నారు.మనం ఇచ్చిన మాటను నెరవేర్చే విధంగా కృతనిశ్చయంతో ముందుకు అడుగులు వేస్తున్నామన్నారు.ఇచ్చిన వాగ్దానాన్ని మనసా వాచా అమలు చేయడానికి ఎంతగా కష్టపడ్డామో అందరికి తెలిసిందేనన్నారు.ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రతి లబ్ధిదారులకు తెలియజేయాలన్నారు.ఏడాదికి దాదాపు రూ.23వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో అంకితభావంతో అవ్వాతాతలకు అండగా నిలిచామన్నారు.మన ప్రభుత్వ రాకముందు పొదుపు సంఘాలు పూర్తిగా కుదేలైపోయాయన్నారు.ఏ గ్రేడ్,బిగ్రేడ్ సంఘాలు మరింత పడిపోయాయన్నారు. 18శాతంపైబిలకు ఔట్‌స్టాన్డిన్ కూడా అవుట్ స్టాండింగ్,ఎన్‌పిఏ స్థాయిలో వెళ్లిపోయాయన్నారు.గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుదేలైపోయిందన్నారు.మనం వారికి చేయూత నిచ్చి ఆసరా,సున్నా వడ్డీ,చేయూత, అమ్మఒడి పథకాల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టగలిగామన్నారు.మహిళల ఆర్థిక స్వావలంబన,సాధికారితను సాధించగలిగామన్నారు.క్రమం తప్పకుండా ప్రతి ఏటా లబ్దిదారులకు అందించగలిగామన్నారు.అందుకనే ఈ రోజు పొదుపు సంఘాల్లో ఎన్‌పిఏ 0.3శాతానికి చేరాయి.అక్కడ చెల్లెమ్మలకు ఇంత తోడు ఉంటే ప్రభుత్వం మనదన్నారు.ఆసరా కోసమే రూ.25,570 కోట్లు ఖర్చు చేసామన్నారు.మూడు విడతలుగా ఇస్తే రూ.19,195 కోట్లు ఇచ్చామన్నారు.చివరి విడతగా రూ.6,394 కోట్లు ఇస్తున్నామన్నారు. జనవరి23 నుంచి 31వ తారీఖు వరకు కూడ ఈ కార్యక్రమం కొనసాగుతుంది.ఈ కార్యక్రమం ద్వారా రూ.78.94లక్షల మంది మహిళలు లబ్ది పొందారని తెలిపారు. ఈ కార్యక్రమాల మహిళలు సాధించిన విజయాలను వీడియోల రూపంలో ప్రభుత్వానికి పంపాలన్నారు.పంపినవాటిలో అత్యుత్తమైన వాటికి బహుమతులు ఇస్తామన్నారు.,ఇవి మరి కొందరిలో స్ఫూర్తిని పెంచుతాయన్నారు.ఏ రకంగా ఈ పథకాలు ,కార్యక్రమాలు వారి జీవితాలను మార్చాయో ఈ వీడియోలద్వారా తెలుసుకోవాలన్నారు. ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి,పలువురు అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీలో చేరిన అంబటి రాయుడు

>>ఆయన గుంటూరు లోక్‌సభ నియోజకవర్గం నుంచి పార్లమెంటు స్థానానికి పోటీ చేసే అవకాశం ఉందంటున్నారు.ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి,ఎంపీ మిథున్‌రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



గురువారం న్యూఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం పార్టీ అధ్యక్షుడు ఖర్గే, రాహుల్, ప్రియాంక తదితరులు

## 'వికసిత భారత్'లో అంతా భాగస్వాములు కావాలి

>> మని జివిఎంసి కమిషనర్ ప్రారంభోపాన్యాసం చేసారు. ఇప్పటి వరకు నగర పరిధిలో అమలు చేసిన పథకాలు, వెచ్చించని వ్యయం, లబ్ధిపొందిన వారి వివరాలను వివరించారు. పేదలదరికి ఆర్థిక ఫలాలు అందించడమే లక్ష్యంగా కేంద్రప్రభుత్వం వివిధ పథకాలకు అమలు చేస్తుందని, వాటన్నింటిపై ప్రజలకు అవగాహన కల్పించడం, అవకాశాలనున సృష్టించడం కోసమే కేంద్రం వికసిత్ భారత్ సంకల్పయాత్రను చేపడుతోందని కేంద్ర ఆర్థిక వ్యవహారాల మంత్రిత్వశాఖజాయింట్ సెక్రటరీ సాల్మన్ అరోక్యరాజ్ పేర్కొన్నాను. అర్హతకల్గిని ప్రతి ఒక్కరూ యాత్ర ఉద్దేశాలను అర్థ చేసుకుని భాగస్వామ్యం కావాలని, అర్హతల మేరకు పథక ఫలాలు పొందాలని సూచించారు.

## ప్రముఖ తమిళ నటుడు కెప్టెన్ విజయ్‌కాంత్ కన్నుమూత

**చెన్నై, డిసెంబరు 28:** ప్రముఖ కోలివుడ్ నటుడు, డిఎండికె పార్టీ అధ్యక్షుడు విజయకాంత్ ఇకలేరు 71 ఏళ్ల విజయకాంత్ అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతూ మరణించారు. శ్వాసతీసుకో వడంలో ఇబ్బందిపడుతున్న ఆయన్ను కుటుంబ సభ్యులు చెన్నైలోని మియాట్ ఇంటర్నేషనల్ ఆసుపత్రిలోచేర్పించారు. చికిత్స పొందుతూ గురువారం ఉదయం తుదిశ్వాస విడిచారని ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఇటీవలే అనారోగ్యస మస్యలపై చికిత్స పొందిన విజయకాంత్‌కొన్ని రోజుల క్రితమే డిశ్చార్జి అయానయరు. మళ్లీ మరోసారి ఆసుపత్రికి చేరాల్సి వచ్చింది. కెప్టెన్ మృతిపట్ల ఆయన అభిమానులు, పార్టీ నాయకులు, సినీప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తంచేసారు. విజయకాంత్ గతంలో మధుమేహం ఇతరత్రా సమస్యలతో బాధపడానదరు. విజయకాంత్ 1952 ఆగస్టు25న మధురైలో జనినమంచారు. ఆయన అసలుపేరు నారాయణన్ విజయరాజ్ అళగర్‌స్వామి. చిత్రపరిశ్రమలోకి వచ్చినతర్వాత విజయకాంత్‌గా మారారు. తల్లితండ్రులు కెఎన్ అళగర్‌స్వామి, ఆండాల్ అజగర్‌స్వామి, విజయ కాంత్‌కు భార్య ప్రేమలత, ఇద్దరుకుమారులు ఉన్నారు. వారిలో ఒకరైన షణ్ముఖ పాండియన్ సగప్తం మధువీరన్‌చిత్రాల్లో నటించారు. 27వ ఏటనే చిత్రాల్లోకి వచ్చారు. ఇనిక్కుమ్ ఇలమై 1979లో ఆయన ప్రతినాయకుడి పాత్రలోనే



వ రిచ య ం అ య్యా ర ు . 2015వరకూ నిర్విరా మంగా మూడు షిప్టుల్లో వనిచేసేవారు. ఎస్ఎ చంద్ర శేఖర్ దర్శకత్వం వహించిన దూరతు ఇడి ముళక్కం, సత్తం ఒరు ఇరుత్తరైలతో విజయాలు అందుకున్నారు. ఆయన 150కిపైగా సినిమాల్లో కనిపించారు.

## ప్రభుత్వ చర్చలు విఫలం

>> కోరారు.11వ పీఆర్సీ ప్రకారం బేసిక్ జీతం రూ.20వేలుగా ఉందని,ఆ మేరకు తమకు బేసిక్ పే ఇవ్వాలని వారు కోరారు.సమ్మె ముగించి సహకరించాలని మంత్రి కోరారు.అయితే ఈ అంశంపై కార్మికులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కార్మికసంఘాల నాయకులు మంత్రి చెప్పి చర్చల నుంచి బయటకు వచ్చారు.అనంతరం సీఐటీయు నేత ఉమామహేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ పారిశుద్ధ్యకార్మికులకు బేసిక్ పే రూ.20 వేలు ఇచ్చేవరకు సమ్మె కొనసాగుతుందని ప్రకటించారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:28/12/23

| DAY - SINGAM SERIES Dr No:219 | DAY - KUIL SERIES Dr No:219 |
|---|---|
| 1st Prize Rs.100000/- 788927 | 1st Prize Rs.100000/- 588401 |
| 2nd Prize Rs.7000/- 34370 | 2nd Prize Rs.7000/- 57875 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04370 09887 13688 21158 30872 | 05546 07151 14782 37425 38037 |
| 34615 35465 83059 97476 97602 | 48402 74961 86576 93166 93884 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1335 2063 4706 5190 6731 7335 7563 | 1267 1980 4515 4880 4990 6764 7273 |
| 7933 8483 9463 | 8298 8360 8375 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0799 1018 2522 3863 4656 4731 6120 | 2233 2660 3840 4895 5013 5144 6899 |
| 6143 7205 7663 | 7477 8330 9885 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0064 1312 3070 4597 6014 8029 9138 | 0098 1556 2370 3858 5853 7256 8841 |
| 0128 1388 3264 4785 6386 8065 9182 | 0116 1695 2371 4074 5876 7264 8931 |
| 0182 1414 3434 4861 6481 8110 9337 | 0194 1718 2425 4102 6030 7375 9034 |
| 0206 1522 3541 4950 6617 8111 9481 | 0271 1745 2461 4215 6073 7879 9083 |
| 0410 1615 3543 4951 6724 8241 9655 | 0321 1792 2713 4581 6170 7894 9314 |
| 0431 1893 3550 4961 6841 8266 9689 | 0441 1848 2757 4608 6332 8021 9317 |
| 0531 2007 3592 5246 6872 8282 9697 | 0518 1852 2760 4624 6493 8034 9397 |
| 0609 2036 3706 5325 7100 8436 9737 | 0714 1869 2787 4714 6495 8191 9430 |
| 0659 2080 3749 5433 7330 8609 9824 | 0731 1901 2963 4746 6535 8263 9774 |
| 0942 2102 3966 5565 7362 8887 9960 | 0811 2059 3000 4793 6692 8289 9992 |
| 1026 2260 3986 5624 7377 8947 | 0966 2094 3344 4874 6974 8582 |
| 1060 2324 4110 5641 7428 9093 | 1039 2321 3489 4953 7190 8585 |
| 1126 2562 4118 5706 7488 9096 | 1041 2361 3564 5451 7209 8687 |
| 1193 2783 4311 5916 7496 9122 | 1058 2362 3601 5493 7230 8688 |
| 1208 2982 4560 5970 7852 9134 | 1300 2364 3728 5752 7248 8808 |

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:28/12/23

| DAY - ROSA SERIES Dr No:219 | DAY - DEAR SERIES Dr No:219 |
|---|---|
| 1st Prize Rs.100000/- 263597 | 1st Prize Rs.100000/- 154863 |
| 2nd Prize Rs.7000/- 64548 | 2nd Prize Rs.7000/- 37405 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14881 15874 21625 23279 32039 | 01336 05992 07782 18492 20327 |
| 45342 46546 47928 64706 95886 | 47867 48113 81760 89898 93828 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0609 1987 3522 4401 4404 4874 4961 | 0146 0991 1518 2820 4455 6444 6541 |
| 5355 7400 8918 | 6727 9438 9959 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0333 0604 3097 3098 3228 4178 4515 | 1024 1557 1888 2879 4385 4878 7489 |
| 5186 6414 7135 | 8168 8351 8678 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0018 1541 3704 5039 6814 8390 9359 | 0059 2184 3320 4461 6038 7561 9587 |
| 0036 1657 3757 5111 7055 8392 9469 | 0131 2207 3334 4500 6192 7645 9601 |
| 0042 1863 3871 5147 7204 8477 9473 | 0317 2329 3336 4838 6196 7769 9608 |
| 0420 1884 3964 5199 7303 8587 9513 | 0395 2412 3406 4930 6275 7784 9635 |
| 0483 1996 4006 5206 7310 8601 9603 | 0581 2413 3500 4971 6320 7831 9748 |
| 0491 2144 4210 5327 7320 8693 9635 | 1138 2428 3658 5187 6339 7876 9779 |
| 0558 2222 4377 5471 7328 8729 9639 | 1262 2532 3691 5286 6373 7928 9895 |
| 0643 2398 4390 5497 7412 8774 9753 | 1499 2573 3726 5341 6418 8440 9900 |
| 0786 2645 4462 5727 7702 8934 9776 | 1560 2866 3744 5387 6456 8524 9957 |
| 0874 2788 4677 6064 7897 9056 9945 | 1610 2974 3838 5409 6904 8784 9999 |
| 0928 2857 4694 6094 8029 9089 | 1674 3034 3849 5512 7143 8961 |
| 1062 3157 4859 6320 8056 9244 | 1755 3039 4013 5564 7236 8986 |
| 1174 3204 4873 6461 8064 9259 | 1974 3040 4026 5811 7377 9173 |
| 1513 3291 5010 6521 8164 9298 | 2089 3146 4202 5870 7389 9314 |
| 1516 3306 5031 6573 8379 9352 | 2123 3318 4389 6019 7463 9573 |

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:28/12/23

| DAY - THANGAM SERIES Dr No:219 | DAY - VAIRAM SERIES Dr No:78 |
|---|---|
| 1st Prize Rs.100000/- 495164 | 1st Prize Rs.50000/- 672871 |
| 2nd Prize Rs.7000/- 31128 | 2nd Prize Rs.7000/- 27558 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10116 18918 36769 41339 45779 | 04705 10078 18445 24853 26941 |
| 56595 62375 83975 96221 99968 | 29030 67408 73083 83496 89807 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0646 0949 0973 3903 5094 5606 6687 | 2241 3801 4840 5868 6402 6879 7414 |
| 6812 7723 7986 | 7687 9130 9900 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0751 0913 0967 0988 1835 2218 4163 | 0026 3977 4000 4288 5142 5745 5856 |
| 6881 7016 8221 | 7061 7742 8793 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0234 1470 3538 4456 6234 7642 9558 | 0095 1140 3167 4492 6483 7860 9041 |
| 0311 1533 3628 4518 6296 7991 9581 | 0161 1207 3173 4697 6567 7884 9100 |
| 0346 1539 3701 4546 6385 8095 9596 | 0180 1440 3403 4734 6683 7992 9161 |
| 0387 1814 3735 4550 6468 8159 9699 | 0192 1620 3442 4743 6885 8014 9223 |
| 0494 1832 3804 4809 6482 8419 9733 | 0318 1702 3517 4770 6946 8029 9233 |
| 0612 2168 3822 4941 6594 8475 9837 | 0360 1789 3632 4785 6978 8035 9251 |
| 0668 2311 3922 4955 7034 8590 9893 | 0366 1795 3748 4907 7047 8227 9316 |
| 0769 2732 3931 5057 7037 8639 9898 | 0367 1924 3813 5160 7144 8462 9457 |
| 0780 2847 4069 5310 7176 8858 9903 | 0429 1988 3867 5598 7575 8506 9611 |
| 0786 2877 4137 5332 7200 8873 9957 | 0621 2010 3978 5725 7593 8565 9676 |
| 0819 2913 4168 5459 7214 8906 | 0648 2308 4252 5835 7602 8608 |
| 1005 3004 4199 5483 7495 8984 | 0757 2316 4257 5919 7612 8752 |
| 1218 3102 4309 5579 7505 9260 | 0794 2719 4295 6000 7685 8857 |
| 1356 3236 4312 5673 7527 9323 | 0814 2941 4361 6248 7707 8871 |
| 1460 3322 4332 5815 7535 9518 | 1102 2992 4395 6255 7780 9025 |

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:28/12/23

| DAY - NALLANERAM SERIES Dr No:219 | DAY - MANI SERIES Dr No:78 |
|---|---|
| 1st Prize Rs.50000/- 332324 | 1st Prize Rs.50000/- 859642 |
| 2nd Prize Rs.7000/- 75216 | 2nd Prize Rs.7000/- 05542 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03289 14700 22165 31397 33232 | 11470 12254 13606 21885 42794 |
| 35345 41507 47494 62452 75049 | 46552 66976 73953 79723 95247 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1324 1361 3500 5141 6892 6968 7547 | 0095 2194 2250 3421 5263 5998 7282 |
| 7653 8197 8712 | 7313 8579 8861 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0699 1344 1881 2067 2770 4832 5381 | 0040 1590 2539 4219 6269 6431 7527 |
| 7090 7905 9258 | 8389 8517 9980 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0119 1742 2870 4457 5754 7562 9057 | 0012 1219 2640 3888 5126 7122 9089 |
| 0641 1786 2872 4598 5787 7652 9273 | 0025 1224 2655 3966 5281 7407 9254 |
| 0778 1794 2930 4697 5803 7818 9276 | 0224 1372 2804 3994 5379 7758 9267 |
| 0878 1822 3148 4780 5902 7823 9386 | 0325 1409 2818 4174 5496 7849 9306 |
| 0943 1824 3151 4913 6170 7834 9583 | 0369 1446 2896 4204 5543 8358 9396 |
| 1035 1872 3474 4987 6296 7994 9714 | 0462 1520 2947 4311 5770 8359 9479 |
| 1042 1948 3514 5078 6434 8250 9724 | 0698 1568 3115 4320 5804 8453 9495 |
| 1167 1981 3523 5155 6495 8272 9751 | 0920 1606 3176 4460 6145 8456 9688 |
| 1358 1993 3826 5194 6545 8314 9825 | 0928 1607 3301 4475 6416 8471 9692 |
| 1374 2044 3941 5274 6592 8324 9989 | 0943 1792 3336 4734 6451 8595 9841 |
| 1417 2448 4086 5292 6652 8407 | 0944 1839 3486 4817 6477 8692 |
| 1477 2628 4286 5296 6745 8538 | 0995 1847 3506 4966 6659 8758 |
| 1491 2642 4307 5306 6881 8539 | 1074 2234 3594 4983 6704 8862 |
| 1701 2837 4376 5498 7208 8717 | 1075 2376 3626 5037 7046 8936 |
| 1709 2863 4404 5531 7506 9037 | 1124 2607 3787 5112 7105 8942 |

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:28/12/23

| DAY - KUMARAN SERIES Dr No:219 | DAY - VISHNU SERIES Dr No:219 |
|---|---|
| 1st Prize Rs.50000/- 723826 | 1st Prize Rs.50000/- 358544 |
| 2nd Prize Rs.7000/- 85102 | 2nd Prize Rs.7000/- 34416 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04456 19322 31606 43776 57686 | 02436 17357 17388 23065 62760 |
| 66756 76515 77351 93159 97253 | 63515 86528 94707 96989 99621 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1895 2729 4407 5124 5794 6370 6665 | 1035 1093 1350 1409 2245 2441 2911 |
| 6729 7622 7734 | 3030 6152 8683 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0658 0788 1054 3116 4774 6298 6694 | 0389 0784 2789 4541 4606 5961 6791 |
| 7337 7448 8264 | 7143 7621 9480 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0072 1293 3140 4638 6404 8741 9609 | 0038 1305 3195 4970 6060 7652 9446 |
| 0200 1421 3194 4665 6425 8774 9621 | 0084 1319 3228 5014 6116 7659 9448 |
| 0223 1435 3290 4945 6454 8853 9723 | 0215 1360 3343 5190 6402 7843 9449 |
| 0373 1527 3513 4997 6551 8931 9725 | 0251 1625 3427 5274 6494 7858 9479 |
| 0382 1629 3556 5315 6752 9011 9751 | 0340 1856 3520 5539 6500 7883 9664 |
| 0514 1880 3616 5334 7194 9043 9802 | 0406 2247 3555 5561 6593 8234 9680 |
| 0602 1963 3631 5594 7370 9108 9805 | 0472 2255 3747 5638 6813 8386 9725 |
| 0688 2106 3641 5745 7403 9124 9806 | 0804 2308 3981 5651 6842 8396 9970 |
| 0807 2306 3681 6025 7640 9180 9885 | 0806 2462 4190 5672 7005 8443 9980 |
| 1024 2561 3754 6027 7817 9188 9936 | 0867 2535 4294 5739 7057 8508 9998 |
| 1045 2609 4368 6072 8023 9197 | 0973 2645 4504 5748 7227 8632 |
| 1081 2797 4422 6129 8035 9272 | 1030 2688 4595 5802 7250 8689 |
| 1125 2853 4424 6292 8281 9302 | 1067 2830 4602 5942 7382 8763 |
| 1194 3010 4441 6316 8416 9354 | 1100 2853 4608 6018 7479 9064 |
| 1260 3099 4593 6381 8537 9437 | 1181 3163 4902 6025 7532 9315 |

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:28/12/23

| SWARNALAXMI SERIES Dr No:219 | DAY - LION SERIES Dr No:78 |
|---|---|
| 1st Prize Rs.50000/- 351433 | 1st Prize Rs.50000/- 761179 |
| 2nd Prize Rs.7000/- 84445 | 2nd Prize Rs.7000/- 72383 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16530 27253 27951 49377 49751 | 15523 26235 37617 48345 59718 |
| 62456 73258 73908 84817 95421 | 61329 72275 72879 83982 94358 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1830 1907 2473 2513 2872 3656 4818 | 0449 0925 1230 1752 3684 5008 5836 |
| 6333 7611 9989 | 7537 8676 9657 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0974 3094 3680 4538 5249 5614 6188 | 0752 2311 3840 3986 4964 5875 6357 |
| 8236 8707 9251 | 6621 8929 9522 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0047 1093 2585 4064 5814 7603 9344 | 0059 1899 3448 4794 6017 7615 8965 |
| 0089 1145 2794 4128 5958 7638 9429 | 0152 1918 3475 4809 6144 7657 9119 |
| 0177 1148 2844 4158 6216 7702 9582 | 0294 2284 3490 5004 6234 7824 9174 |
| 0202 1256 2846 4231 6323 7760 9584 | 0549 2398 3552 5073 6242 7884 9253 |
| 0367 1258 2987 4249 6376 7983 9596 | 0722 2520 3577 5128 6307 8081 9332 |
| 0376 1555 3200 4272 6447 8030 9694 | 0732 2618 3617 5179 6513 8101 9413 |
| 0389 1572 3276 4396 6518 8032 9772 | 0781 2637 3695 5451 6632 8160 9543 |
| 0508 1605 3422 4429 6557 8160 9781 | 0975 2668 3933 5464 6734 8342 9565 |
| 0609 1671 3598 4848 6858 8206 9786 | 0978 2953 3947 5501 6752 8349 9816 |
| 0626 1700 3642 4898 6939 8383 9787 | 1026 3028 3999 5584 6756 8424 9986 |
| 0754 1916 3652 4970 7074 8802 | 1063 3092 4052 5628 7043 8548 |
| 0902 2090 3662 5014 7079 8814 | 1166 3179 4055 5811 7232 8653 |
| 1011 2216 3723 5354 7289 8823 | 1530 3193 4247 5902 7372 8830 |
| 1014 2447 3797 5779 7542 8857 | 1585 3324 4540 5905 7417 8837 |
| 1035 2467 3848 5807 7550 9038 | 1891 3345 4590 5927 7544 8892 |

# నెల్లూరు జిల్లాలో దారుణం


## భూ వివాదంలో ట్రాక్టర్‌తో తొక్కించి హత్య

## మరో ముగ్గురికి గాయాలు



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసు అధికారులు

**మర్రిపాడు(నెల్లూరు) ,డిసెంబర్ 28,ప్రభాతవార్త :** శ్రీ పొట్టి శ్రీరాములునెల్లూరు జిల్లాలోని మర్రిపాడు మండలంలోని భీమవరం వడ్డిపాలెం గ్రామంలో గురువారం పొలం వివాదం విషయంలో ఓ వ్యక్తి దారణహత్యకు గురయ్యారు. తన ట్రాక్టర్ తో హతుడిని తొక్కించి హత్య చేయడంతో ఈ సంఘటన తీవ్ర సంచలనంగా మారింది.భీమవరం మాజీ పంచాయతీ సర్పంచ్,ప్రస్తుత సర్పంచ్ భర్త అయిన మంద రామరత్నారెడ్డి(65) ఈ సంఘటనలో మృతి చెందగా మరో ముగ్గురికి గాయాలయ్యాయి.మృతుడు కుమారుడు మంద రామచంద్రారెడ్డి పోలీసులుకు ఫిర్యాదు చేశారు. గ్రామస్తులు,పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.భీమవరం పంచాయతీ వడ్డిపాళెం గ్రామంలో మంద రామరత్నారెడ్డి ,మంద రఘురామిరెడ్డి కుటుంబాలకు ఎన్నో సంవత్సరాలుగా భూ వివాదం నడుస్తున్నది.ఈ తరుణంలో పలు మార్లు రెవిన్యూ అధికారులకు తెలిపినప్పటికి సమస్య పరిష్కారం కాలేదు.ఈ నేపథ్యంలో మంద రఘురామిరెడ్డి భార్య కృష్ణవేణిని వివాదాలకు కారణమైన పొలంలో మృతుడు మంద రామరత్నారెడ్డి వాదనకు తిగి తోసివేయడంతో ఆమె స్పృహ తప్పి పడిపోయింది,దీంతో పొలంలో ట్రాక్టర్‌తో వ్యవసాయా పనులు చేస్తున్న కృష్ణవేణి భర్త రఘురామిరెడ్డి కోపొద్రిక్తుడై పొలంలో గ్రెజిల ట్రాక్టర్‌తో రామరత్నారెడ్డిపై ఒక్కసారిగా ఢీ కొట్టి తొక్కించారు.దీంతో తీవ్ర రక్తగాయాలతో పడి ఉన్న రామరత్నారెడ్డి సమాచారం స్థానికులు ద్వారా కుటుంబ సభ్యులకు తెలియగా మృతుడు కుమారులు,రామచంద్రారెడ్డి అతని సోదరులు పొలం వద్దకు వచ్చారు.ఈ సందర్భంలో రఘురామిరెడ్డి మృతుని కుమారులపై దాడి చేసి గాయపరిచాడు.ఈ సమాచారం తెలుసుకొని ఆత్మకూరుడిఎస్పి కోటారెడ్డి,సంఘం సిఐ రవినాయక్, మర్రిపాడు,ఆత్మకూరు ఎస్సై లు



విశ్వనాథరెడ్డి,ముత్యాలరావు సంఘటన ప్రాంతానికి చేరుకున్నారు.తీవ్ర గాయాలైన రామరత్నారెడ్డి ,ఆయన కుమారుడు రామచంద్రరెడ్డి ,అతని సోదరుడిని ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.వైద్యశాలలో రామరత్నారెడ్డి మృతి చెందాడు.ఈ సంఘటనకు ప్రధాన కారకుడైన మంద రఘురామిరెడ్డి పరారిలో ఉన్నాడు.ఈ మేరకు మర్రిపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**కేసు ను విచారణ చేస్తున్న ఆత్మకూరు డిఎస్పి :** భమవరం పంచాయతీ వడ్డిపాలెంలో జరిగిన ఈ సంఘటన మీద పూర్తి స్థాయిలో విచారణ జరుపుతున్నామని డిఎస్పి కోటారెడ్డి విలేకర్లకు తెలిపారు.ఈ సంఘటనకు కారణమైన మంద రఘురామిరెడ్డి ని అదుపులోకి తీసుకుంటామని ఆయన తెలిపారు. మ్యెల్యే పరామర్శ: ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలలో మృతి చెందిన మందరామరత్నారెడ్డి మృత దేహాన్ని ఆత్మకూరు శాసన సభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి సందర్శించారు.జిల్లా వైసిపి నాయకులు మృతుడు కుమారుడు మందా రామచంద్రారెడ్డి ని అడిగి ఘటన వివరాలను తెలుసుకున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 29-12-2023, శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
విదియ ఉ.8.00, పుష్యమి రా.2.20,
వ.మ.12.16-1.59, పూర్వాషాఢ కార్తె
దు.ఉ.10.17-11.02, 2) మ.2.44-3.28
శుభసమయం ఉ.6.40-7.30,
రాహుకాలం ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** ఎక్కువగా ఊహాలోకాలలో విహరిస్తారు. బ్యాంక్ ఋణాలు మంజూరు అవుతాయి.

**వృషభం:** దీర్ఘకాలిక ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని కొన్ని ప్రయోజనాలు వదులుకుంటారు.

**మిథునం:** ఓపిక, ఓర్పు నేడు ఎంతగానో అవసరం. తెలియని అసంతృప్తి చోటు చేసుకుంటుంది.

**కర్కాటకం:** ప్రతిష్టాత్మకమైనటువంటి కార్యాలయాలలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.

**సింహం:** వివాహాది శుభకార్య వ్యవహారాలు ముందంజలో ఉంటాయి. స్వల్ప ధనలాభ సూచన

**కన్య:** వాహనాలు నడిపేటప్పుడు తగు జాగ్రత్తలు అవసరం. ఆరోగ్యపరంగా జాగ్రత్తలు అవసరం.

**తుల:** చిన్న చిన్న సమస్యలు చెప్పుకోదగిన ప్రభావాన్ని మీ పైన చూపవు. వస్త్రాల కొనుగోలు.

**వృశ్చికం:** నూతన వ్యాపారలు ప్రారంభించడానికి కావలసిన వనరులు సమకూరుతాయి.

**ధనుస్సు:** అనివార్య కారణాల దృష్ట్యా ఒకరికిచ్చిన మాటను నిలుపుకోలేక పోతారు.

**మకరం:** లాభిస్తాయి అనుకున్న అంశాలపైనే దృష్టిని సారిస్తారు. హుందాగా వ్యవహరిస్తారు.

**కుంభం:** ధనమే జీవితం! జీవితమే ధనమన్న విధంగా మీ ప్రవర్తన ఉంటుంది. ప్రశాంతత లోపిస్తుంది

**మీనం:** చెవి,ముక్కు, గొంతు సంబంధిత ఇబ్బందులు చోటు చేసుకుంటాయి. ధనలాభయ

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ : fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

29-12-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 329, పేజీలు : 10+4 వెల : 6.50

ప్రముఖ తమిళ నటుడు కెప్టెన్ విజయ్‌కాంత్ కన్నుమూత

భూవివాదంలో ట్రాక్టర్‌తో తొక్కించి హత్య

2లో

# అందరి సంక్షేమమే లక్ష్యం



## విశ్వసనీయతకు మారుపేరుగా నడుస్తున్నాం

## జనవరి నుంచి పెంచిన పెన్షన్ల పంపిణీ ప్రారంభం

## వచ్చే 23 నుంచి ఆసరా, ఫిబ్రవరి 5 నుంచి చేయూత కార్యక్రమాలు

## జిల్లా కలెక్టర్లతో విడియో కాన్ఫరెన్స్‌లో సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** విశ్వసనీయతకు మారుపేరుగా రాష్ట్ర ప్రభుత్వం నిలిచిందని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. గ్రామీణాభ్యుదయంతో పాటు, పట్టణాలు, నగరాలను అభివృద్ధి చేయడంలోను ప్రభుత్వం జాతీయస్థాయిలో గుర్తింపు పొందిందన్నారు.రాజకీయ ప్రయోజనాలకు భిన్నంగా ప్రతి ఒక్కరికి సంక్షేమాన్ని అందించామన్నారు.గురువారం సీఎం జగన్ తన మజిలీ కారా ్యలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లుతో ఆయన సంక్షేమ కార్యక్రమాలపై సమీక్షను నిర్వహించారు. వైఎస్సా ఆర్ పెన్షన్ కానుక,ఆసరా,చేయూత, అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవం తదితర కార్యక్రమాలపై కలెక్టర్లుకు ఈ సమావేశంలో దిశా నిర్దేశం చేసారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమ కార్యక్రమాల ద్వారా లబ్దిదారులకు ప్రయోజనం కలిగించే విషయంలో ప్రతి అడుగులోను కుడా ఏ ప్రయోజనదారుడు మిగిలిపోకూడదన్నారు. ప్రతి ఒక్కరికి కుడా మంచి జరగాలన్నారు. ఎవ్వరు కుడా ఇబ్బందులు పడకూడదన్నారు.ఎప్పుడు లేని విధంగా మనం వాలంటీర్- సచివాలయ వ్యవస్దను గ్రామ స్దాయి నుంచి తీసుకుని వచ్చామన్నారు.ఆదివారమైనా,పండుగ రోజైన ఒకటో తారీఖును పెన్షన్ ఇంటి వద్దకే తీసుకుని వెళ్ళి ఇవ్వగలిగే మార్పు తెచ్చామన్నారు.ఈ నాలుగున్నర ఏళ్ళ కాలంలో ఈ మారు ్పను తీసుకుని రాగలిగామన్నారు.జనవరిలో మూడు,ఫిబ్రవరిలో 1 మొత్తంగా నాలుగు ప్రధాన కార్యక్రమాలను చేస్తున్నామన్నారు. ఎక్కడా పొరపాట్లులేకుండాఈ మార్పుఎలా తీసుకుని రాగలిగామన్నది మొదటి కార్యక్రమంగా ప్రతి గడపకు తెలియజేయాల్సి న అవసరం ఉందన్నారు. రెండో కార్యక్రమం జనవరి 19న అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నామన్నారు. జనవరి 23 నుంచి 31 వరకు ఆసరా కార్యక్రమం జరుగుతుందన్నారు.నాలుగో కార్యక్రమంగా వైఎస్సా ర్ చేయూత కార్యక్రమం ఫిబ్రవరి ≫2



గురువారం సమ్మె చేస్తున్న పారిశుధ్య కార్మికులు

## ముున్సిపల్ కార్మికులతో

# ప్రభుత్వ చర్చలు విఫలం

## సమ్మె కొనసాగిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

**విజయవాడ,డిసెంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మున్సి పల్ కార్మికసంఘాలతో మంత్రి ఆదిమూలపు సురేష్ జరిపిన చర్చలు విఫలమయ్యాయి.దాంతో వారు సమ్మెను కొనసాగించాలని నిర్ణయించుకున్నారు. గురువారం సాయంత్రం సిఐటియు పారిశుద్ధ్య కార్మిక సంఘాలతో మంత్రి ఆదిమూలపు సురేష్ బేటీ అయ్యారు.సుమారు రెండుగంటల పాటు వారితో చర్చలు జరిపారు. వారు ప్రస్తావించిన 13డిమాండ్లలో 3పరిష్కరిస్తామని మంత్రి ఆదిమూలపు వారికి చెప్పారు.సమ్మె విరమించాలని ఆయన వారికి విజ్ఞప్తి చేసారు. జీతం పెంపు,సర్వీసు క్రమబద్దీకరణపై ప్రభుత్వం ఎటువంటి వాగ్దానం చేయ లేదని,దీనిపై స్పష్టతను ఇవ్వాలని కార్మికసంఘాలు మంత్రి ఆదిమూలపు సురేష్‌ను ≫2



గురువారం సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్సీలో చేరిన అంబటి రాయుడు

# వైఎస్సార్సీలో చేరిన అంబటి రాయుడు

**విజయవాడ,డిసెంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ క్రికెటర్ ,ఐపిఎల్ ఫేమ్ అంబటి రాయుడు వైకాంగ్రెస్ పార్టీలో చేరారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సమక్షంలో గురువారం ఆయన అధికారపార్టీలో చేరారు. ముఖ్యమంత్రి కార్యాలయానికి ఈ మధ్యాహ్నాం వచ్చిన అంబటి రాయుడు కొద్దిసేపు సీఎం జగన్‌తో చర్చించారు. తరువాత ఆయన వైకాంగ్రెస్‌పార్టీలో చేరేందుకు సిద్ధమైనట్లు సీఎం జగన్ తెలిపారు.ఆయనను సీఎం జగన్ సాదరంగా తమ పార్టీలోని కండువా కప్పిఆహ్వానించారు. అంబటి రాయుడు రాజకీయాల్లోకి వస్తున్నట్లు గతంలో వెల్లడించారు. విద్యారంగంలో జగన్ తీసుకుని వస్తున్న సంస్కరణలు, నాడు, నేడు,క్రీడలు, ఆటలకు ఇస్తున్న ప్రోత్సహంతో ఆయన పట్ల తనకు అభిమానం బలపడిందని రాయుడు అప్పట్లో ప్రకటించారు.రాష్ట్రంలో ఆయన అన్ని వర్గాల సంక్షేమానికి నిర్మాణాత్మకంగా పనిచేస్తున్నారని వ్యాఖ్యానించారు.ఆయన ఏ పార్టీలో చేరుతున్నారనే క్రమంలో సీఎం జగన్‌తో పలు మార్లు ఆయన బేటీ అయ్యారు.గుంటూరు జిల్లాకు చెందిన అంబటి రాయుడు ఆ జిల్లాలో విస్తృతంగా పర ్యటించారు.ఆడుదాం ఆంధ్రా కాన్సెప్ట్‌తో పాటు,ఏపీ తరుపున ఆయన ఐపిఎల్ టీమ్‌ను సిద్ధం చేసే అంశాలపై సీఎం జగన్ రాయుడు చర్చించిన సందర్భాలు ఉన్నాయి.కచ్చితంగా ఆయన వైకాం గ్రెస్‌లో చేరుతారనే ప్రచారం జరిగింది.ఈ నేపథ్యంలో ఆయన అనుకున్నట్లే వైకాంగ్రెస్‌పార్టీలో చేరారు. ≫2



గురువారం విశాఖలో వికసిత్ భారత్ సంకల్పయాత్రను ప్రారంభించిన గవర్నర్ నజీర్‌కు జ్ఞాపికను అందచేస్తున్న దృశ్యం

# 'వికసిత భారత్'లో అంతా భాగస్వాములు కావాలి

## సంకల్పయాత్రను ప్రారంభించిన గవర్నర్ నజీర్

**విశాఖపట్నం, డిసెంబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ విజన్, ఆలోచనలకు అనుగుణంగా ప్రతి పౌరుడూ, అధికారి, ప్రజాప్రతినిధి, స్వచ్ఛంద సేవకులు వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగస్వామ్యం కావాలని అభివృద్ధిలక్ష్యాలను చేరుకునేందుకు కృషిచేయాలని రాష్ట్రగవర్నర్‌అబ్దుల్ నజీర్ పిలుపునిచ్చారు. 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశాల సరసన చేరటమే లక్ష్యంగా కేంద్రప్రభుత్వం వివిధ పథకాలను రూపొందించి అమలు చేస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఆర్థిక ప్రయోజనాలు అందిస్తుందని పేర్కొన్నారు. వికసిత్ భారత్ సంకల్పయాత్రను విశాఖ వేదికగా గురువారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎయు కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సభను ఉద్దేశించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేసిన వివిధ పథకాల ఉద్దేశాలను, లక్ష్యాలను వివరించారు. 2027 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశాల సరసన తప్పక నిలుస్తుందని, ఈ కలను నిజం చేసేందుకు అందరం కలిసికట్టుగా పని చేయాల్సి ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ చెప్పినట్టుగా రాబోయే 25 ఏళ్ళలో (అమృతకాల) లక్ష్యాలను చేరుకునేందుకు 140 కోట్ల మంది భారతీయులు ప్రణాళికాయుతంగా అడుగులేయాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను అమలు చేస్తూ విశాఖనగర అభివృద్ధికి అవిరళ కృషి చేశా ≫2



వార్త

ఏమైనా సాధించడానికి మీ వద్ద సమయం అంటూ ఉండదు. అందుకే సమయాన్ని కల్పించుకోవాల్సి ఉంటుంది.

- చార్లెస్ బక్స్‌టన్

# యాచక వృత్తి వ్యాపారమా?

ఆశ అత్యాశగా మారి దురాశగా రూపాంతరం చెందితే పరిస్థితులు ఎంతో దారుణంగా ఉంటాయి. అడ్డదారులకు అదుపుఆజ్ఞ ఉండదు. భిక్షాటన కూడా అలా రూపాంతరం చెందుతుందేమోననిపిస్తున్నది. యజమానులు లేని సమయంలో వారి పిల్లలను తీసుకువెళ్లి వారిని చూపి భిక్షాటన చేస్తున్న సంఘటనలు పలువురిని కలచివేస్తున్నాయి. అసలు ఈ సమాజం ఎటువైపు పయనిస్తున్నది. చివరకు ఎటు దారితీస్తుందో తదితర అంశాలు ఆందోళన కలిగిస్తున్నాయి. భార్యభార్తలు ఇద్దరూ ఉద్యోగులు కావడంతో వారి సంవత్సరం వయస్సు ఉన్న బాలుడిని పనిమనిషికి అప్పగించి కార్యాలయాలకు వెళ్లితే ఆ పనిమనిషి ఆ బాబును తీసుకువెళ్లి రైల్వేస్టేషన్ ముందు పడుకోబెట్టి భిక్షాటన చేసిన సంఘటన కలకలం రేపింది. ఆ పని మనిషిని గుర్తించిన ఆ పసికందు తండ్రి స్నేహితుడు ఫోన్ చేయడంతో మొత్తం ఆ సంఘటన ఆమధ్య వెలుగులోకి వచ్చింది. దేశంలో ఇలాంటి సంఘటనలు తరచుగా జరుగుతున్నాయి. ఏదో పోలీసులు నామమాత్రంగా చర్యలు తీసుకున్నా అవి ఆగడం లేదు. అన్నెంపున్నెం ఎరుగని పసిబాలలతో భిక్షాటన చేయించడం తెలుగు రాష్ట్రాల్లోనేకాదు దేశవ్యాప్తంగా ముఖ్యంగా పుణ్యస్థానాల్లో విపరీతంగా పెరిగిపోతున్నది. భిక్షాటనను నియంత్రించేందుకు చట్టాలు చేస్తున్నారు. కానీ వాటి అమలు విషయంలో ఏమాత్రం పట్టించుకోవడం లేదు. భిక్షాటనకు మించి లాభసాటిగా ఉండే వృత్తి,వ్యాపారం మరొకటి లేదనే చెప్పొచ్చు. ఇందులో పెట్టుబడి ఉండదు. నష్టాలు వచ్చే అవకాశం లేదు. సర్వకాలసర్వవఅస్థలయందు వృత్తి ఆగే పరిస్థితి రాదు. అందుకే ఈ వృత్తిలోకి దిగినవారు ఎవరైనా దాన్ని వదిలి రావడానికి ఏమాత్రం అంగీకరించరు. కాకపోతే ఆరంభించేటప్పుడు కొంత ఇబ్బందిగా ఉంటుంది. ముఖ్యంగా ఆత్మాభిమానం, ఆత్మగౌరవం వంటి పదాలకు చోటు ఇవ్వకుండా అవి త్యాగం చేయగలిగితే పట్టించుకోకపోతే ఇంతకుమించిన లాభసాటి వృత్తి మరొకటి లేదని చెప్పొచ్చు. అందుకే ఈ వృత్తిని ఆశ్రయించేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. విధి వంచనకు గురై అంగవికలురై మరే పనిచేయలేక పొట్టగడవక, నా అనేవారు లేక, మరో గత్యంతరం లేక భిక్షాటనవైపు మొగ్గుచూపుతున్న వారి పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. సానుభూతి ప్రకటించవచ్చు. వారికి అంతోఇంతో సహాయం చేయవచ్చు. అలాంటి వారికి చేయూతనివ్వాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. సాటిమానవులుగా చేతనైనంత సహాయం చేయడం మన విధి, ధర్మం. కానీ దాన్ని ఆసరాగా తీసుకొని కాళ్లు, చేతులు అన్నీ సక్రమంగా ఉండి పనిచేసే శక్తి ఉన్నా భిక్షాటన చేపట్టడం ఎంతవరకు సమంజసం? చివరకు దీన్ని వ్యాపారంగా మార్చేశారు. చిన్న పిల్లలను సైతం ఈవృత్తిలోకి దించి వారితో వ్యాపారం చేయిస్తున్నారు. పరిస్థితి ఎంతవరకు వచ్చిందో ఊహించుకోవచ్చు. ప్రాంతాల వారీగా అడుక్కుతినే ప్రదేశాలను పంచుకుంటున్నారు. ఆయా ప్రదేశాలలో తాము తప్ప మరొకరు అడుక్కోకూడదని నిషేధం విధిస్తున్నారు. దీంట్లో భిక్షగాళ్ల గ్రూపుల మధ్య ఘర్షణలు కూడా జరుగుతున్నాయి. ఈ ఘర్షణల వల్ల అప్పుడప్పుడు ట్రాఫిక్‌కు కూడా అంతరాయం కలుగుతుంది. ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. కొన్నిచోట్ల వీరిని బలవంతంగా పారద్రోలినా మళ్లీ మరుసటి రోజు అక్కడికే చేరుకుంటున్నారు. వీరి వెనుక కొన్ని ముఠాలు పనిచేస్తున్నాయనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. తీవ్ర కరవుతో అన్నానికి జరక్క రాష్ట్రాల్లోని దుర్భిక్ష ప్రాంతాలకు ఈ ముఠాలు వెళ్లి అక్కడ నుంచి పదేళ్లలోపు పిల్లలను కాంట్రాక్టు పద్ధతిపై తీసుకువస్తున్నారు. వారికి చింపిరి బట్టలు తొడికి ఉదయాన్నే వ్యాన్‌లో అడుక్కునే కూడళ్ల వద్దకు తీసుకువెళ్లి దింపుతున్నారు. తిరిగి వారిని సాయంత్రానికి వారి బసకు తీసుకువెళ్లడం ఈ ముఠాల నిత్యకృత్యంగా మారింది. ఇతర రాష్ట్రాల నుంచి తెలుగు రాష్ట్రాలకు పెద్దఎత్తునే యాచకులు చేరుకుంటున్నారు. జార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రాల నుంచి చేరుకుంటున్నవారిలో అధిక సంఖ్యలో ఉన్నారు. ఆయా రాష్ట్రాల్లో భిక్షాటన అంతగా లాభదాయకంగా లేదని ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ప్రజల ఔదార్యం, దానగుణం ఎన్నదగినవని యాచకులే మన పోలీసు అధికారులకు చెప్పిన సందర్భాలు ఉన్నాయి. దీనికితోడు కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో భిక్షాటన నిరోధక చట్టం అమలులో ఉంది. తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ చట్టం అమలులో లేదని కాదు. 1970 నుంచి పెరుగుతున్న యాచకులను నియంత్రించేందుకు అనేక అధ్యయనాలు, తర్జనభర్జనల అనంతరం 1977 లో భిక్షాటన చట్టాన్ని (ఎపి యాక్ట్ నెం.12ఆఫ్ 1977) రూపొందించారు. ఆ తర్వాత దాన్ని పట్టించుకోలేదు. గతంలో న్యాయస్థానాలు కూడా ఎన్నోసార్లు ప్రభుత్వాన్ని హెచ్చరించింది. పాలకులు కూడా ఎన్నో కమిటీలు వేశారు. అన్నీ కాగితాలకే పరిమితం అయిపోయాయి. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. చిన్న పిల్లలతో ఈ వ్యాపారం చేస్తున్నవారు మరింత లాభదాయకంగా ఉండేందుకు ఆ పిల్లలను బలవంతంగా అంగవికలురుగా మారుస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు నేరాలు పెరిగే అవకాశాలు కన్పిస్తున్నాయి. అవసరం అనుకుంటే చట్టాన్ని మరింత పటిష్టం చేసి అమలుకు శ్రీకారం చుట్టాలి. అలాగే మరో దారిలేక యాచకులైనవారి సంక్షేమం కూడా పాలకులు పట్టించుకోవాల్సిన అవసరం ఉంది.



లోకులు తొందరగా నిందిస్తారు, అంతే త్వరగా అభినందిస్తారు కూడా. అందువల్ల ఇతరులు నిన్ను గురించి అనుకునే మాటలకు అంత విలువ ఇవ్వవద్దు.

రామకృష్ణ పరమహంస



నిముషాన్ని సంపూర్ణత్వంతో నింపడమే సంతోషం. పశ్చాత్తాపానికి, ఆజ్ఞలకూ అతీతమైనదే అసలైన సంతోషం.

ఎమర్సన్

# ప్రజావాక్కు



## ప్రజాపాలనలో మార్పు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సచివాలయ కార్యక్రమంలో ప్రజాపాలన, అభయహస్తం,ఆరుగ్యారంటీల పోస్టర్ విడుదల చేసిన తదుపరి నిర్వహించిన విలేకరుల సమావేశం అత్యంత ఉల్లాసంగా, వివిధ విషయాల వివరాలతో ఉల్లాసంగా జరిగింది. విలేకరులందరిని పేరు పేరునా పిలిచి వారిప్రశ్నలకు హుందాగా,చిరునవ్వుతో, విసుగు, కోపం, అసహనం ప్రదర్శించకుండా జవాబులుఇవ్వడం పది సంవత్సరాల తరువాత చూస్తున్నాం. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఏవిధంగా విలేకరుల సమావేశాలు నిర్వహించారో అందరికి తెలిసిందే. తనకు నచ్చని ప్రశ్నలు వస్తే విలేకరులని అవమానించడం,దూషించడం, వెటకారంగా మాట్లాడటంవారికేసొంతం.ప్రస్తుత ముఖ్యమంత్రి గొప్ప మార్పును తీసుకువచ్చి విలేకరుల సమావేశం ఎలా నిర్వహించి వారి అభిమానాన్ని పొందాలో తెలియచేశారు.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండజిల్లా

## భారత్ న్యాయ యాత్ర

ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మరో మారు భారతదేశ యాత్రకు సిద్ధమయ్యారు.ఇదివరకు భారత్ జోడోయాత్ర పేరుతో దక్షిణాదినుంచి ఉత్తరాదికి దాదాపు 4500 కిలో మీటర్లు పాదయాత్ర జరిపారు. దాదాపు ఐదు నెలల పాటు జరిగిన పాదయాత్రలో సమాజంలోని అన్ని వర్గాల ప్రజలతో మమేకమయ్యారు. ఆ యాత్ర దేశ ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని రేకెత్తించింది. ఇప్పుడు భారత న్యాయ యాత్ర పేరుతో ఉత్తరాది నుంచి పశ్చిమం వరకు మణిపూర్ నుంచి ముంబై వరకు దాకా 6,200 కిలోమీటర్లు యాత్రకు సిద్ధమయ్యారు. మొత్తం 14రాష్ట్రాల్లోని 85జిల్లాల్లో భారత న్యాయ యాత్ర సాగనుంది. ఈ యాత్ర కాంగ్రెస్ పార్టీకి ఎంతో ప్రయోజనం కానుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## రైల్వే బ్రిడ్జిని ఏర్పాటు చేయాలి

వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని జిల్లాలో ఉన్న రెండవ అతిపెద్ద రైల్వే స్టేషన్‌లో 3వ లైన్ పనులు పూర్తి చేసుకుని సంబంధిత రైళ్లు కూడా నడుస్తున్నాయి. ప్రజలు, ప్రయాణికులు రాకపోకలు సాగించడానికి బ్రిడ్జిని ఏర్పాటు చేయాలి. ప్రజలు అటు, ఇటు వెళ్లడానికిగాను గతంలో ఉన్న దారిని పునఃప్రారంభించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

## పాటు పడాలి

మంచిఆహారం కరవై యేడాదికి 17 లక్షల మంది భారతీయులు మరణిస్తున్నారని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. సంపదంతా కొద్దిమంది చేతుల్లోనే పోగవుతుంటే ప్రజానీకంలో అత్యధికులు కనీస అవసరాలు తీరక అష్టకష్టాలు పడుతున్నారు. 2021లో భారతీయ బిలియనీర్ల ఆస్తుల్లో రెండింతలకు పైగా వృద్ధి నమోదయితే,అదేసంవత్సరం దేశవ్యాప్తంగా 84శాతం కుటుం బాల ఆదాయం తరిగిపోయిందని ఆక్స్‌ఫామ్ నివేదిక వెల్లడించింది. ఇలా ఆర్థిక అసమానతలను ప్రజ్వరిల్ల చేసుకుంటూపోతే చాలా ప్రమాదకర పరిస్థితులు ఎదురవుతాయి.పాలకులు ప్రజాజీవితాన్ని దుర్భరం చేయక ప్రజాసంక్షేమానికి పాటుపడాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

## కొత్త సంవత్సరానికి స్వాగతం!

రెండువేల ఇరవైమూడు సంవత్సరానికి ఉల్లాసంగా వీడ్కోలు చెబుతూ, 2024సంవత్సరానికి ఉత్సాహంగా స్వాగతం పలుకుదాం.ఒక సంవత్సరం తరువాత మరొకసంవత్సరం జరిగిపోతూనే ఉంటుంది. పాతలోంచి కొత్తదనంలోకి దారితీస్తుంది. మానవ జీవితంలో ఒక్కొక్క సంవత్సరం కొత్త మార్పులు తెచ్చిపెడుతుంది. ఈమార్పుల ఫలితంగా మానవజాతి నాగరికతలో ఒక అడుగు ముందుకు వేయడం జరుగుతూ ఉంటుంది. ఎన్ని కొత్త సంవత్సరాలు వచ్చినా సగటు మనిషి స్థితి మాత్రం మారడం లేదు. కొత్త ఆశలు, కొత్త ఆశయాలు, కొత్త లక్ష్యాలతో నూతన సంవత్సరంలోకి అడుగు పెట్టబోతున్న మిత్రులకు సకల శుభాలు, నిత్యసంతోషాలు కలగాలని, ఈ నూతన సంవత్సరంలో ప్రేమ, అభిమానం, అనురాగం, ఆప్యాయతలు అందరి జీవితాల్లో వెల్లి విరియాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## శుభ్రత లేని ఆర్టీసీ బస్సులు

రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణికులను వివిధప్రాంతాలకు చేర్చే ఆర్టీసీ బస్సులు దుమ్ముధూళితో నిండి ఉంటున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో వివిధరూట్లలో తిరుగుతున్న బస్సులు శుభ్రత లేకుండా ఉంటున్నాయి. భూపాల్ పల్లి, పరకాల, హన్మకొండ,వరంగల్ డిపోలఎక్స్‌ప్రెస్ బస్సులలో దుమ్ము ధూళి ఉండటం వల్ల ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారు. ఉన్నత అధికారులు స్పందించి ప్రతీరోజూ బస్సు శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఆర్టీసీ చక్రాలు 'కొత్త బాట'లు వెతకాలి..

**మహిళలకు ఉచిత బస్సుసౌకర్యం కలుగచేస్తే దేశంఆర్థికంగా నష్టపోతుందన్న పెద్దలు కేంద్రప్రభుత్వం కేవలం కార్పొరేట్ సంస్థలకు 150 లక్షల కోట్లు బ్యాంకు రుణాలు రద్దుచేసినట్లు వారు తెలుసుకోకపోవడం విచిత్రం. అందరు దేశ పరిస్థితులను అర్థం చేసుకోవాలి. యూనియన్లను పునరుద్ధరించి వారికి రావాల్సిన బకాయిలను చెల్లించే మార్గంచూపి వారితో సంప్రదింపుల ద్వారా సహాయ సహకారాలు తీసుకుంటూ నిరుత్సాహంలో ఉన్న సిబ్బందిని ఉత్సాహపరుస్తూ ఆర్టీసీని సమర్థవంతంగా నడపాలి. ఆర్టీసీకి వస్తున్న ఆదాయం, ఖర్చులతో మిగులు లేక తగులు లెక్కలద్వారా తెలుస్తాయి. ఆర్టీసీకికావల్సిన అదనపు ఆదాయ వనరులు అన్వేషించడం, అమలుచేయడం, సాధించటంలోనే ఆర్టీసీ యాజమాన్యం సమర్థత తెలియచేయబడుతుంది.**

వి.యస్.బోస్

తెలంగాణలో ప్రభుత్వరంగంలో ఉన్న ఆర్టీసీ 1932లో నాటి నిజాం పాలనలో రోడ్, రైల్ ట్రాన్స్‌పోర్టుగా 27 బస్సులు, 166 మంది సిబ్బందితో ప్రారంభమైంది. తర్వాత ఉమ్మడి తెలుగురాష్ట్రాల్లో 1956లో ఎ.పి.ఎస్.ఆర్.టి.సిగా, ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014లో టిఎస్‌ఆర్‌టిసిగా రూపాంతరం చెందింది. నేడు 9,232 వివిధ రకాల బస్సులతో 36,593 మార్గాలలో తెలంగాణ మొత్తం రోజుకి సుమారు 60వేల మంది ప్రయాణికులను వారి గమ్యాలకు చేర్చుతూ ప్రజాసేవకు అంకితమై పనిచేస్తున్నది. తెలంగాణ ఏర్పడిన నాడు సుమారు 52వేల మంది సిబ్బంది ఉండగా నేడు 42వేల మందికి కుదించబడింది. సిబ్బంది వేతనాలు పెరగకపోవడం, పనిభారం పెరగడం, చట్టాలు అమలు కాకపోవడం,కార్మికులు దాచుకున్న సొసైటీ డబ్బు చెల్లించకపోవడం, సిబ్బంది జీతాలలో మినహాయించిన పి.ఎఫ్ డబ్బులు ఆ సంస్థలో జమచేయకపోవడం లాంటి అనేక సమస్యలు ఎదుర్కొంటూ ఉద్యోగభద్రత లేదనే భావనకు వచ్చారు.మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్‌ఎస్ ప్రభుత్వం ఓడిపోయి కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో ఆర్టీసీ కార్మికులలో కొత్త ఆశలు చిగురించాయి. వారి సమస్యలు కొత్త ప్రభుత్వం మానవతాదృక్పథంతో సామరస్యంగా పరిష్కరిస్తుందని, వేతన బకాయిలు చెల్లిస్తుందని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. దీనికితోడు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వాగ్దానం చేసి అమలు చేయడంతో ఆర్టీసీపై కొత్త ఆర్థిక భారం పెరిగింది. ఎంత భారం పడుతుందో ప్రణాళికబద్ధంగా పరిశీలించి పరిష్కార మార్గానికి రావాలి.ఉచిత సౌకర్యం మూలంగా బస్సుల్లో ఆక్యుపెన్సీ పెరిగినట్లు చెబుతున్నారు. కొన్ని సందర్భాల్లో మహిళలు భర్తలు లేకుండా ప్రయాణం చేయడం అరుదు. అంటే మహిళలతోపాటు వారి కుటుంబంలోని పురుషులు కూడా ప్రయాణం చేస్తే పురుషుల ప్రయాణం ద్వారా ఆర్టీసీకి ఆదాయం పొందవచ్చు. హైదరాబాద్‌లో ఉన్న జనం వంద కిలోమీటర్లలోపు ప్రాంతాల్లో జరిగే పెళ్లిళ్లకు, పేరంటాలకు, పండుగలకు ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలపై వెళ్లడానికి అలవాటుపడ్డారు. అలాంటి వారు ఆడవారి ప్రయాణం ఉచితం కాబట్టి సొంత వాహనాలు వదిలి ఆర్టీసీని ఉపయోగించుకునే అవకాశాలు ఎక్కువ. అనేక సందర్భాల్లో ఆర్టీసీ బస్సులు ఖాళీగా తిరగటం గమనిస్తున్నారు. ఆసమయాల్లో మహిళలు ఖాళీగా ఉన్న బస్సులలోనే ప్రయాణం చేస్తారు. కావున ఆర్టీసీకి ఎలాంటి నష్టం ఏర్పడదు. దీనిపై రవాణా రంగంలో మేధావులైన వ్యక్తులతో సమగ్ర సర్వే చేయించాలి. ఆర్టీసీకి కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలు, మహిళలకు కల్పించిన ఉచిత బస్సు సౌకర్యంపై ఆర్టీసీకి పడుతున్న భారాన్ని భరించడానికి రాష్ట్ర ప్రభుత్వం కొత్త మార్గాలు అన్వేషించాలి. ఆర్టీసీ కొత్తగా ప్రవేశపెట్టిన కార్గో సర్వీసులలో ఆర్థికంగా లాభాలు గడిస్తున్నట్లు యాజమాన్యం గణాంకాల ద్వారా ప్రకటిస్తున్నది. ఆర్టీసీలో కార్గో ప్రవేశపెట్టాలని ఎంప్లాయీస్ యూనియన్ అనేక సంవత్సరాలుగా డిమాండ్ వచ్చింది. ఆ డిమాండ్ ఇప్పుడు అమలు కావడం, ఆర్టీసీకి కాసుల వర్షం కురిపించడం ఆనందదాయకం. ఈ కార్గో సర్వీసులను పొరుగు రాష్ట్రాలకు కూడా పొడిగించాలి. ఆర్టీసీ ఆదాయం మరింత పెరుగుతుంది. ఆర్టీసీ ప్రభుత్వరంగంలో ప్రజాసేవకు అంకితమై పనిచేస్తుండగా అనుమతి లేని ఇతర ప్రైవేట్ బస్సులు రాష్ట్రంలో నడపడం, అలాగే మన రాష్ట్రం నుండి ఇతర రాష్ట్రాలకు కూడా అక్రమంగా నడపడం మూలంగా ఆర్టీసీకి సంవత్సరానికి సుమారు 1500 కోట్లునష్టం వాటిల్లుతున్నది. ఈ అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకొని నిషేధించాలి. ఈ అక్రమ రవాణా దారులు టూరిస్టు పర్మిట్ తీసుకొని స్టేట్ క్యారేజీలుగా నడపడం అతి దారుణమైన శిక్షార్హమైనచర్య. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని ఆర్టీసీ ఆదాయం పెరిగేలా చూడాలి.




కేంద్ర ప్రభుత్వం ప్రజారవాణాలో ఉన్న రైల్వేలకు, ఆర్టీసీకి మధ్య వివక్ష చూపి ఆర్టీసీపై ఇంధన రేట్ల భారం మోపుతున్నది. రైల్వేలకు నాలుగు శాతం టాక్స్‌తో, ఆర్టీసీకి 17 శాతం టాక్స్‌తో ఇంధన సరఫరా చేయడం పూర్తి వివక్షదాయకం.రైల్వేకి సరఫరా చేసినట్లుగానే అదే టాక్స్‌తో ఆర్టీసీకి కూడా ఇంధన సరఫరా జరిగితే వేలకోట్ల రూపాయలు ఆర్టీసీకి భారం తగ్గుతుంది. ఈ మధ్య మోడీ బల్క్ ఇంధన కొనుగోలుపై టాక్స్‌లు పెంచడంతో ఆర్టీసీపై మరింత భారం పెరిగింది. ఈ వివక్షపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి వివక్షను తొలగించే చర్యలు చేపడితే ఆర్టీసీకి భారం తగ్గి లాభాలు పెరుగుతాయి. నూతక సాంకేతిక పరిజ్ఞానంతో వస్తున్న ఎలక్ట్రికల్ బస్సులను ఎక్కువగా ప్రవేశపెట్టి ఇంధన ఖర్చులను తగ్గించుకోవాలి. ఎలక్ట్రికల్ బస్సు వాడకంలో కేంద్రం ఇస్తున్న సబ్సిడీలను పూర్తిగా వినియోగించుకోవాలి. టి.ఎస్ ఆర్టీసీకి హైదరాబాద్ సహా అనేక జిల్లా, మండల కేంద్రాల్లో విలువైన స్థలాలు ఉన్నాయి. ఈ స్థలాలను అక్రమంగా, అన్యాయంగా స్థానిక రాజకీయ నాయకులు, పలుకుబడి కలిగిన పెద్దలు ఆక్రమించుకొని అక్రమంగా కట్టడాలు కట్టి వ్యాపారాలు చేస్తున్నారు. ఈ రకంగా అనేక స్థలాలు అన్యాక్రాంతమవుతున్నాయి. ఈ మధ్య కామారెడ్డిలో మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డిపై వచ్చిన ఆరోపణలు, భాగోతాలు ఆర్టీసీకి జరుగుతున్న తీవ్రమైన నష్టాన్ని తెలియచేస్తున్నాయి. ఇలాంటి భాగోతాలు రాష్ట్రంలో అనేకం ఉన్నాయి.అక్రమాస్తులకోసం డిపోలను కూడామూసి వేయడం జరుగుతుంది. అలాంటి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి అక్రమార్కులను తొలగించి ఆ స్థలాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఆర్టీసీకి అందించి సక్రమమైన మార్గంలో ఉపయోగించాలి. ఆర్టీసీకి ఉన్న ఖాళీ స్థలాల్లో గ్రామాల నుంచి వస్తున్న ప్రజలకు ఉపయోగకరమైన విధంగా ఆర్టీసీ లాభం చేకూర్చే విధంగా ప్రణాళికలు రచించి అమలు చేయాలి.అక్రమదారులను కఠినంగా శిక్షించితే భవిష్యత్తులో ఆర్టీసీ ఆస్తులకు రక్షణ ఏర్పడుతుంది. రాజకీయ నాయకులు ఆర్టీసీ ఆస్తులను దోచుకుంటుంటే 'కంచే చేను మేసినట్లు' అన్న సామెత నిజంచేస్తున్నది. టి.ఎస్ ఆర్టీసీలో అనేకచోట్ల చూసే సిబ్బంది ఎక్కువ, చేసే సిబ్బంది తక్కువ అని కార్మికులు భావిస్తున్నారు.కావున ఆర్టీసీ యాజమాన్యంతో ప్రభుత్వం చర్చించి ఆర్టీసీకి అనవసరమైన జీతభత్యాల భారంపడకుండా నియంత్రించాల్సిన అవసరంఉంది. ఆర్టీసీకి ఉన్న బిల్డింగ్ ఏరియాలను సక్రమంగా ఆర్థిక వనరులుగా ఉపయోగించుకోవాలి. ఒకప్పుడు ఉమ్మడి రాష్ట్రానికి ఉన్న భవనాలు ఇప్పుడు కేవలం విడిపోయిన తెలంగాణ రాష్ట్రానికి ఎక్కువగా ఉంటాయి. అలాంటి వాటిని చూసి ఆర్థిక పరమైన వనరులుగా మార్చుకోవాలి. కేంద్ర ప్రభుత్వం ప్రజారవాణాకు ఇచ్చే సహాయంలో భాగంగా ఓల్వో బస్సులను సరఫరా చేయడంతో టి.ఎస్.ఆర్టీసీ అవసరం ఉన్నా లేకున్నా వాటిని తీసుకోవడం తప్పడం లేదు. వాటి స్థానంలో కేంద్ర ప్రభుత్వం అదే మోతాదులో ఆర్థిక సహాయం రాష్ట్రాలకు అందిస్తే ఒక ఓల్వో బస్సు బదులు నాలుగు టాటా లేదా లీలాండ్ బస్సులను పొందవచ్చు. దీనిపై ప్రభుత్వం ఆలోచన చేసి కేంద్రంతో చర్చించి ఆర్టీసీకి లాభదాయకమైన నిర్ణయాలు చేయాలి. మహిళలకు ఉచిత ప్రయాణం అనేది మనదేశంలో అనేక రాష్ట్రాల్లో ఉన్నది. అలాగే అనేక దేశాల్లో కూడా మహిళలకు, వృద్ధులకు ఉచిత బస్సు సౌకర్యం ఉన్నదనేది అందరు అర్థం చేసుకోవాలి. మహిళలకు ఉచిత బస్సుసౌకర్యం కలుగచేస్తే దేశంఆర్థికంగా నష్టపోతుందన్న పెద్దలు కేంద్ర ప్రభుత్వం కేవలం కార్పొరేట్ సంస్థలకు 150 లక్షల కోట్లు బ్యాంకు రుణాలు రద్దు చేసినట్లు వారు తెలుసుకోకపోవడం విచిత్రం. అందరు దేశ పరిస్థితులను అర్థం చేసుకోవాలి. యూనియన్లను పునరుద్ధరించి వారికి రావాల్సిన బకాయిలను చెల్లించే మార్గం చూపి వారితో సంప్రదింపులద్వారా సహాయ సహకారాలు తీసుకుంటూ నిరుత్సాహంలో ఉన్న సిబ్బందిని ఉత్సాహపరుస్తూ ఆర్టీసీని సమర్థవంతంగా నడపాలి. ఆర్టీసీకి వస్తున్న ఆదాయం, ఖర్చులతో మిగులు లేక తగులు లెక్కల ద్వారా తెలుస్తాయి. ఆర్టీసీకి కావల్సిన అదనపు ఆదాయ వనరులు అన్వేషించడం, అమలు చేయడం, సాధించటంలోనే ఆర్టీసీ యాజమాన్యం సమర్థత తెలియచేయబడుతుంది. ●

(రచయిత: సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు)

# ఉపాధి లేని సంక్షేమం దేశానికి ప్రమాదకరం

ఐ.పి.రావు

గత యేడాది బ్రిటన్ ఆర్థిక వ్యవస్థను దాటి భారత్ 5వ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఆవిర్భవించింది. 2030 నాటికి ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా రూపొంది, ప్రపంచంలోనే అతిపెద్ద మూడోవ ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భావిస్తుంది అని నేటి పాలకులకు ప్రగల్భాలు పలుకుతున్న ప్రస్తుత తరుణంలో, గత కొన్నినెలలుగా జిఎస్టీ 1.5లక్షల కోట్ల రూపాయలు వసూలు అవుతున్నా, సెన్సెక్స్, నిఫ్టీ సూచి రోజు రోజుకూ పెరుగుతున్నా, ప్రపంచంలోనే అత్యధిక కుబేరులు ఉన్న దేశంగా భారత్ ఎదుగుతున్నా జి-20 సమావేశాలు అట్టహాసంగా నిర్వహించినా, భవిష్యత్తులో ఒలింపిక్స్ నిర్వహిస్తాం అని ప్రకటించినా, యావత్ భారతదేశ ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో జీవిస్తున్నారా అంటే 'మేడిపండు చూడ మేలిమై ఉండు' అనే చందంగా ఉన్నది అంటే అతిశయోక్తి కాదేమో. ప్రపంచ దేశాలు, భారత్ సర్వసౌకర్యాలతో తులతూగుతుంది అని భావిస్తున్న తరుణంలో క్షేత్రస్థాయిలో పరిస్థితులు దీనికి భిన్నంగా ఉండుట గమనార్హం. నేటికీ సుమారు 28కోట్ల జనాభా అర్థాకలితో, 21కోట్ల మంది అనారోగ్యాలతో, కొన్ని కోట్ల మంది నిరుద్యోగంతో, పోషకాహార లోపంతో 18.7శాతం జనాభా అందునా 15-24 మధ్య వయస్సుగల వారిలో 58.1శాతం పోషకాహార లోపం ఉండుట దేనికి సంకేతం. కుల,మత,ప్రాంతీయ అసమానతలతో, లింగ వివక్షతతో కొన్ని కోట్ల మంది దుర్భర జీవితాలను కొనసాగిస్తున్నారు. మహిళలపై అణచివేతలు, వేధింపులు, అఘాయిత్యాలు, అక్రమ రవాణా,మత్తు బానిసలు, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా పాలన సాగిస్తున్న పాలకుల మధ్య అంకెలు, ర్యాంకుల అభివృద్ధి చూసి భారత్ మురిసిపోవుట ముమ్మాటికీ ముప్పే. నేటికీ అందరికీ నాణ్యమైన విద్య, ఆరోగ్యం, మంచినీరు అందక అలమటిస్తున్న అభాగ్యులు ఎందరో పేదరికం పెనుశాపంలా దశాబ్దాలుగా వెంటాడుతూనే ఉంది. అయినప్పటికీ కుబేరుల సంఖ్య పెరుగుతూ, కొద్దిమంది చేతుల్లో దేశ సంపద కేంద్రీకృతమై ఉండుట జగమెరిగిన సత్యం. ఒకపక్క సంపద పెరుగుతున్నా, పంపిణీ అసమానతలువలన పేదరికం నానాటికీ పెరుగుతోంది అనే విషయం గుర్తెరగాలి. ప్రపంచ ఆరోగ్యసంస్థ నివేదిక ప్రకారం భారత్‌లో తిరిగి 'క్షయ' వ్యాధి విజృంభణకు ప్రధాన కారణం దారిద్ర్యం. పోషకాహార లోపం అని తెలిపారు. 2020-2022 మధ్యకాలంలో 38 లక్షల మంది ఉపాధి కోసం విదేశాలకు వెళ్లిపోయారు అంటే భారత్ దేశంలో ఉద్యోగ,ఉపాధి అవకాశాలు ఎంత దుర్భరంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు.ప్రభుత్వాలకు వచ్చే ఆదాయం అంతా దాదాపు ఉచితపథకాలకు ఖర్చుచేస్తూ తిరిగి అధికారంలోకి రావడానికే కేంద్ర, రాష్ట్ర పాలకులు పరితపిస్తున్నారు తప్ప, యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ప్రయత్నాలు చేయకపోవడం దురదృష్టకరం. ఇప్పటికే ప్రపంచ దేశాల్లో 3.7 కోట్ల భారతీయులు విదేశీయులు అయ్యారు. 1970-90 మధ్యకాలంలో మేధోవలసలు ఎక్కువగా జరిగితే నేడు దీనికి తోడు వ్యాపార వలసలుకూడా జోరందుకున్నాయి. కారణం ప్రభుత్వాలు పరిశ్రమల స్థాపనకు సమస్యల కారణంగా, రాజకీయ విధానాలు వలన పారిశ్రామికవేత్తలు మనదేశంలో పెట్టుబడి పెట్టి పరిశ్రమలు స్థాపించకుండా విదేశీ బాటపడుతున్నారు. కేవలం గతయేడాది 2022లో ఏడువేలమంది కోటీశ్వరులు విదేశీ పౌరసత్వం తీసుకున్నారు.2013-22 మధ్యకాలంలో 48,500 మంది కోటీశ్వరులు విదేశీ పౌరులుగా మారిపోవడం జరిగింది. దీంతో ఇక్కడ యువతకు ఉద్యోగావకాశాలు ఎండమావి వలే ఉన్నాయి. చదువుల్లో నాణ్యత లేకపోవడం, నైపుణ్యాలు లేమితో సతమతవుతున్న యువతలో ఎక్కువ మంది శారీరక శ్రమ పడే అసంఘటిత కార్మికులుగా విదేశీ బాటపడుతున్నారు. కేవలం ఎన్నికలు,అధికారం చుట్టూ తిరిగే పార్టీలు, పాలకులు ప్రభుత్వాలుఇకనైనా వాస్తవ అభివృద్ధికి, వలసల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి.ప్రతియేటా 25 లక్షలమంది వలసబాటపడుతున్నారు.పాలకులు భవిష్యత్తు పరిణామాలు ఇకనైనా అంచనా వేసి, సరిదిద్దుకోవాలి. అంకెల సూచీల అభి వృద్ధి చూసి ఉబలాట పడకుండా, వాస్తవ పరిస్థితిని అంచనా వేసి, సరైన ప్రణాళికతో ఉత్పత్తి రంగాల బలోపేతానికి కృషి చేయాలి. ఉపాధి కల్పన చేయాలి. ఉపాధి రహిత అభివృద్ధి కొంపముంచుతుంది అని గ్రహించాలి. ●

# జీవుల మనుగడే జీవవైవిధ్య లక్ష్యం!

మోటె చిరంజీవి

ప్రపంచంలోని 12 మహా జీవ వైవిధ్య ప్రాంతాలలో ఒకటిగా పేరుగాంచిన ఇండియాలో సుమారు 45వేల వృక్షజాతులు, 77 వేల జంతు జాతులుండేవి.అవి క్రమంగా 10 శాతానిపైగా అంతరించిపోయేదశకు చేరుకున్నాయి.అంతే కాదు గత మూడు దశాబ్దాలలో 50శాతానికి పైగా అరణ్యాలు, 70శాతానికి పైగా నీటివనరులు కనుమరుగైపోయాయి. అలాగే ఇటీవల జన్యుమార్పిడి కూడా జీవ వైవిధ్యాన్ని భారీగా దెబ్బతీస్తోందంటున్న పరిశోధకులు ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏటా 10వేల జాతుల జీవరాశులు అంతరించి పోయాయని భావిస్తున్నారు.మానవ ఆరోగ్యం, శ్రేయస్సు, ఆర్థిక శ్రేయస్సు, ఆహార భద్రత, మానవులందరికీ అన్ని మానవ సమాజాలకు కీలకమైన ఇతర ప్రాంతాలకు జీవవైవిధ్యం అవసరం. జీవులు, పర్యావరణ వ్యవస్థలు,పర్యావరణ ప్రక్రియలుమనకు ఆక్సిజన్,స్వచ్ఛమైన నీటిని సరఫరా చేస్తాయి. అవి కార్బన్‌ను సైకిల్ చేయడానికి, పోషకాలను సరిచేయడానికి సహాయపడతాయి.అవి మొక్కలు పెరిగేలా చేస్తాయి. తెగుళ్లు, వ్యాధులను అదుపులో ఉంచుతాయి.వరదలనుండి రక్షించడానికి, వాతావరణాన్ని నియంత్రించడంలో సహాయపడతాయి. మానవ చరిత్రలో మరే ఇతర కాలంలో లేనంత వేగంగా జీవవైవిధ్యం క్షీణిస్తోంది.ప్రజలు అన్ని జీవులలో కేవలం 0.01 శాతం మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నారు, అయితే గత 100 సంవత్సరాలలో ఇప్పటికీ 83 శాతం అడవి క్షీరదాలు, సగం మొక్కలను కోల్పోయారు. మనం ఆహారాన్ని ఎలా పండిస్తాం,శక్తి ఉత్పత్తిని ఎలా చేస్తాం, వ్యర్థాలను పారవేస్తాం,వనరులను ఎలా వినియోగిస్తాం అనేది ప్రకృతిసున్నితమైన సమతుల్యతను నాశనం చేస్తోంది. మనతో సహా అన్నిజాతులు వాటి మనుగడకోసం ఆధారపడి ఉంటాయి.అదనంగా,జాతులు స్వీకరించడానికి, జీవించడానికి వాతావణ మార్పు చాలా వేగంగా జరుగుతుందని శాస్త్రవేత్తలు అంగీకరిస్తున్నారు. నీటిని అందించడానికి, శుద్ధి చేయడానికి జీవవైవిధ్యం పర్యావరణ వ్యవస్థలకు మద్దతు ఇస్తుంది. ప్రతి రెండు నిమిషాలకు ఒక పిల్లవాడు నీటి ద్వారా సంక్రమించే వ్యాధితో మరణిస్తున్నాడు. కానీ నీటి నిరంతర రీసైక్లింగ్ ద్వారా, జీవవైవిధ్యం తాగునీటి సరఫరాను కొనసాగించడానికి అవసరమైన పర్యావరణ వ్యవస్థలు కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి.ఆరోగ్యకరమైన పిల్లల పోషణకు జీవవైవిధ్యం అవసరం,ఆహారం ఉత్పత్తికి, విభిన్నమైన,సమతుల్య ఆహారాలకు అవసరమైన మొక్కలు, జంతువులు,సూక్ష్మజీవుల జన్యువనరులను అందిస్తుంది. జీవ వైవి



ధ్యం నేల ఫలదీకరణం,పోషకాల రీసైక్లింగ్,తెగులు, వ్యాధి నియంత్రణ,కోత నియంత్రణ, పంట, చెట్ల పరాగసంపర్కం వంటి కీలకపర్యావరణ వ్యవస్థవిధులను అందిస్తుంది. మానవాళికి జీవవైవిధ్యం యొక్క ప్రత్యక్ష ప్రయోజనాలు అనేకం. వ్యవసాయ వ్యవస్థల ఉత్పాదకత అనేది ఒకప్పుడు అడవి మొక్క, జంతువుల జెర్మ్‌ప్లాజమ్‌లో వేలాది సంవత్సరాలుగా మన నిరంతర మార్పుల ఫలితంగాఉంది, ఇప్పటికీ వ్యవసాయం పర్యావరణ వ్యవస్థలోని విభిన్నజీవుల పరస్పర చర్యలపై ఆధారపడి ఉంటుంది.జన్యు ఇంజనీరింగ్, ముఖ్యంగా ఫార్మాస్యూటికల్, ఫుడ్‌ప్రాసెసింగ్ పరిశ్రమలలో, ప్రపంచ వ్యాప్తంగా మూలాల నుండి సహజ జన్యువైవిధ్యాన్ని ఉపయోగిస్తుంది.బయోమెడికల్ పరిశోధనకు ఇతర జాతులపై తులనాత్మక సమాచారం అవసరం. చాలా మంది ఆర్థికవేత్తలు జీవవైవిధ్యంపై దృష్టి సారించారు. భూమిపై జీవవైవిధ్యం విధిని ప్రభావితం చేసే అతి ముఖ్యమైన ఏకైక అంశం ఆవాస విధ్వంసం. ముఖ్యంగా ఉష్ణమండల అడవులలో అటవీ ప్రాంతం కత్తిరించబడి, భూమిని తీవ్ర వినియోగంలోకి మార్చినప్పుడు, ఆ ప్రాంతాల్లో నివసించే జంతుజాలాల జనాభా సంఖ్య తగ్గడం, వేరే ప్రాంతాలకు వెళ్లడం, సూర్యుడు గాలి, నీరు, నేల పరిస్థితులు, ఇతర వాటి అత్యంత మార్పు చెందిన ప్రభావాలకు లోబడి వాటిపై ఆధారపడిన జీవులు అంతరించిపోయే ప్రమాదం ఉంది. ఆ ప్రదేశంలో జీవన వైవిధ్యాన్ని తీవ్రంగా తగ్గిస్తాయి.ఇప్పటికే 14 లక్షల జీవజాతులు అంతరించాయని శాస్త్రవేత్తలు గుర్తించారు. జీవవైవిధ్య పరిరక్షణకు ముందు వ్యవసాయంలో సమూల మార్పులు తీసుకొని రావలసి ఉంది. ఇందులో భాగంగా కృత్రిమ ఎరువు, పురుగు మందులను నిలిపివేసి సంప్రదాయ సేద్యాన్ని చేపట్టాలి.ఇది చాలా నెమ్మదిగా, దీర్ఘకాలం అమలుచేయవలసిన ప్రక్రియ.2030నాటికి ఈ మార్పును సాధించిగలమా అనేదిపెద్ద ప్రశ్నగామారింది. 2002లో జీవ వైవిధ్యానికి సంబంధించిన చట్టం చేయబడింది. ఆ చట్టం ద్వారా జీవజాలం బతకడానికి కావలసిన వనరులను కాపాడుకోగలం. ఆకాశాన్నంటే హిమాలయాల నుంచి, మూడువైపులా ఆవరించిన అనంత సాగర జలరాశి దాకా,సహారా ఇసుక ఎడారి మొదలుకొని, అపార జీవరాశికి ఆలవాలమైన సుందర్బన్ వంటి అడవులదాకా అంతులేని జీవ వైవిధ్యానికి పుట్టినిల్లు మనదేశం.అలాంటి జీవవైవిధ్యం ఇప్పుడు మనిషి నిర్వాకం వల్ల అక్షరాలా అతలాకుతులమవుతోంది. అస్తిత్వం కోసం పెనుగులాడుతోంది. అతి త్వరలో పూర్తిగా అంతరించిపోయే పెను ప్రమాదాన్ని ఎదుర్కొంటోంది. జీవవైవిధ్యపరంగా ప్రస్తుత తిరోగమన ధోరణికి అడ్డుకట్టవేయాలంటే ప్రభుత్వాలు తక్షణం సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో రంగంలోకి దిగాలి. శాస్త్రీయ, సమాజ, విధాన పరంగా కలసికట్టుగా కృషిజరగాలి.పర్యావరణ,సహజ వనరుల పరిరక్షణకు నగదు ప్రోత్సాహకాల వంటివిఇవ్వాలి. ●

# లోక్‌సభ ఎన్నికలకు విపక్ష కూటమినుంచి ఒక్కరే అభ్యర్థి




## ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా యునైటెడ్ అపోజిషన్ ఫోరమ్ నిర్ణయం

**గువాహతి, డిసెంబరు 28:** రాష్ట్రంలోని 15 లోక్‌సభ స్థానాల్లోను ఏకాభిప్రాయ సాధనతో అభ్యర్థులను పోటీకి దించాలని విపక్ష కూటమి నిర్ణయించింది. గురువారం గువాహతిలో నిర్వహించినప్రత్యేక సయమావేశంలో కాంగ్రెస్‌తోపాటు ఇతర విపక్షాలు హాజరయ్యాయి. యునైటెడ్ అపోజిషన్ ఫోరమ్ ఆధ్వర్యంలో నాయకులు వివిధ అంశాలపై చర్చించారు. ప్రత్యేకించి లోక్‌సభ ఎన్నికల్లో విపక్ష కూటమినుంచి ఒకే ఒక్క ఉమ్మడి అభ్యర్థిని మాత్రమే పోటీకి దించాలని నిర్ణయించారు. రాష్ట్రంలో 14 స్థానాల్లో ఈ వ్యవస్థను అమలుచేయాలనినిర్ణయించారు. రాష్ట్రంలో ప్రస్తుతం బిజెపికి తొమ్మిది స్థానాలుంటే కాంగ్రెస్‌కు మూడు, ఎఐయుడిఎఫ్, స్వతంత్రులకు ఒక్కొక్క స్థానం చొప్పున ఉన్నాయి. అలాగే సమావేశంలో కనీస ఉమ్మడికార్యాచరణ తక్షణావశ్యకమని నిర్ణయించారు. తృణమూల్ చీఫ్ రిపున్‌బోరా మాట్లాడుతూ ప్రస్తుత రాష్ట్రప్రభుత్వ పనితీరుపై అభియోగపత్రం రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ పత్రాన్ని రాజ్యసభ ఎంపి అజిత్‌కుమార్ భూయాన్, రకీబుల్ హుస్సేన్‌లు ఆధ్వర్యంలో రూపొందిస్తారని ఆయన చెప్పారు. అలాగే రాహుల్ గాంధీ నిర్వహించనున్న భారత్‌జోడో యాత్ర అస్సాం పర్యటన పరంగా కూడా ఏర్పాట్లు ముమ్మరంచేయాలని నర్ణియించారు. గత మార్చిలో రాహుల్ గాంధీపై అనర్హత వేటు పడినతర్వాత కూటమి బలం మరింతపెరిగింది. మరో మూడు కొత్తపార్టీలు వచ్చిచేరాయి. ఫార్వార్డ్ బ్లాక్, ఉద్ధవ్‌థాకరే శివసేన, ఆల్‌పార్టీ హిల్ లీడర్స్ కాన్ఫరెన్స్ వంటివి ప్రస్తుత 12 పార్టీల కూటమిలో చేరేందుకు నిర్ణయించాయి. కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, రైజోర్‌దళ్, అసాం జాతీయ పరిషద్, జాతీయదళ్(అసోమ్') ఎన్సీపి, ఆప్, టిఎంసి, జెడియు, ఆర్జేడి, సిపిఐఎంఎల్ పార్టీలు ఇక్కడ విపక్ష కూటమిగా ఉన్నాయి. కూటమిపరంగా ఆరోసారి సమావేశం అయినా మొత్తం లోక్‌సభ ఎన్నికలపైనే ఫోకస్ పెట్టామని బోరా వెల్లడించారు. కనీస ఉమ్మడి కార్యాచరణ, ఛార్జిషీట్ వంటివాటిపైనే కీలకంగా చర్చించామని అన్నారు. నవంబరు చివరి వారంలో ఈ కూటమి మరోసారి దిబ్రూఘర్‌లో భేటీ అవుతుందని అస్సాం పిసిసి అధ్యక్షుడు భూపేన్‌కుమార్ తెలి పారు. భూపేన్ కూటమికి అధ్యక్షుడుగా కూడా ఉన్నారు. ప్రజా వ్యతిరేక బిజెపి కూటమిని గద్దెదించాలన్న ఏకైక లక్ష్యంతో పనిచేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇందుకు సంబంధించి ఒకే ఒక్క అభ్యర్థిని విపక్ష కూటమినుంచి పోటీకి దించు తున్నట్లు తెలిపారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బిజెపి వ్యతిరేకఓటు చీలకూడదన్న లక్ష్యంతోనే పనిచేస్తున్నట్లు తెలిపారు. సమావేశం తర్వాత రైజోర్‌దళ్ తాము వచ్చే లోక్‌సభ ఎన్నికలు ఒక్కసీటు కూడా తమకు కావాలని డిమాండ్ చేయబోమని, అలయన్స్ నిర్ణయాలతోనే ఉంటామని ప్రకటించింది. రైజోర్‌దళ్ అధ్యక్షుడు ఎమ్మెల్యే అఖిల్‌గగోయ్ మాట్లాడుతూ 2024 ఎన్నికలు అత్యంత కీలకమైనవని దేశ చరిత్రలోనే అత్యంతప్రతిష్టాత్మక ఎన్నికలన్నారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ మనుగడలను పరిరక్షించే ఎన్నికలుగా ఆయన చెప్పారు. 2024లో మళ్లీ ఎన్నికలకుగాని వస్తే మతవిద్వేషాలు పెరుగుతాయని, మతఛాందసవాదప్రభుత్వం ఏర్పాటవుతుందని గగోయ్ అన్నారు. 2016 నుంచి అధికారంలో ఉన్న బిజెపి మిత్రపక్షాలకు రానున్న ఎన్నికలు సవాల్ వంటివని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎఐఎడిఎఫ్ ఇతర కీలక పార్టీలన్నింటినీ కలిపి ప్రస్తుత గ్రూప్‌గా తయారు చేసింది. రైజోర్‌దళ్, అసాం జాతీయ పరిషద్‌లు ఇప్పటికీ రాలేదు అయితే 2021 అసెంబ్లీ ఎన్నికల్లో పటిష్టంగా ఉమ్మడిగా పోటీచేసినా మొత్తం 50 సీట్లకే పరిమితం అయింది. 126 స్థానాల్లో గట్టిపోటీ ఇవ్వలేకపోయింది. మొత్తం 15 విపక్ష పార్టీలు కాంగ్రెస్ 27, సిపిఎం ఒకటి, రైజోర్‌దళ్ ఒకటి సభ్యులు మాత్రమే అసెంబ్లీలో ఉన్నారు. అయితే ఈసారి బిజెపికూటమికి గట్టి పోటీ ఇస్తామని తమ ఓటుబ్యాంకు విపరీతంగా మారిందని అన్నారు.



# మనీలాండరింగ్ కేసు.. ఛార్జ్‌షీట్‌లో ప్రియాంక గాంధీ పేరు

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** నగదు అక్రమ చలామణి అభియోగాలతో దళారి సంజయ్ భండారిపై నమోదు చేసిన ఓ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకాగాంధీ పేరును తొలిసారి ప్రస్తావించింది. అయితే ప్రియాంకను నిందితురాలిగా మాత్రం పేర్కొనలేదు. ఇదే ఛార్జీషీట్‌లో ఆమె భర్త రాబర్ట్ వాద్రా పేరు కూడా ప్రస్తావించింది. భండారీ తన అక్రమ ఆర్జనతో లండన్‌లో దక్కించుకున్న '12 బ్రియాన్‌స్టోన్ స్క్వేర్' అనే ఇంటికి వాద్రా మరమ్మతులు చేయించారని, అందులో నివాసం కూడా ఉన్నారని ఇడి ఆరోపించింది. బ్రిటన్‌కు చెందిన సుమిత్ చడ్డా అనే వ్యక్తి వాద్రాకు ఈ వ్యవహారంలో సహకరించారని పేర్కొంది. ఈ మేరకు సుమిత్‌తో పాటు వాద్రాకు అత్యంత సన్నిహితుల్లో ఒకరైన చెరువథూర్ చకుట్టి థంపిపై తాజా అభియోగపత్రం దాఖలు చేశామని ఓ ప్రకటనలో వెల్లడించింది. అలాగే ఢిల్లీకి చెందిన ఒక రియల్ ఎస్టేట్ ఏజెంట్ ద్వారా రాబర్ట్ వాద్రా, ప్రియాంక గాంధీ హర్యానాలో భూమిని దక్కించుకున్నారని ఆ ఛార్జీషీట్‌లో దర్యాప్తు సంస్థ పేర్కొంది. 2006లో ఫరిదాబాద్‌లో ఆ వ్యవసాయ భూమిని కొనుగోలు చేయడం, 2010లో ఆ భూమిని అదే ఏజెంట్‌కు విక్రయించడంలో ప్రియాంక ప్రమేయం ఉందని ఇడి తన అభియోగాల్లో పేర్కొంది.

## ఖతార్‌లో 8 మంది భారతీయులకు ఊరట

# మరణశిక్షను జైలు శిక్షగా మార్పు

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** గూఢచర్యం ఆరోపణలకు సంబంధించిన కేసులో భారతకు చెందిన ఎనిమిది మంది నౌకాదళ మాజీ అధికారులకు ఖతార్‌లో మరణశిక్ష పడిన విషయం తెలిసిందే. ఈ కేసులోఖతార్‌కోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. మరణశిక్షను రద్దు చేస్తూ వారికి ఊరట కల్పించింది. వారికి శిక్షను తగ్గించి జైలు శిక్ష విధిస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు ఖతార్ కోర్టు తీర్పును భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది. అయితే వారికి ఎన్నేళ్ల శిక్ష విధించారన్నదానిపై ఇంకా స్పష్టత రాలేదు. తీర్పుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియ రాలేదని, దీనిపై ఖతార్ అధికారులతో చర్చిస్తున్నామని భారత విదేశాంగ శాఖ తెలిపింది. ఈ కేసులో తదుపరి చర్యలు చేపట్టేందుకు న్యాయ బృందంతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది. ఈ మేరకు ఖతార్ కోర్టు తీర్పును భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది. అయితే వారికి ఎన్నేళ్ల శిక్ష విధించారన్నదానిపై ఇంకా స్పష్టత రాలేదు. తీర్పుకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదని, దీనిపై ఖతార్ అధికారులతో చర్చిస్తున్నామని భారత విదేశాంగ శాఖ తెలిపింది. ఈ కేసులో తదుపరి చర్యలు చేపట్టేందుకు న్యాయ బృందంతోనూ సంప్రదింపులు జరుపుతున్నట్లు పేర్కొంది. భారత్‌కు చెందిన ఎనిమిది మంది నౌకాదళ మాజీ అధికారులు అల్ దహ్రా సంస్థలో పనిచేస్తున్నారు. ఖతార్ సాయుధ దళాలకు శిక్షణ, ఇతర సేవలు అందించే ఈ సంస్థను ఒమన్‌కు చెందిన ఓ మాజీ వైమానిక దళ అధికారి నిర్వహిస్తున్నారు. అయితే భారతకు చెందిన ఈ ఎనిమిది మందిని ఖతర్ అధికారులు 2022 ఆగస్టులో నిర్బంధంలోకి తీసుకున్నారు. సబ్‌మెరైన్ కార్యక్రమాల్లో గూఢచర్యానికి పాల్పడ్డారనే ఆరోపణలతో వీరిని నిర్బంధించారు. అనంతరం ఈ కేసులో విచారణ జరిపిన అక్కడి న్యాయస్థానం ఆ ఎనిమిది మందికి మరణశిక్ష



విధిస్తూ ఈ యేడాది అక్టోబర్‌లో తీర్పు వెలువరించింది. ఈ తీర్పుపై భారత విదేశాంగ శాఖ దోహాలో అప్పీలు దాఖలు చేసింది. ఈ అప్పీలును పరిగణనలోకి తీసుకుని వారి మరణశిక్షను రద్దుచేసి జైలుశిక్ష విధించింది. మరణశిక్ష పడిన వారిలో కెప్టెన్లు సౌరభ్ వశిష్ట్, నవతేజ్ గిల్, కమాండర్లు బీరేంద్రకుమార్ వర్మ, పూర్ణేందు తివారీ, సుగుణాకర్ పాకాల, సంజీవ్‌గుప్తా, అమిత్‌నాగ్‌పాల్, సెయిలర్ రాగేశ్ ఉన్నారు. వీరిలో సుగుణాకర్ పాకాల విశాఖ వాసి.

# భారత జర్నలిస్టుల ఫోన్లలో పెగాసస్..

## అమ్నెస్టీ ఇంటర్నేషనల్ వెల్లడి

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** పెగాసస్ వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. అక్టోబర్‌లో ఆపిల్ నుంచి హ్యాక్ అలర్ట్‌లు వచ్చిన తర్వాత ఇద్దరు భారతీయ జర్నలిస్టుల ఫోన్లలో తాము పెగాసస్ సాఫ్ట్‌వేర్‌ను గుర్తించినట్లు ఎన్జీఓ అమ్నెస్టీ ఇంటర్నేషనల్ గురువారం ప్రకటించింది. 'ది వైర్' పత్రిక ఎడిటర్ సిద్ధార్థ్ వరదరాజన్ సహా మరో జర్నలిస్టు ఫోన్లను తమ సెక్యూరిటీ ల్యాబ్ పరీక్షించి వాటిల్లో పెగాసస్‌ ఉన్నట్లు తేల్చిందని తెలిపింది. ప్రభుత్వ మద్దతుతో జరిగే హ్యాకింగ్‌కు వీరి ఫోన్లు లక్ష్యంగా మారినట్లు ఆపిల్ నుంచి అక్టోబర్‌లో సందేశాలు వచ్చాయి. దీంతో వీరు తమ ఫోన్లను అమ్నెస్టీ ల్యాబ్‌కు పంపించారు. దీనిపై అమ్నెస్టీ సెక్యూరిటీ ల్యాబ్ అధిపతి డాన్సా ఓ సియార్బెయిల్ మాట్లాడుతూ 'జర్నలిస్టులు వారి విధులు నిర్వర్తిస్తున్నందుకు చట్టవిరుద్ధంగా వారి వ్యక్తిగత గోప్యత, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛపై దాడి చేస్తున్నారు. తమ ప్రజల మానవ హక్కులను కాపాడడంతోపాటు చట్టబద్ధ నిఘా నుంచి రక్షించాల్సిన బాధ్యత ప్రతి దేశంపై ఉంది' అని పేర్కొన్నారు. అక్టోబర్‌లో ఆపిల్ సంస్థ నుంచి పలువురు ప్రతిపక్ష నేతలు, జర్నలిస్టులకు హ్యాకింగ్ అలర్టులు వచ్చాయి. ఆ తర్వాత ఆపిల్ దీనిపై వివరణ ఇస్తూ 150 దేశాలకు ఇటువంటి సందేశాలు వెళ్లాయని చెప్పింది. కానీ అమెరికాకు చెందిన వాషింగ్టన్ పోస్టు పత్రిక మాత్రం ప్రభుత్వమే ఆపిల్‌పై ఒత్తిడి తెచ్చి ఇటువంటి ప్రకటన చేయించిందని కథనం ప్రచురించింది. ఇజ్రాయెల్‌కు చెందిన ఎన్ఎస్ఓ గ్రూప్ పెగాసస్ సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేసింది. ఈ టెక్నాలజీని ఆ



సంస్థ ప్రభుత్వాలకు మాత్రమే విక్రయిస్తుంది. భారత ఇంటెలిజెన్స్ బ్యూరో 2017లో ఎన్ఎస్ఓ నుంచి కొన్ని పరికరాలను కొనుగోలు చేసింది. కేంద్రం మాత్రం పెగాసస్ కొనుగోళ్లను తిరస్కరించింది. ఇజ్రాయెల్‌కు చెందిన ఎన్ఎస్ఓ గ్రూప్ రూపొందించిన ఈ స్పైవేర్‌ను కొన్ని దేశాలు వినియోగించుకుని, రాజకీయ ప్రముఖులు, జర్నలిస్టులు, మానవ హక్కుల కార్యకర్తలపై నిఘా పెట్టినట్లు 2021 జులైలో అంతర్జాతీయ మీడియాలో కథనాలు రావడం తీవ్ర దుమారానికి దారితీసింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా పలువురు రాజకీయ నాయకులు, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, ఇలా దేశంలో దాదాపు 300 మంది ఫోన్లను పెగాసస్‌తో హ్యాక్ చేసినట్లు అప్పట్లో 'ది వైర్' కథనం వెల్లడించింది. ఇది తీవ్ర వివాదం రేప డంతో పాటు పార్లమెంట్‌ను కూడా కుదిపేసిన విషయం విదితమే.

# భాషా పరిరక్షణ పేరిట విధ్వంసాన్ని ఉపేక్షించం

## కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికెశివకుమార్

**బెంగళూరు, డిసెంబర్ 28:** కన్నడ పరిరక్షణ పేరిట ఎవరైనా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడాన్ని ఉపేక్షించబోమని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ హెచ్చరించారు. రాష్ట్ర భాషను కాపాడేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వాణిజ్య, వ్యాపార సంస్థల నామఫలకాలపై కనీసం 60 శాతం కన్నడ ఉండేలా చూడాలంటూ స్థానికంగా తీసిన ర్యాలీలు ఉద్రిక్తతలకు దారితీసిన విషయం తెలిసిందే. మరోవైపు కర్ణాటక రక్షణ వేదిక అధ్యక్షుడు టిఎ నారాయణగౌడ సహా 29 మంది కార్యకర్తలను బెంగళూరులోని మెజిస్ట్రేట్ కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. కన్నడ కోసం పోరాడుతున్న వారికి మేం వ్యతిరేకం కాదు. వారిని గౌరవిస్తాం. అయితే విధ్వంసానికి పాల్పడితే ప్రభుత్వం కళ్లు మూసుకోదు. వారు నిరసన వ్యక్తం చేయవచ్చు. కానీ ఆస్తులకు నష్టం కలిగించడం ఆమోదయోగ్యం కాదు.



ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి పెట్టుబడిదారులు ఇక్కడికి వచ్చారు. ప్రజలు తమ జీవనోపాధి కోసం ఇక్కడ నివసిస్తున్నారు. ఈ పరిణామాలు వారిలో భయాందోళనలు కలిగించకూడదు. కన్నడ పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం. అధికారిక కార్యకలాపాలు రాష్ట్ర భాషలోనే ఉండాలని ముఖ్యమంత్రి కూడా మమ్మల్ని ఆదేశించారు. 60 శాతం కన్నడ విషయంలో ప్రభుత్వ ఆదేశాలు స్పష్టంగా ఉన్నాయి. దీన్ని ఉల్లంఘించినవారికి నోటీసులుజారీచేయడం వంటి మార్గాలు ఉన్నాయి అని మీడియాతో డికె అన్నారు. ఇదిలా ఉండగా నామఫలకాల విషయంలో టిఎ నారాయణగౌడ ఆధ్వర్యంలోని సమీపంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ క్రమంలోనే కొన్ని చోట్ల ఆంగ్లంలో ఉన్న నామఫలకాలను ఆందోళనకారులు రాళ్లు రువ్వి ధ్వంసం చేశారు. మరికొన్ని చోట్ల వాటిని బలవంతంగా తొలగించారు. పరిస్థితి అదుపు తప్పుతుండటంతో పోలీసులు లాఠీఛార్జి చేసి ఆందోళనకారులను నియంత్రించారు. ఆయా ఘటనలో దాదాపు 500 మందిని అదుపులోకి తీసుకున్నారు. యలహంకలో అరెస్టయిన నారాయణగౌడ తదితరులను గురువారం తెల్లవారుఝామున 5 గంటలకు మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించారు.

# మధ్యప్రదేశ్ ప్రైవేట్ బస్సులో మంటలు: 13 మంది మృతి



**భోపాల్, డిసెంబరు 28:** మధ్యప్రదేశ్‌లో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. బస్సు ట్రక్కు ఢీ కొని, ఓ ప్రైవేట్ బస్సులో తీవ్ర మంటలు చెలరేగాయి. దాంతో 13 మంది అగ్నికి ఆహుతయ్యారు. బుధవారం అర్ధరాత్రి సమయంలో మధ్యప్రదేశ్‌లోని గుణ పట్టణంలో ఈ ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. పోలీసులు ఇచ్చిన సమాచారం ప్రకారం, గుణ-ఆరోన్ రహదారిపై ఓ ప్రైవేట్ బస్సు ఎదురుగా వస్తున్న ట్రక్కును ఢీకొన్నది. దాంతో బస్సులో మంటలు చెలరేగాయి. ఈ మంటల్లో మొత్తం 13 మంది సజీవ దహనమయ్యారు. మరో 17 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అర్ధరాత్రి సమయంలో ఈ ఘోరం సంభవించినట్లు తెలుస్తోంది. బస్సు ట్రక్కును ఢీకొనడంతో ఈ దారుణం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఒక్కసారిగా చెలరేగిన మంటలతో బస్సులో నిద్రిస్తున్న 13 మంది ప్రయాణికులు నిద్రలోనే సజీవ దహనమయ్యారు. మరో 17 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన క్షతగాత్రులను పోలీసులు సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం జిల్లా ఆసుపత్రిలో 17 మంది చికితనస పొందుతున్నారని గుణ జిల్లా కలెక్టర్ తరుణ్ రాఠీ తెలిపారు. ఈ ప్రమాదంలో 13 మంది చనిపోయినట్లు ఆయన వివరించారు. ఈ ఘటనలో చనిపోయిన వారి వివరాలు, వారిని గుర్తించే పనిలో అధికార యంత్రాంగం పూర్తిగా నిమగ్నమైందని కలెక్టర్ తెలిపారు. మంటల్లో మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోయాయని, వాటిని గుర్తుపట్టేందుకు డిఎన్ఎ పరీక్ష నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. ప్రమాద స్థలం నుంచి మృతదేహాలను మార్చురీకి తరలించినట్లు చెప్పారు. ఈ ఘోర ప్రమాదానికి గల కారణాలపై విచారణ జరుగుతోందని ఆయన అన్నారు. అయితే ఈ ప్రమాదం సంభవించిన సమయంలో బస్సులో మొత్తం 34 మంది ప్రయాణికులు ఉన్నట్లు ఓ పోలీసు అధికారి వివరించారు. ఈ ప్రమాదంలో నలుగురు ప్రయాణికులు సురక్షితంగా బయటపడగా, మరో 13 మంది ప్రాణాలు విడిచారు. 17 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడినట్లు ఆయన తెలిపారు. ఈ ఫైర్ యాక్సిడెంట్‌పై మధ్యప్రదేశ్ సిఎం మోహన్ యాదవ్ స్పందించారు. మృతుల కుటుంబాల వారికి ఒక్కొక్కరికి రూ.4 లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు. అలాగే గాయపడిన వారికి రూ.50వేలు చొప్పున ఇచ్చి ఆదుకుంటామని తెలిపారు. ఈ ప్రమాదంపై ఇంకా విచారణ జరపాలని అధికారులను ఆదేశించారు.

# కరోనా కాలంలో కర్ణాటక బిజెపి ప్రభుత్వం వేలకోట్ల అవినీతి

## ఆధారాలు ఉంటే విచారణ కమిటీకి ఇవ్వాలి: సిద్దరామయ్య

**బెంగళూరు,డిసెంబర్ 28,ప్రభాతవార్త ప్రతినిధి :** కర్ణాటకలో కరోనా కాలంలో యద్యూరప్ప ప్రభుత్వం వేలకోట్లు ఖర్చుచేసి అక్రమాలకు పాల్పడిందని కేంద్రమాజీ మంత్రి ప్రస్తుతం విజయపుర ఎంఎల్ఎ బసవనగౌడ పాటిల్ యత్నాళ్ చేసిన ఆరోపణ లకు ఏమైనా ఆధారాలు ఉంటే వెంటనే విచారణ కమిషన్‌కు సమర్పించాలని సిఎం సిద్దరామయ్య కోరారు. ఆయన గురువారం బెంగళూరు కెపిసిసి కార్యాలయంలో జరిగిన కాంగ్రెస్‌పార్టీ సంస్థాపన దినోత్సవం సభలో మాట్లాడారు. 40వేలకోట్లు అక్రమాలు జరిగాయని యత్నాళ్ ఆరోపించారు. ఒక మాస్కు 45రూపాయల వెల ఉంటే 485రూపాయల లెక్కచూపారు. కరోనా రోగుల చికిత్స ఉచితం అంటూనే ఒక్కో రోగికి 8నుంచి 10లక్షల బిల్లు చూపారు. కరోనా బెడ్లుకు ఒక్కోదానికి 20వేల రూపాయల ధర చూపారు. మాపార్టీ వారైతేనేం వేరే వారైతే ఏం అక్రమాలు జరిగిన మాట వాస్తవం అంటూ యత్నాళ్ ఆరోపణలు చేశారు. ఈ సమాచారాన్ని ఎక్కడైనా ధైర్యంగా వెల్లడి చేస్తామని యత్నాళ్ చేసిన వ్యాఖ్యలపై సిఎం స్పందించి విచారణ కమిషన్‌కు అన్ని దాఖలాలు సమర్పించాలని కోరారు. కాగా యత్నాళ్ చేసిన ఆరోపణల పట్ల ఇవాళ నగరంలో సమావేశం అయిన బిజెపి రాష్ట్ర కోర్‌కమిటి అతడిపైన ఎలాంటి క్రమశిక్షణా చర్యలు తీసుకోకూడదని ఆరోపణల పట్ల కేంద్ర నాయకత్వానికి ఫిర్యాదు చేసి యత్నాళ్‌కు నచ్చజెప్పాలని కోర్‌కమిటి తీర్మానం చేసిందని మాజీ ఉపముఖ్యమంత్రి అశ్వత్థ్ నారాయణ మీడియాకు చెప్పారు. కన్నడ నామఫలకాలు పెట్టాలంటూ కర్ణాటక రక్షణా వేదిక బెంగళూరు ఎయిర్‌పోర్టు రోడ్డులో గొడవలు చేసి ప్రవేట్ ఆస్తులు ధ్వంసం చేయటం పట్ల సిఎం స్పందించారు. ఎవ్వరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని అన్నారు.

ప్రవేట్ ఆస్తులకు నష్టం కలిగిస్తే ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని హోంశాఖ మంత్రి డాక్టర్ జి.పరమేశ్వర చెప్పారు. ఎయిర్‌పోర్టు రోడ్డులో జరిగిన ప్రవేట్ ఆస్తుల ధ్వంసం పట్ల బెంగళూరు పోలీసులు రక్షణా వేదిక అధ్యక్షుడు నారాయణగౌడ తదితర 29 మంది పై పోలీసు కేసులు పెట్టారు. వీరిని 14రోజులపాటు జ్యూడిషియల్ కస్టడికి అప్పగించారు.

# నడిసముద్రంలో భారత నావికుడు అదృశ్యం!

**డెహ్రాడూన్, డిసెంబరు 28:** వాణిజ్యనౌకలో విధుల్లో ఉన్న ఒక నావికుడు అదృశ్యమయ్యారు. తుర్కియేలోని నౌకాశ్రయానికి వెళ్లే మార్గంలో నౌక నుంచి కనిపించకుండా పోయారు. దీనిపై నావికుడి కుటుంబం ఉత్తరాఖండ్ ప్రభుత్వాన్ని ఆశ్రయించింది. ఉత్తరాఖండ్‌కు చెందిన అంకిత్ సక్లానీ ముంబయి సంస్థ ఎల్విస్ షిప్ మేనేజ్‌మెంట్‌లో నావికుడిగా విధులు నిర్వర్తిస్తున్నారు. డిసెంబరు 1న ఆ సంస్థలో చేరినట్టు అతడి భార్య పింకీ మీడియాకు వెల్లడించారు. డిసెంబరు 18 నుంచి తన భర్త గురించి ఎలాంటి వివరాలు తెలియడం లేదన్నారు. 'నా భర్తకు నావికుడిగా 15 యేళ్ల అనుభం ఉంది. ఎల్విస్ సంస్థకు చెందిన నౌకలో ఈ నెల 18 నాటికి అతడు తుర్కియేలోని నౌకాశ్రయానికి చేరుకోవాలి. దానికంటే ముందు నుంచే నా భర్త నుంచి అనూహ్యమైన సందేశాలు రావడం మొదలైంది. కొత్త ఉద్యోగంలో చేరిన 10 రోజులు అంతా బాగానే ఉంది. ఆ తర్వాత నుంచి తాను కలత చెందానని, తాను తిరిగి రావాలనుకుంటున్నానని సమాచారం వచ్చింది. తనకు ఏదైనా జరిగితే సంస్థదే బాధ్యత అంటూ ఈ నెల 11న మరో సందేశం వచ్చింది. దాంతో నేను ముంబయికి చెందిన సంస్థను సంప్రదించాను. ప్రస్తుతం నౌక తుర్కియేకు వెళ్లే మార్గంలో ఉందని, ఈ నెల 18న అది అక్కడికి చేరిన తర్వాత అతడిని సంప్రదించడం వీలవుతుందని తెలిపింది. తుర్కియే చేరుకోవడానికి ముందే నా భర్త నౌక నుంచి సముద్రంలోకి దూకేశాడదని ఈ నెల 18న సంస్థ నుంచి నాకు కాల్ వచ్చింది' అని ఆమె మీడియా ఎదుట ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై నావికుడి కుటుంబం అనుమానాలు వ్యక్తం చేస్తోంది. ఇంతకుముందు అతడి కోసం సముద్రంలో గాలిస్తున్నట్లు చెప్పిన సంస్థ ఇప్పుడు తమకు ఎలాంటి సమాధానం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ ఘటనపై సక్లానీ కుటుంబ సభ్యులు ఉత్తరాఖండ్ ప్రభుత్వాన్ని ఆశ్రయించారు. దీనిపై వారు తుర్కియే ఎంబసీకి కూడా లేఖ రాశారు.

# నా స్నేహితుడు మోడీకి విజయం దక్కాలి: లోక్‌సభ ఎన్నికల వేళ పుతిన్



**మాస్కో, డిసెంబరు 28:** ప్రధాని నరేంద్రమోడీ రష్యాలో పర్యటించాలని కోరుకుంటున్నట్లు ఆ దే అధ్యక్షుడు పుతిన్ అన్నారు. ఆయన్ను కలుసుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని చెప్పారు. వచ్చే యేడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తన స్నేహితుడి (మోడీ) విజయాన్ని ఆకాంక్షించారు. భౌగోళిక రాజకీయ పరిస్థితుల సంగతి ఎలా ఉన్నా, మాస్కో-ఢిల్లీ మధ్య సంప్రదాయ స్నేహపూర్వక సంబంధాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. భారత విదేశాంగ మంత్రి ఎస్ జై శంకర్‌తో జరిగిన సమావేశంలో పుతిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'వచ్చే యేడాది సార్వత్రిక ఎన్నికలు ఉన్నందున భారత్‌లో రాజకీయంగా బిజీ వాతావరణం ఉంటుంది. నేను నా స్నేహితుడి విజయాన్ని ఆకాంక్షిస్తున్నాను. ఆయన రష్యాలో పర్యటించాలని కోరుకుంటున్నా. నా ఆహ్వానాన్ని ఆయనకు అందించండి' అని జై శంకర్‌కు పుతిన్ వెల్లడించారు. ఆయన రష్యా వస్తే, వర్తమాన అంశాలు, రెండు దేశాల సంబంధాల బలోపేతం గురించి మాట్లాడుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్ అంశం ప్రస్తావనకు వచ్చింది. ఉక్రెయిన్ పరిణామాలపై తాను మోడీతో మాట్లాడానని చెప్పారు. ఈ సమస్యకు శాంతియుత పరిష్కారం దిశగా భారత ప్రధాని తన వంతు ప్రయత్నాలు చేస్తారని తనకు తెలుసన్నారు. పుతిన్, రష్యా విదేశాంగ మంత్రి సెరన్గీ లావ్రోవ్‌తో భేటీ అయిన దృశ్యాలను జై శంకర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఐదు రోజుల పర్యటనలో భాగంగా ఆయన రష్యా వెళ్లిన సంగతి విదితమే.

రషా-ఉక్రెయిన్ యుద్ధం మొదలై దాదాపు రెండు సంవత్సరాలు కావొస్తోంది. ఇది యుద్ధాల యుగం కాదని, రెండు దేశాల మధ్య ఉన్న విభేదాలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని భారత్ కోరుకుంటోంది. ఇదే విషయాన్ని అంతర్జాతీయ వేదికలపై స్పష్టం చేస్తోంది. ఐక్యరాజ్యసమితిలో ఉక్రెయిన్ అనుకూల తీర్మానాల విషయంలో పశ్చిమ దేశాల ఒత్తిడి తట్టుకొని స్వతంత్ర వైఖరిని భారత్ ప్రదర్శించిన విషయం విదితమే.



# మెరుగుపడని ఢిల్లీ వాతావరణం

## 134 విమాన సర్వీసుల్లో జాప్యం

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** ఢిల్లీలో పొగ మంచు తీవ్రత ఏమాత్రం తగ్గలేదు. గురువారం ఉదయం ఇక్కడ విజిబిలిటీ 0 మీటర్లకు పడిపోయింది. దాదాపు 134 విమాన సర్వీసుల్లో జాప్యం నెలకొంది. ఢిల్లీకి రాకపోకలు సాగించే జాతీయ, అంతర్జాతీయ విమానాలు వీటిల్లో ఉన్నాయి. మరోవైపు రైళ్ల రాకపోకలపై కూడా వాతావరణం ప్రతికూల ప్రభావం చూపుతోంది. సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్, ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ సహా 22 రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. పాలం విమానాశ్రయంలో 25 మీటర్లు, సఫ్దార్‌గంజ్‌లో 50 మీటర్ల దూరం మాత్రమే కనిపిస్తోంది. గురువారం ఢిల్లీ నగరంలో ఉష్ణోగ్రత కొన్ని చోట్ల 6 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయింది. ఉదయం 5.30 గంటల సమయంలో పొరుగున ఉన్న ఉత్తర ప్రదేశ్, హర్యానా, వాయువ్య రాజస్థాన్‌లో విజిబిలిటీ 25 మీటర్లు మాత్రమే. ఢిల్లీ, పంజాబ్, హర్యానా, ఛండీగఢ్‌లలో 31వ తేదీ వరకు పొగమంచు అతితీవ్రంగా ఉండొచ్చని వాతావరణ శాఖ పేర్కొంది. నగరవాసులకు డిసెంబర్ 31 తర్వాత కొంత ఉపశమనం లభించవచ్చని పేర్కొంది.

# రామాలయ ప్రారంభోత్సవానికి నన్ను ఆహ్వానించలేదు: శరద్ పవార్

**ముంబై, డిసెంబరు 28:** అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవానికి నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శరద్ పవార్ దూరం కానున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ విషయంపై ఆయన స్పష్టతనిచ్చారు. ప్రారంభోత్సవానికి తనకు కేంద్రం నుంచి ఆహ్వానం అందలేదని చెప్పారు. ఈ మేరకు మీడియా సమావేశంలో ఆయన వెల్లడించారు. వచ్చే యేడాది జనవరి 22న అయోధ్యలో పవిత్ర ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం జరగనుంది. ఈ ప్రారంభోత్సవానికి కేంద్రమంత్రులు, అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రతిపక్ష నేతలు సహా ప్రముఖులకు కేంద్రం ఆహ్వానంపంపింది. ఈ నేపథ్యంలో రామాలయ ప్రారంభోత్సవానికి మీరు వెళుతున్నారా? అని విలేకరులు అడిగిన ప్రశ్నకు తనకు ఆహ్వానం అందలేదని సమాధానమిచ్చారు.

# గిటార్ వాయించిన మేఘాలయ సిఎం

**షిల్లాంగ్, డిసెంబర్ 28:** నిత్యం ప్రజా సమస్యలతో క్షణం తీరిక లేకుండా ఉండే మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా కాస్త విరామం తీసుకున్నారు. ఓ సంగీత కచేరీలో పాల్గొన్న సిఎం గిటార్‌ను వాయిస్తూ అతిథులను ఆకట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. సిఎం సంగ్మాకు సంగీతం అంటే ఎంతో ఇష్టం. ఓ వేదికపై ఐరన్ మైడెన్ పాటకు ఆయన ఎలక్ట్రిక్ గిటార్‌ను వాయించి తన ప్రతిభను ప్రదర్శించారు. ఇందుకు సంబంధించిన వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. గతంలో ఆయన ఎన్నో సందర్భాల్లో గిటార్ వాయించారు. వాటికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరలయ్యాయి. సంగీతం తనకు ఎనలేని సంతోషాన్ని, ఉత్సాహాన్ని ఇస్తుందని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా లోక్‌సభ మాజీ స్పీకర్, మేఘాలయ మాజీ సిఎం పిఏ సంగ్మా తనయుడైన కాన్రాడ్‌కు రాజకీయ చాణక్యుడనే పేరుంది. కొన్ని నెలల క్రితం రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి రెండోసారి సిఎం పీఠమెక్కారు.



# ఐసిస్ సానుభూతిపరులపై ఎన్ఐఎ ఛార్జిషీట్

**ముంబయి, డిసెంబరు 28:** దేశంలో ఉగ్రవాద కార్యకలాపాలను ప్రోత్సహిస్తున్నారన్న అభియోగాలపై అరెస్టు చేసిన ఆరుగురు వ్యక్తులపై ఎన్ఐఎ ఛార్జిషీటు దాఖలుచేసింది. ఐసిస్‌కు అనుబంధంగా వీరంతా దేశంలో అశాంతిని రెచ్చగొట్టేందకు కుట్రలుచేస్తున్నట్లు ఎన్ఐఎ అభియోగాలు నమోదు చేసింది. మహారాష్ట్రలో గత జులైలో నిర్వహించిన దాడుల్లోనే వీరిని అరెస్టుచేసారు. 400 పేజీల ఛార్జిషీట్‌ను ప్రత్యేక ఎన్ఐఎ కేసుల కోర్టులో దాఖలుచేసారు. ఎన్ఐఎ కోర్టు న్యాయమూర్తి ఎకె లహోటి ఎదుట దాఖలు చేసిన పత్రంలో మొత్తం 16 మంది సాక్షుల వివరాలను కూడా నమోదు చేసారు. ఎన్ఐఎ ప్రకారం ఈ ఆరుగురికి ఇస్లామిక్ స్టేట్‌తో సంబందాలున్నాయని, యువతను ఉగ్రవాదంవైపు రెచ్చగొడుతున్నట్లు అభియోగాలు నమోదుచేసింది. అంతేకాకుండా యాంటీ ఇండియా అజెండాతో భారత్‌లో ముమ్మరంగా ప్రచారం చేస్తుందని ఎన్ఐఎ ఆరోపించింది. అందుకు సంబంధించిన పలు డాక్యుమెంట్లను స్వాధీనంచేసుకున్నామన్నారు.

## విశాఖ కార్యాలయాల తరలింపుపై లంచ్‌మోషన్ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

**విజయవాడ,డిసెంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖకు సీఎంవోతో సహా పలు ప్రభుత్వ మజిలీకార్యాలయాలపై తరలింపునకు సంబంధించి ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను రాష్ట్ర హైకోర్టు తిరస్కరించింది. ఈ అంశంపై వచ్చే మంగళవారానికి విచారణ జరుపుతామని హైకోర్టు తెలిపింది. సీఎం క్యాంపు కార్యాలయం ముసుగులో ప్రభుత్వ కార్యాలయాలను అమరావతి నుంచి విశాఖకు తరలిస్తున్నారని రాజధాని రైతులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసారు. ఈ పిటిషన్లను త్రిసభ్య ధర్మాసనం ముందుకు పంపుతూ ఇటీవల హైకోర్టు సింగిల్ జడ్జి ఆదేశాలిచ్చారు. త్రిసభ్య ధర్మాసనం తగిన ఉత్తర్వులు ఇచ్చేంత వరకు కార్యాలయాల తరలింపునకు చర్యలు తీసుకోబోమని ప్రభుత్వం హైకోర్టులో అఫిడవిట్ దాఖు చేసింది. ఈ క్రమంలో కార్యాలయాల తరలింపు అత్యవసరంశంగా గుర్తించి విచారణ చేపట్టాలని ప్రభుత్వం గురువారం లంచ్‌మోషన్ పిటిషన్‌ను వేసింది., ఈ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది. అత్యవసరంగా ఇది విచారించాల్సిన విషయం కాదని, వచ్చే మంగళవారం పిటిషన్‌పై విచారణ జరుపుతామని తెలిపింది. ముఖ్యమంత్రి జగన్‌తో సహా పలువురు ప్రభుత్వ అధికారులు విశాఖలో మజిలి చేసి అక్కడ ప్రభుత్వ కార్యకలపాలు నిర్వహిస్తారనే కథనాలు ప్రచారంలో ఉన్నాయి. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రాంతీయంగా మజిలీ పరిపాలనా వ్యవస్థ ఉండాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. అయితే ప్రభుత్వం తాత్కాలిక క్యాంపు ద్వారా పాలన నిర్వహణ పేరిట క్రమంగా విశాఖకు రాజధానిని తరలించే ప్రయత్నం చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో వారు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ స్వీకరించిన సింగిల్ బెంచి కోర్టు కేసును త్రిసభ్య ధర్మాసనానికి బదిలీ చేసింది. ఈ కోర్టులో విచారణను సత్వరం చేపట్టాలని ప్రభుత్వం లంచ్‌మోషన్ పిటిషన్ వేసింది. ఈ పిటిషన్ హైకోర్టు అనుమతించలేదు.

## అన్నమయ్య ప్రాజెక్టు బాధితుల వివరాలివ్వండి రాష్ట్ర హైకోర్టు ఆదేశం

**విజయవాడ,డిసెంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** కడప జిల్లాలోని అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయిన కారణంగా నష్టపోయిన బాధితుల్లో ఇప్పటికీ పరిహారం అందనివారు ఎంత మంది ఉన్నారో క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలను తమ ముందు ఉంచాలని పిటిషనర్‌ను హైకోర్టు ఆదేశించింది. ఇప్పటి వరకు సాయం అందని బాధితులను గుర్తించేందుకు ఎలాంటి విధానాన్ని అనుసరించాలో తెలియజేస్తూ అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ ఆర్ రఘునందనరావుతో కూడిన ధర్మాసనం బుధవారం ఆదేశాలిచ్చింది. కడప జిల్లాలోని అన్నమయ్య ప్రాజెక్టు వరదల్లో కొట్టుకుపోవడంలో అధికారుల వైఫల్యం ఉందని, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు బాధితులకు పరిహారం చెల్లించేలా ఆదేశాలివ్వాలని కోరుతూ బీజేపీ నేత ఎన్ రమేశ్ నాయుడు హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యం బుధవారం విచారణకురాగా పిటిషనర్ తరపు న్యాయవాది ఆర్ గోపాలకృష్ణ వాదనలు వినిపించారు. మానవ తప్పిదం వల్లే ప్రాజెక్టు వరదల్లో కొట్టుకుపోయిందన్నారు. బాధితుల్లో కొందరికి అరకొర పరిహారం అందజేశారని, కొన్ని గ్రామాల ప్రజలకు ఇప్పటికీ పరిహారం ఇవ్వలేదని చెప్పారు. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది సి సుమన్ స్పందిస్తూ. బాధితులకు ఇప్పటికే పరిహారం అందజేసినట్టు తెలిపారు. విచారణను సంక్రాంతి సెలవుల తర్వాతకు వాయిదా వేసింది.

## జనవరి 1న ఎక్స్-రే పొలారి మీటర్ ఉపగ్రహ ప్రయోగం



### - పిఎస్ఎల్వి సి-58 రాకెట్ ద్వారా ఎక్స్‌పో శాట్
### -30న ఎంఆర్ఆర్ సమావేశం
### - 31 నుంచి కౌంట్‌డౌన్

**శ్రీహరికోట (తడ), డిసెంబర్ 28 ప్రభాతవార్త** అంతరిక్ష ప్రయోగాలలో 2024 ఒక ప్రతిష్టాత్మక ఉపగ్రహ ప్రయోగంతో ప్రారంభం కానుంది. జనవరి 1న శ్రీహరికోటలోని సతీష్‌థవన్ స్పేస్ సెంటర్ నుంచి ఎక్స్‌పో శాట్‌గా వ్యవహరిస్తున్న ఎక్స్-రే పొలారి మీటర్ ఉపగ్రహ ప్రయోగం చేపడుతున్నారు. ఇక్కడి మొదటి ప్రయోగ వేదిక వద్ద రాకెట్ ప్రయోగానికి సంబంధించి తుది ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 30న మిషన్ రెడీనెస్ రివ్యూ సమావేశం జరుపుతారు. 31న ఉదయం 9.30 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభిస్తారు. ఆ తర్వాత 24 గంటలకు అంటే జనవరి 1న ఉదయం 9.30 గంటలకు పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సి-58 ద్వారా ఈ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోని నిర్దేశిత కక్ష్యకు చేర్చనున్నారు. పిఎస్ఎల్వి సి-58 రాకెట్‌లోని నాలుగు దశలను ఇప్పటికే అనుసంధానం చేసి శీర్ష భాగంలో ఉపగ్రహాన్ని అమర్చి ఉన్నారు. ఈ ఉపగ్రహం ఖగోళ అధ్యయనానికి ఉపయోగపడుతుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఇందులో పోలిక్స్ అనే కేవీ శక్తి బ్యాండ్‌లో ఖగోళ పరిశీలనల కోసం ఒక ఎక్స్-రే పోలారింగ్ మీటర్ పెలోడ్‌ను ప్రయోగిస్తున్నారు. ఇది యుఆర్‌రావు శాటిలైట్ సెంటర్ సహకారంతో బెంగళూరుకు చెందిన రామం రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ వారు అభివృద్ధి చేశారు. ఈ పరికరం కొలి మీటర్ స్కాటరల్ మరియు స్కాటరల్ చుట్టూ ఉన్న నాలుగు ఎక్స్-రే ప్రపోర్షనల్ కౌంటర్ డిటెక్టర్లతో రూపొందించారు. ఎక్స్ ఎస్‌పెట్ అనేది మరో పరికరం. ఇది ఎక్స్-రే స్పెక్ట్ ట్రాస్ కాపీ మరియు టైమింగ్ పేలోడ్ ఆన్‌బోర్డు ఎక్స్‌పో శాట్ మృదువైన ఎక్స్ కిరణాలలో వేగవంతమైన సమయాన్ని మరియు మంచి స్పెక్ట్రోస్కోపిక్ రిజల్యూషన్‌ను ఇది అందిస్తుంది. ఎక్స్‌రే ధ్రువణాన్ని కొలవడానికి పోలిక్స్ ద్వారా అవసరమైన దీర్ఘకాల పరిశీలనల ప్రయోజనాన్ని పొందడం ఎక్స్ ఎక్స్‌పెట్ వల్ల స్పెక్టరల్ స్థితి మార్పులు, వాటి లైన్ ఫ్లక్స్ ప్రొఫైల్ మార్పులు, సాఫ్ట్ ఎక్స్‌రే యొక్క ఏకకాల దీర్ఘకాలిక తాత్కాలిక పర్యవేక్షణను సుదీర్ఘకాలం పర్యవేక్షిస్తుంది. మొత్తం ఐదు సంవత్సరాల పాటు అంతరిక్షం నుంచి భూమికి ఖగోళ అధ్యయనాల కోసం ఉపయోగపడుతున్న ఈ కీలక ఉపగ్రహ ప్రయోగం విజయవంతం కావాలని, తద్వారా నూతన సంవత్సరానికి తొలి విజయం అందుకోవాలని శాస్త్రవేత్తలు శ్రమిస్తున్నారు.

# ఇచ్చిన హామీలు 730, అమలు చేసింది 109 మాత్రమే

### జగన్ మోసాలను ప్రతిఇంటికీ, ప్రతి వ్యక్తికి తెలియజేస్తాం
### త్వరలోనే పార్లమెంట్ సీట్ల వారీగా భారీ బహిరంగ సభలు
### 'నవరత్నాలు నవమోసాలయ్యాయి' ఆవిష్కరణలో అచ్చెన్నాయుడు



గురువారం టిడిపి జాతీయ కార్యాలయంలో నవరత్నాలు నవమోసాలయ్యాయి పుస్తకాన్ని ఆవిష్కరించిన అచ్చెన్నాయుడు, పార్టీ నేతలు

**అమరావతి, డిసెంబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** పచ్చి అబద్ధాలకోరు జగన్‌రెడ్డి ప్రజలకిచ్చిన హామీలు 730 అని, అయితే అమలుచేసింది ఏవలం 109 మాత్రమే .అంటే 15 శాతం మాత్రమే, 99.5శాతం హామీలు అమలు చేశానని చెప్పుకోవటం పచ్చి అబద్ధాలు, నిలువెత్తు మోసాలకు ప్రతిరూపమైన జగన్‌రెడ్డికే చెల్లిందని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. గురువారం టిడిపి జాతీయ కార్యాలయంలో జరిగిన సమావేశంలో 'నవరత్నాలు+మేనిఫోస్టో+ జగన్‌రెడ్డి పాదయాత్ర హామీల అమలులో 85శాతం ఫెయిల్ (నవరత్నాలు నవమోసాలయ్యాయి) ' పుస్తకాన్ని అచ్చెన్నాయుడు ఆవిష్కరించారు.. జగన్ ఎంత అబద్ధాలకోరో ప్రజలకు తెలియటానికి ఈ పుస్తకాన్ని తీసుకొచ్చామన్నారు. అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, జగన్‌మెసాలను ప్రతి ఇంటికీ , ప్రతివ్యక్తికి తెలియజేస్తామన్నారు. త్వరలోనే పార్లమెంట్ల వారీగా భారీ బహిరంగసభలు నిర్వహించి, జగన్ వంచనను ప్రజలకు అర్థమయ్యేలా వివరిస్తామన్నారు.. పచ్చిఅబద్ధాలు, మోసాలకు నిలువెత్తు ప్రతిరూపం సిఎం జగన్ అని ప్రజలకు తెలియాలన్నారు.. పాదయాత్రలోగానీ, ఎన్నికల సమయంలో గానీ, వివిధ సందర్భాల్లో ఆయన ప్రజలకు ఇచ్చిన మొత్తం హామీలు 730 ఉన్నాయన్నారు.. అధికారంలోకి వచ్చాక నెరవేర్చింది కేవలం 109 మాత్రమే అన్నారు.. 85 శాతం హామీలు విస్మరించి ప్రజలను వంచించటంమే జగన్‌రెడ్డి నీతి, నిజాయితీ, నిబద్ధతా? అని ప్రశినంచారు. తన మేనిఫెస్టో బైబిల్‌తో సమానని చెప్పుకునే ఆయన మేనిఫెస్టోలోని అంశాలు ఎందుకు అమలు చేయలేదో ప్రజలకు సమాధానం చెప్పాల్సిందే అన్నారు.

మాటమీద నిలబడకుంటే పదవికి రాజీనామా చేయాలని గతంలోప్రగల్బాలు పలికిన జగన్ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయనందుకు లెంపలేసుకుని, తప్పు ఒప్పుకుని తక్షణమే తన సిఎం పదవికి రాజీనామా చేయాలన్నారు. ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో చూస్తే 2014-19 మధ్య చంద్రబాబు అమలు చేసిన 99శాతం హామీలు, టిడిపి మేనిఫోస్టో జగన్‌రెడ్డికి, వైకాపా నేతలకు అద్దంలా కన్పిస్తుందన్నారు. జగన్ ప్రజలకు ఇచ్చిన మొత్తం హామీలు730 అని, ఆ హామీలన్నీ ఎపుడు ఎక్కడ ఏ సందర్భంలో ఇచ్చారనే పూర్తి వివరాలను కూడా 150 పేజీల ఈ పుస్తకంలో తెలియజేశామన్నారు. అలాగే జగన్ ప్రజల ముందు చేతులూపుతూ చెప్పినమాటల్ని కూడ దృశ్యరూపంలో (వీడియోలు) ప్రజల ముందు ఉంచుతున్నామని తెలిపారు. అధికారం చేపట్టిన ఈ 4ఏళ్ల 8 నెలల్లో జగన్ ఎన్ని హామీలు నెరవేర్చారో, ప్రజలకు నిజం చెప్పాలన్నారు. 2014-19 మధ్య టిడిపి ప్రభుత్వం రూ.7లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెడితే, దానిలో రూ.3లక్షల కోట్లను కేవలం సంక్షేమానికి ఖర్చుపెట్టిందన్నారు.. ప్రతిపైసా ఎక్కడ ఎవరికి ఖర్చుపెట్టామనే వివరాలను కూడ తాము ఈ పుస్తకంలో పొందుపరిచామన్నారు. జగన్‌రెడినడ అధికారంలోకి వచ్చాక రూ.10లక్షల కోట్ల అప్పులు చేశారని, నాలుగేళ్లలో పేదల రక్తం పీల్చి దాదాపు రూ.2లక్షల కోట్లు వివిధ రూపాల్లో వసూలు చేశారన్నారు. మొత్తంగా రూ.12 లక్షల కోట్లలో బటన్ నొక్కుడు ద్వారా జగన్‌రరెడ్డి ప్రజలకు అందించిన సొమ్ము కేవలం రూ.2.40లక్షల కోట్ల అని అన్నారు. మరి మిగిలిన సొమ్ము ఎటుపోయిందని సిఎంను ప్రశ్నిస్తున్నామని అన్నారు. తన పాలనలో జగన్‌రెడినడ ఒక్క సాగునీటి ప్రాజెక్టు నిర్మించి, ఒక్కఎకరాకు నీరిచ్చారా? అని అచ్చెన్నాయుడు నిలదీశారు. టిడిపి ప్రభుత్వం పేదల కోసం అమలు చేసిన 120కిపైగా పథకాలను రద్దుచేశారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి సబ్‌ప్లాన్ నిధులను దారిమళ్లించి అయా వర్గాలను వంచించారని ఆరోపించారు. మద్యాన్ని నిషేధించాకే వచ్చేఎన్నికల్లో ఓట్లు అడుగుతానని చెప్పారని, కల్తీమద్యం ఏరులైపారిస్తూ మద్యం అమ్మకాల ఆదాయం తాకట్టుపెట్ట రూ.25వేల కోట్లు అప్పుతెచ్చారన్నారు. 4ఏళ్ల 8 నెలల పాలనలో జగన్‌రెడ్డి తన మాటలు, చేష్టలతో ప్రజల్ని, మొత్తంగా రాష్ట్రాన్ని నిలువునా ముంచేశాడని, తాము విడుదల చేసిన పుస్తకంలోని ప్రతి అక్షరం వాస్తవమే అని అన్నారు.



## టిటిడిని జగన్ దేవస్థానంగా మార్చుతారా?

### ఉద్యోగులకు ఇంటిపట్టాల పంపిణీలో జగన్ ఫోటోతో టిడిపి నిరసన

**తిరుపతి,డిసెంబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన తిరుమలతిరుపతిదేవస్థానం ప్రతిష్ట దెబ్బతీసేలా టిటిడి ఉద్యోగుల కష్టంతో వారికి పంపిణీ చేసిన ఇంటిపట్టాలపై ఓ వైపు వేంకటేశ్వరస్వామి ఫోటో మరోపక్క సిఎం జగన్ ఫోటో ముద్రించడం మంచిదికాదని తెలుగుదేశం నాయకులు మండిపడ్డారు. ఈ సంఘటనపై టిటిడి ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి వెంటనే పదవికి రాజీనామా చేయాలని తెలుగుదేశం నాయకులు ఆలిపిరి గరుడ విగ్రహం వద్ద గోవిందనామాలతో నిరసన తెలిపారు. వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించడం, టిటిడి ఛైర్మన్ తీరుపై నిరసన చేపట్టిన టిడిపి నాయకులను అలిపిరి పోలీసులు బలవంతంగా అరెస్టుచేసి తరలించారు. టిటిడిలో ఏళ్ళతరబడి పనిచేస్తున్న ఉద్యోగులు వారి కష్టార్జితంతో కూడగట్టుకున్న డబ్బు చెల్లింపుతో ఉద్యోగులకు టిటిడి బోర్డు ఇళ్ళపట్టాలు పంపిణీ చేసేందుకు గురువారం తేదీ ఖరారుచేసింది. అయితే పట్టాపై సిఎం జగన్ ఫోటో పెట్టడాన్ని టిడిపి ,తెలుగుయువత నాయకులు రవినాయుడు, ఆర్‌సి మునికృష్ణ, వట్టికుంట చిన్నబాబు, దంపూరి భాస్కర్‌యాదవ్, సింగంశెట్టి సుబ్బరామయ్య, కంకణాల రజినీకాంత్‌నాయుడు, మన్నెం శ్రీనివాసులు, మహేశ్‌యాదవ్, వెంకీరాయల్, కరాటే చంద్ర, పవన్, వెంకటరత్నం తదితరులు గోవింద నామాలతో అలిపిరి గరుడ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో తిరుమల పవిత్రతను సిఎం జగన్మోహన్‌రెడ్డి రోజురోజుకూ దిగజార్చుతున్నారని, టిటిడి ఉద్యోగులు వాళ్ళ సొంత డబ్బుతో ఇంటి స్థలాలు కొనుగోలుచేసి, పట్టాలు పంపిణీలో దిష్టిబొమ్మలా జగన్ ఫోటోపెట్టడం ఏంటని విమర్శించారు. సాక్షాత్తు దేవదేవుడితో సమానంగా జగన్ ఫోటో పెట్టడాన్ని శ్రీవారి భక్తులుగా వ్యతిరేకిస్తున్నామన్నారు. టిటిడి ఉద్యోగులు కూడా దీనిపై మాట్లాడే పరిస్థితిలో లేరని, ప్రశ్నిస్తే ఉద్యోగాలు పోతాయనే భయంతో జగన్ ఫోటో పెట్టడంపై విస్మయం చెందుతున్నారన్నారు. టిటిడి నిధులు దుర్వినియోగం అవుతున్నాయని, ఇష్టానుసారంగా స్వామివారి నిధులను వినియోగించుకుంటున్నారన్నారు.

## వికసిత్ భారత్ సంకల్ప్‌యాత్ర కార్యక్రమాలకు శ్రీకారం



వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, మేయర్ హరివెంకటకుమారి

**విశాఖపట్నం, డిసెంబర్ 28, ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి తెలిపేందుకే కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని కి శ్రీకారం చుట్టిందని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి తెలిపారు గురువారం ఆమె రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ తో కలిసి బీచ్ రోడ్డులో ని ఏయూ కన్వినేషన్ హాల్ నందు ఏర్పాటు చేసిన వ్యక్తి భారత సంకల్పయాత్ర కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా నగర మేయర్ గోలగాని హరివెంకటకుమారి మాట్లాడుతూ కేంద్రం అందించే ప్రతి సంక్షేమ పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి చేరాలను ఉద్దేశ్యముతో ప్రధానమంత్రి నరేంద్రమోడీ వికసిత్ భారత్ సంకల్పయాత్ర అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. దీని ద్వారా అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలను పొందేందుకు వీలుంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలియపరచడమే వికషిత్ భారత సంక ్పలయాత్ర ముఖ్య ఉద్దేశం అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అందించే వివిధ పథకాలు లబ్ధి పొంది ఉపాధి వారు ఈసందర్భంగా తమ అనుభవాలను గవర్నర్కు వివరించారు. తదుపరి వివిధ క్రీడలలో నేషనల్ స్థాయిలో మెడల్స్ సాధించిన విశాఖను చెందిన వారిని గవర్నర్ సన్మానించారు. ఈకార్యక్రమంలో భారత్ ప్రభుత్వం అందించే వివిధ క్రీడలలో నేషనల్ స్థాయిలో మెడల్స్ సాధించిన విశాఖకు చెందిన వారిని గవర్నర్ సన్మానించారు

# తిరుపతి సమాచారం

## తిరుమలలో తమిళనాడు గవర్నర్ రవి

### - నేటి ఉదయం శ్రీవారి దర్శనం



**తిరుమల,డిసెంబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ వేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ తమిళనాడు రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి గురువారం సాయంత్రం తిరుమలకు చేరుకున్నారు. పద్మావతివిశ్రాంతి గృహం వద్ద ఆయనకు టిటిడి రిసెప్షన్ విభాగం డిప్యూటీ ఇఒ (ఆర్1)పి, హరీంద్రనాథ్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. శుక్రవారం ఉదయంవిఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకోనున్నారు.

## తెలుగుప్రజలు సంతోషంగా ఉండాలి

### - ఐఎఎస్ అధికారి యువరాజు



**తిరుమల,డిసెంబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు తెలుగుప్రజలపై మెండుగా ఉండాలని ఆకాంక్షించినట్లు మాజీ టిటిడి జెఇఒ,ఐఎఎస్ అధికారి యువరాజు తెలిపారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన కుటుంబసభ్యులతో కలసి తిరుమలకు చేరుకుని శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. ˊరంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## విజయకాంత్ మృతి బాధాకరం: బాలకృష్ణ

**అమరావతి, డిసెంబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** తమిళ సినీ హీరో, డిఎండికె అధినేత విజయ్‌కాంత్ మృతి బాధాకరమని ప్రముఖహీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. కొన్నాళ్లుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న విజయ్‌కాంత్ అకాల మరణం ఒక్క కోలీవుడ్‌కే కాదు యావత్ భారతీయ సినీ పరిశ్రకు తీరలనిలోటని తెలిపారు. ఇనిక్కుం ఇలామై సినిమాతో కెరీర్ ప్రారంభించిన విజయ్‌కాంతన 100కుపైగా చిత్రాల్లో హీరోగా నటించి అభిమానులను అలరించారని తెలిపారు. ఒక్క తమిళంలోనే కాకుండా ఇతర భాషల్లోనూ నటించారని, ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యతో రాజకీయాల్లోకి వచ్చిన తనదైన ముద్ర వేశారని పేర్కొన్నారు.

మిత్రుడు విజయ్‌కాంత్ ఆత్మకుశాంతి చేకూరాలని ఆ భగవంతుడ్ని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని బాలకృష్ణ ప్రకటన చేశారు.

## తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే రైళ్లు రద్దు - మరికొన్ని దారి మళ్లింపు


**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 28 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో జరుగుతున్న మూడవ రైలు మార్గానికి సంబంధించిన సాంకేతిక పనుల కారణంగా రైళ్ల రాకపోకల నిర్వహణకు అంతరాయం ఏర్పడింది. సికింద్రాబాద్ రైల్వే డివిజన్ ఖాజీపేట-బల్హార్షా సెక్షన్‌లోని హసన్ పర్తి రోడ్-ఉప్పల్ స్టేషన్ మ ధ్య యుద్ధ ప్రాతిపదికన మూడవ రైలు మార్గం ప్రీ-నాన్ ఇంటర్లాకింగ్/నాన్ ఇంటర్లాకింగ్ పనులు జరుగుతున్నందున ఈ నెల 30, జనవరి 06 తేదీల్లో గోరఖ్‌పూర్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 12591 ఎక్స్‌ప్రెస్‌ను బయల్దేరే గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌ను రద్దు చేశారు. అలాగే జనవరి 01, 08 తేదీల్లో యశ్వంతపూర్ నుంచి గోరఖ్‌పూర్ బయల్దేరే నెంబర్ 12592 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 31, జనవరి 07 తేదీల్లో కోయంబత్తూరు నుంచి హజరత్ నిజాముద్దీన్‌కు బయల్దేరే నెంబర్ 12647 కొంగు ఎక్స్‌ప్రెస్‌ను, జనవరి 03, 10 తేదీల్లో హజరత్ నిజాముద్దీన్ నుంచి కోయంబత్తూరుకు బయల్దేరే నెంబర్ 12648 కొంగు ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను, జనవరి 04, 11 తేదీల్లో పాట్నా నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 22353 ఎక్స్‌ప్రెస్‌ను జనవరి 07, 14 తేదీల్లో బెంగుళూరు నుంచి పాట్నాకు బయల్దేరే నెంబర్ 22354 ఎక్స్‌ప్రెస్‌ను, జనవరి 01, 08 తేదీల్లో గోరఖ్‌పూర్ నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరే నెంబర్ 22533 ఎక్స్‌ప్రెస్‌ను, జనవరి 03, 10 తేదీల్లో యశ్వంతపూర్ నుంచి గోరఖ్‌పూర్‌కు బయల్దేరే నెంబర్ 22534 ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేశారు.

జనవరి 01, 08 తేదీల్లో యశ్వంతపూర్ నుంచి లక్నోకు బయల్దేరే నెంబర్ 22683 ఎక్స్‌ప్రెస్‌ను, జనవరి 04, 11 తేదీల్లో లకో ్న నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరే నెంబర్ 22684 ఎక్స్‌ప్రెస్‌ను, జనవరి 09, 12, తేదీల్లో యశ్వంతపూర్ నుంచి కొర్బాకు బయల్దేరే నెంబర్ 12251 ఎక్స్‌ప్రెస్‌ను, జనవరి 11, 14 తేదీల్లో కోర్బా నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరే నెంబర్ 12252 ఎక్స్‌ప్రెస్‌ను, జనవరి 01, 08 తేదీల్లో బెంగుళూరు నుంచి దానాపూర్‌కు బయల్దేరే నెంబర్ 06509 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను, జనవరి 03, 10 తేదీల్లో దానాపూర్ నుంచి బెంగుళూరు బయల్దేరే నెంబర్ 06510 ఎక్స్‌ప్రెస్‌ను, జనవరి 07, 14 తేదీల్లో బెంగుళూరు నుంచి దానాపూర్ వెళ్లే నెంబర్ 03242 ఎక్స్‌ప్రెస్‌ను, జనవరి 03, 10 తేదీల్లో దానాపూర్ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 03245ఎక్స్‌ప్రెస్‌ను, జనవరి 05, 12 తేదీల్లో బెంగుళూరు నుంచి దానాపూర్ వెళ్లే నెంబర్ 03246 ఎక్స్‌ప్రెస్‌ను, జనవరి 04, 11 తేదీల్లో దానాపూర్ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 03247 ఎక్స్‌ప్రెస్‌ను జనవరి 06, 13 తేదీల్లో బెంగుళూరు నుంచి దానాపూర్‌కు బయల్దేరే నెంబర్03248 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 31, జనవరి 01, 07, 08 తేదీల్లో దానాపూర్ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 03251 ఎక్స్‌ప్రెస్‌ను, జనవరి 02, 03, 09, 10 తేదీల్లో బెంగుళూరు ను ంచి దానాపూర్‌కు బయల్దేరే నెంబర్ 03252 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రద్దు చేశారు.

**దారిమళ్లించిన రైళ్లు :** జనవరి 01, 03, 05, 06, 07, 08, 10, 12 తేదీల్లో యశ్వంతపూర్ నుంచి హజరత్ నిజాముద్దీన్‌కు బయల్దేరే నెంబర్ 12649 కర్ణాటక సంపర్క్ క్రాంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, జనవరి 01, 02, 04, 06, 07, 08, 09, 11 తేదీల్లో హజరత్ నిజాముద్దీన్ నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరే నెంబర్ 12650 కర్ణాటక సంపర్క్ క్రాంతి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను గుంతకల్లు, వాడి, దోన్లు, మన్మాడ్; ఇటార్సిల మీదుగా మళ్లించారు. అలాగే జనవరి 06న, యశ్వంతపూర్ నుంచి ఢిల్లీ సరాయి రోహిల్లాకు బయల్దేరే నెంబర్ 12213, జనవరి 08న, ఢిల్లీ సరాయి రోహిల్లా నుంచి యశ్వంతపూర్‌కు బయల్దేరే నెంబర్ 12214 ఎసి దురంతో ఎక్స్‌ప్రెస్ రైళ్లను సికింద్రాబాద్, నిజామాబాద్, పెద్దపల్లిలో మీదుగా మళ్లించారు. జనవరి 09, 12 తేదీల్లో హజరత్ నిజాముద్దీన్ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 22692 రాజధాని ఎక్స్‌ప్రెస్ నిర్ణీత సమయముకంటే రెండున్నర గంటలు ఆలస్యంగా బయల్దేరుతుందని రైల్వే వర్గాలు తెలిపాయి.

## అల్లూరిజిల్లాలో 134 కోట్ల ఉపాధి పనిదినాల కల్పన లక్ష్యం : జిల్లా పిడి శివయ్య

**రాజవొమ్మంగి, డిసెంబరు 28, ప్రభాతవార్త** అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఈఏడాది ఉపాదిహామీ పథకంలో 134 కోట్లు పనిదినాలు కల్పన లక్ష్యం కాగా, ఇప్పటివరకూ 110 కోట్లు పనిదినాలు పూర్తి చేయడం జరిగిందని జిల్లా పిడి శివయ్య అన్నారు. గురువారం రాజవొమ్మంగి ఉపాధిహామీ కార్యాలయంలో యంపిడిఓ విజయరంగారావు అద్యక్షతన ఉపాధిహామీ సిబ్బందితో సమావేశం జరిగింది. ఈసందర్భంగా పిడి మాట్లాడుతూ క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతీ గ్రామంలో ఉపాధిహామీ పనిని కల్పించాలన్నారు. 100 పనికల్పన లక్ష్యం పెంచాలన్నారు. ఎన్ఎమ్ఎమ్ యస్ యాప్‌లో హాజరు, దినసరి వేతనం పెంచేలా పనిని కల్పించాలని సూచించారు. ఆధార్ సీడింగ్ పూర్తి చేయాలన్నారు. అనంతరం ప్రభాతవార్తతో మాట్లాడుతూ ప్రతీ మండలంలో 200 ఎకరాల్లో పండ్లతోటలు పెంపకం లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని వెల్లడించారు. జిల్లాలో మొత్తం 50 వేల మంది ఉపాధిహామీ వేతనదారులు పనులకు రావాల్సి ఉండగా, వారిలో ప్రస్తుతం 25 వేల మంది మాత్రమే పనికి వస్తున్నారన్నారు. జిల్లాలో 7 వేల మందికి ఆధార్ సీడింగ్ ఇంకాచేయాలన్నారు. ఉపాధిహామీలో మెటిరియల్ పనులు నిమిత్తం రూ.78 కోట్లు, వేతనదారులకు రూ.70 లక్షలు బకాయిలు రావాల్సి ఉందన్నారు. జిల్లాలో 25 వేల మంది ఉపాధిహామీ వేతనదారులు 100 రోజులు పనిని పూర్తి చేసుకున్నారన్నారు. ఉపాధిహామీ పథకంలో 266 రకాల పనులను చేయవచ్చునని అన్నారు. వర్షపు నీరు వృధాగా పోకుండా ప్రతీ పాఠశాల, అంగన్వడీ కేంద్రాలు వద్ద ఇంకుడు గుంటలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో పిడి శివయ్య, యంపిడిఓ విజయరంగారావు, రాజవొమ్మంగి ఏపిఓ సురేష్‌కుమార్, జెఇ.ఎన్.వి.వి.ఎస్.శ్రీనివాస్, టిఏలు సుబ్బారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మమ్మ, లోవకుమారి, దుర్గాశ్రీను, ఫీల్డ్‌అసిస్టెంట్లు పాల్గొన్నారు.



# తెలుగు మహా సభలకు ఆన్ డ్యూటీ సౌకర్యం ఇవ్వండి

## విద్యాశాఖ మంత్రి బొత్ససత్యనారాయణకు ఆంధ్ర సారస్వత పరిషత్ విన్నపం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణను కలిసి తెలుగు మహా సభలకు హాజరయ్యే తెలుగు ఉపాధ్యాయులు, అధ్యాపకులకు 'ఆన్ డ్యూటీ' సౌకర్యాన్ని వెసులుబాటును కల్పించవల్సిందిగా కోరామని 2013లో జరిగిన తెలుగు మహా సభలకు నాటి ప్రభుత్వం ఈ సౌకర్యం కల్పించిన విషయాన్ని మంత్రి బొత్స దృష్టికి తీసుకువచ్చినట్లు ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్ తెలిపారు. విద్యాశాఖ సంచాలకులతో, విద్యాశాఖ కార్యదర్శితో ప్రత్యేక సమావేశంలో చర్చించి తప్పక సానుకూలంగా స్పందిస్తామని మంత్రి బొత్స సత్యనారాయణ హామీ ఇచ్చారని డాక్టర్ గజల్ శ్రీనివాస్ తెలిపారు. ముఖ్య సంచాలకులు కెకెరాజు రాంప్రసాద్, కోశాధ్యక్ష సహ సంచాలకులు సుమేధ వెంకటరాజు, స్వర్ణ భారతి రామకృష్ణరాజు, శ్రీ లక్ష్మీ విద్యానికేతన్ ప్రవీణ్ కుమార్, రాష్ట్రీయ పండిత పరిషత్ ప్రధాన కార్యదర్శి రవిచంద్ర, పి.సాంబయ్య, ఆంధ్ర సారస్వత పరిషత్ ఎన్టీఆర్ జిల్లా సంచాలకులు జి.రామ అప్పారావు, నాగేశ్వరరావులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

# చింతూరు కేంద్రంగా పారంపర్య వైద్య మహా సంఘం సభ

## నాలుగు రాష్ట్రాల నుంచి హాజరైన ఆయుర్వేద వైద్యులు

## ప్రకృతి ప్రసాదించిన ఔషధాలు కాపాడడం

## భావితరాలకు ఆయుర్వేదాన్ని అందించడం లక్ష్యం



జమాల్‌ఖాన్‌ను వేదిక మీద సన్మానిస్తున్న వైద్యులు

**చింతూరు డిసెంబర్ 28 ప్రభాతవార్త** చింతూరు కేంద్రంగా పారంపర్య వైద్య మహా సంఘం సభ జరిగింది. ఏపి, తెలంగాణా, ఒడిస్సా, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలకు చెందిన సుమారు 200 మంది ఆయుర్వేద వైద్యులు ఈ కార్యక్రమానికి హాజరైనారు. ప్రకృతి ప్రసాదించిన ఔషధాలను సంరక్షించటం, ఆదివాసీలు అభివృద్ధి చేసిన ఔషధ మొక్కలను కాపాడటం, వాటిని అభివృద్ధి చేయటంతో పాటు భావి తరాలకు ఆయుర్వేదాన్ని అందించాలన్న లక్ష్యంగా ఈ సభ జరిగింది. ఈ సభకు పారంపర్య మహాసంఘం, జమాల్‌ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆల్ఇన్ ఆయుర్వేద వైద్యశాల నిమ్మలగూడెం కేంద్రంగా నిర్వహించిన ఈ సభలో సాంప్రదాయ వైద్య విధానం, ఔషధాల తయారీలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమములో ఆలిండియా ఆయుష్ ప్రొఫెసర్ సురేష్‌జకోటియా మాట్లాడుతూ పారంపర్య వైద్య విధానం నేడు మానవాళికి ఎంతో ఉపయోగపడుతుందని, అల్లోపతి వైద్యానికి లొంగని మొండి రోగాలు సైతం ఆయుర్వేదంలో నయమవుతాయని, వనమూలికల వైద్యంలో వైద్యులు ముందు గుర్తించాల్సింది రోగాన్ని నిర్ధారించటం అని, దానిని నిర్ధారించగలిగితే సగం రోగం తగ్గినట్లే అని, ఒక మూలిక 100రకాల రోగాలకు పనిచేస్తుందని, మన వైద్య విజ్ఞానం మనతో అంతరించకుండా భావితరాలకు అందించాలని, దీనిలోని అనేక మెళకువలను భావి తరాలకు అందించి ఆరోగ్యాన్ని, ఆయుష్షును ప్రసాదించాలని ఆయన పిలుపునిచ్చారు. భద్రాచలం మన్యంలోని దట్టమైన అడవుల్లో అనేక రకాల ఔషధమొక్కలు ఉన్నాయని, ఎంతో విలువైన ఔషధ మొక్కలను అంతరించిపోకుండా కాపాడుకోవాలని, ఔషధ మొక్కలను ప్రతి ఒక్కరు కాపాడి ఆయుర్వేదానికి ఆయువు పోయాలని నేడు ప్రపంచ దేశాల్లో 40శాతం పైగా ఆయుర్వేదం తోనే రోగాలను నయం చేసుకుంటున్నారని, భారతదేశం లాంటి విశాల వనరులు ఉన్న దేశంలో సంజీవని లాంటి అనేక మొక్కలు ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీలు అదృష్టంగా భావించాలని, రోగికి మానసిక ధైర్యం కల్పించాలని, అప్పుడే మూలిక వైద్యం నూరుశాతం ఫలితం చూపెడుతుందని ఆయుర్వేద వైద్యులు మహ్మద్‌గని పేర్కొన్నారు. కరోనా మహమ్మారి వైద్యనిపుణులు ఆనందయ్య మాట్లాడుతూ మానసిక ధైర్యం రోగిని త్వరగా కోలుకునేలా చేస్తుందని, ఆ విధంగా రోగికి ధైర్యం నూరిపోయాలని సూచించారు. చింతూరు మాట్లాడుతూ చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్‌ఖాన్ మాట్లాడుతూ పారంపర్య మహాసంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి ఇంతమంది ఆయుర్వేద వైద్యులు హాజరుకావటం చాలా సంతోషంగా ఉందని ఈ కార్యక్రమము ద్వారా భావితరాలకు ఆయుర్వేదాన్ని అందించటానికి, ప్రకృతిలో లభించే అనేక ఔషధ మొక్కలను అభివృద్ధి చేయటానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని ఆ రకంగా అందరు కృషిచేయగలిగితే భావితరాలను మనం సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించవచ్చని ఆ విధంగా అందరి కృషి ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి నాలుగు రాష్ట్రాలకు చెందిన అనేక మంది ఆయుర్వేద వైద్యులు పాల్గొని తమ అమూల్యమైన సందేశాలను అందజేశారు. ఇటువంటి కార్యక్రమానికి గ్రామ గ్రామానికి వేరేలా కృషి చేయాలని జమాల్‌ఖాన్ పిలుపునిచ్చారు. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన వనమూలిక వైద్యులు జమాల్‌ఖాన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో తెలంగాణా పారంపర్య మహాసంఘం అధ్యక్షులు వైద్య చంద్రశేఖర్ రాజు పుత్తూరు, వైద్య ఆనందయ్య, నెల్లూరు ఆయుర్వేద వైద్యులు వేణుగోపాల్‌రెడ్డి, ప్రసాదరావు అనకాపల్లి, యస్.రమేష్, వరంగల్ నుండి లక్ష్మణ్, హైద్రాబాద్ నుండి ముస్తాక్, ఇబ్రాహిం, భవాని, ఇక్బాల్ జబ్బార్, షేక్ వినాయ, మహ్మద్ ఖలీల్‌ఖాన్‌లతో పాటు అనేక మంది ఆయుర్వేద వైద్యులు పాల్గొన్నారు. ఆనందయ్య కరోనా మందును వేదికమీద ఉచితంగా పంపిణి చేశారు.

# కుప్పం టిడిపి నేత త్రిలోక్‌కు చంద్రబాబు పరామర్శ



**అమరావతి, డిసెంబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** కుప్పం నియోజకవర్గ టిడిపి సమన్వయకమిటీ సభ్యుడు త్రిలోక్‌ను పార్టీ అధినేత చంద్రబాబు గురువారం బెంగళూరులో పరామర్శించారు.. కొద్దిరోజుల క్రితం జరిగిన ప్రమాదంలో త్రిలోక్ తీవ్రంగా గాయపడ్డారు... చంద్రబాబు అరెస్టుపై నిరసనల సమయంలో ఈ ప్రమాదం జరిగింది.. ప్రమాద తీవ్రత కారణంగా ఇప్పటికీ త్రిలోక్ పూర్తిగా కోలుకోలేదు..

ఆసుపత్రిలో చికిత్స అనంతరం బెంగళూరులో ఉంటున్న త్రిలోక్‌ను చంద్రబాబు పరామర్శించారు. ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడారు. త్రిలోక్ కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటామని చంద్రబాబు హామీనిచ్చారు.

# టిటిడి చైర్మన్‌గా అన్యమతస్థుడు - బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 28, ప్రభాత వార్త:** టిట డి చైర్మన్‌గా అన్యమతస్తుడిని నియమించారని భక్తులకు సౌకర్యాలు కల్పించాల్సిన దేవుని సొమ్మును దోచేస్తున్నారంటూ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆరోపించారు. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని భారతీయ జనతా పార్టీ జిల్లా పార్టీ కార్యాలయంను అమలాపురంలో ఆమె ప్రారంభించారు. అనంతరం శక్తి కేంద్రాల ఇంచార్జిలు అసెంబ్లీ కన్వీనర్లతో రాష్ట్ర అధ్యక్షురాలు భేటి అయ్యారు. జిల్లా అధ్యక్షులు యాళ్ల దొరబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మీడియాతో రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. తీవ్ర స్వరంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ భక్తుల విరాళాలు కూడా దారి మళ్లిస్తే తమ బిజెపి మాత్రమే ప్రశ్నించిందని కనీసం ప్రజల సొమ్ముకు సమాధానం లేదన్నారు. రాష్ట్రంలో బిజెపి మాత్రమే ప్రధాన ప్రతిపక్షంగా వ్యవహరిస్తోందని మిగిలిన పార్టీలు మాట్లాడే పరిస్థితి లేదని ధ్వజమెత్తారు. ప్రజల తరుపున ప్రతిపక్షాలు ప్రశ్నించాలన్నారు. ప్రజలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సుపరిపాలన అందిస్తున్నారని పేదవాడి సంక్షేమం కోసం కేంద్రం అనేక పథకాలను అమలు చేస్తోందని, వెనుకబడిన తరగతుల వారికి అనేక పథకాల అమలుకు వేలకోట్లు ప్రతీ జిల్లాకు కేంద్ర ప్రభుత్వం ఇస్తోందని వెల్లడించారు. కేంద్రం నుండి వచ్చిన పంచాయతీ నిధుల దగ్గర నుంచి ఇసుక మాఫియా వరకు బిజెపి మాత్రమే ప్రశ్నించిందని ఆ సత్తా తమకే ఉందన్నారు. రాష్ట్రంలో స్టిక్కర్ ప్రభుత్వాలు నడుస్తున్నాయని కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తే గతంలో టిడిపి, నేడు వైసిపి స్టిక్కర్లు వేసుకుని ప్రచారం చేసుకున్నారని పురందేశ్వరి ధ్వజమెత్తారు. కోనసీమ రైల్వే లైన్ ఏర్పాటుకు కేంద్రం రూ.1100 కోట్లు ఇస్తే నేటికీ రాష్ట్రం వాటా ఇవ్వలేదని తీవ్రంగా దుయ్యబట్టారు. అలాగే రాజకీయ కార్యాచరణ రూపొందించి కార్యక్రమాలు అమలు చేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం కోనసీమ జిల్లాకు 200 కోట్లు, జల్ జీవన్ మిషన్ కింద 270 కోట్లు, మెడికల్ కాలేజీకి 475 కోట్లు కేంద్రం నిధులిచ్చిందన్నారు. రెండు, మూడు నెలలలో ఎన్నికలు ఉన్నాయని కార్యకర్తలు ఈ జోష్ కొనసాగించాలని ఉద్బోదించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు అయ్యాజీ వేమ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు సాగి కాశీ విశ్వనాథ్ రాజు, వేటుకూరి సూర్యనారాయణ రాజు, జిల్లా అధ్యక్షుడు యాళ్ళ దొరబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతో డికె శివకుమార్ మాటామంతి

**అనంతపురం, డిసెంబర్ 28 ప్రభాతవార్తబ్యూరో** బెంగుళూరు ఎయిర్‌పోర్టులోకర్ణాటక డిప్యూటీ సీఎం డికె శివకుమార్, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పరస్పరం ఎదురయ్యారు. కుప్పం వెళ్లేందుకు చంద్రబాబు హైదరాబాద్ నుంచి బెంగుళూరు వెళ్లారు. కాంగ్రెస్ ఆవిర్భావ సభ కోసం నాగ్పూర్ వెళ్లేందుకు శివకుమార్ ఎయిర్‌పోర్టుకు వచ్చారు. రెండు విమానాలు పక్కపక్కనే ఉండడంతో ఇద్దరు నేతలు కరచాలనం చేసుకున్నారు. చంద్రబాబును పక్కకు తీసుకెళ్లి శివకుమార్ కాసేపు ముచ్చటించారు.

# ఉమ్మడి అనంతపురం జిల్లా వైఎస్సార్సీ అభ్యర్థులు ?

- సిఎం జగన్‌మోహన్‌రెడ్డి వద్ద కసరత్తు పూర్తి
- ఎమ్మెల్యేలు డాక్టర్ సిద్దారెడ్డి, కాపు రామచంద్రారెడ్డి, డాక్టర్ తిప్పేస్వామిలకు టికెట్లు లేనట్లే
- పలువురికి టికెట్లు ఇవ్వలేమని తేల్చి చెప్పిన పార్టీ అధిష్టానం
- ఎంపి తలారి రంగయ్యకు కళ్యాణదుర్గం అసెంబ్లీ టికెట్ ఖరారు..
- రాయదుర్గంకు మెట్టు గోవిందరెడ్డి, కదిరిలో మక్బూల్‌కి టికెట్ ఖరారు..
- పెనుకొండ టికెట్ తనకేనని ప్రకటించుకున్న మంత్రి ఉషాశ్రీ చరణ్

**అనంతపురం, డిసెంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో** అన్నా మీ పనితీరు బాగుంది.. అయితే సామాజిక సమీకరణలో భాగంగా అక్కడ ముస్లిం మైనార్టీలకు సీటు ఇవ్వాలనుకున్నాం. ఎన్నికల్లో మీకు సీట్ ఇవ్వలేకపోతున్నాము, మీరు అభివృద్ధిని గెలిపించుకొని రండి పార్టీలో మీకు సముచిత స్థానం ఉంటుంది. ఇది అన్నది మరెవరో కాదు.. వైసీపీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఓ శాసనసభ్యునితో అన్న మాటలు. బుధవారం రాత్రి తాడేపల్లి సీఎం నివాసంలో శ్రీ సత్యసాయిజిల్లాకు చెందిన ముగ్గురు శాసనసభ్యులు సీఎంను కలిశారు. సీఎం కార్యాలయం పిలుపు మేరకు ఆ ముగ్గురు మొదట పార్టీ ముఖ్యులను కలిసిన తర్వాత సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా మరో ఎమ్మెల్యేతో మీ నియోజకవర్గంలో మీపై చాలా సర్వేలు చేయించాను. అన్ని సర్వేల్లో మీ పనితీరు పట్ల వ్యతిరేకంగా వచ్చాయి. అందుకు తప్పనిసరి పరిస్థితుల్లో మీకు రాబోయే ఎన్నికల్లో సీటు ఇవ్వలేకపోతున్నారు. రాబోయే రోజుల్లో పార్టీ ఎంపిక చేసే అభ్యర్థి విజయం కోసం పనిచేయండి అని సీఎం ఆ ఎమ్మెల్యేని ఆదేశించినట్లు సమాచారం. మరో ఎమ్మెల్యేతో మీ నియోజకవర్గంలో ఒక సామాజిక వర్గం ఎందుకో ఎక్కువగా వ్యతిరేకిస్తోంది. పలు సర్వేల్లో ఇదే విషయం స్పష్టమైంది. అందుకే ఆ సీటు ఇవ్వలేకపోతూన్నం అని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నిర్మోహమాటంగా స్పష్టంగా ఆ ఎమ్మెల్యేలకు చెప్పినట్లు తెలియవచ్చింది. ఈ విధంగా అభ్యర్థుల ఎంపిక కసరత్తు విషయంలో వైసీపీ అధిష్టాన వర్గం నిక్కచిచ్చగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని శ్రీ సత్యసాయి, అనంతపురం పరిధిలో ఎమ్మెల్యే పరిధిలో ఎమ్మెల్యే సీట్లు దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 శాసనసభ స్థానాల్లో ఆరు స్థానాల్లో అభ్యర్థులను వైసీపీ మారుస్తోంది. పలు చర్చల ద్వారా వైసీపీ అధిష్టాన వర్గం మార్పు స్థానాల్లో అభ్యర్థులు ఎంపిక పూర్తి అయింది. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కొన్ని రోజులుగా వడపోత కార్యక్రమం చేపట్టారు. చివరగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పలు సర్వే నివేదికలతో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో చర్చలు జరిపి తుది నిర్ణయం తీసుకొన్నట్లు తెలిసింది. త్వరలో అధికారికంగా ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. విశ్వసనీయ వర్గాల నుంచి అందిన సమాచారం మేరకు వైసీపీ అధిష్టాన వర్గం టికెట్ల ఎంపికలో తీసుకున్న తుది నిర్ణయాలు ఇలా ఉన్నాయి. కదిరిలో ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్దారెడ్డికి, మడకశిరలో ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామికి, పెనుకొండలో ఎమ్మెల్యే శంకర్‌నారాయణకు వచ్చే ఎన్నికల్లో వివిధ కారణాల వల్ల వై సీపీ టికెట్లు ఇవ్వలేకపోతున్నామని తేల్చి చెప్పినట్లు సమాచారం. అదే విధంగా కళ్యాణదుర్గం స్థానంలో మంత్రి ఉషాశ్రీ చరణ్‌కు, రాయదుర్గం స్థానంలో రాష్ట్రప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డికి వివిధ సామాజిక సమీకరణలో భాగంగా వచ్చే ఎన్నికల్లో వైసీపీ టికెట్లు ఇవ్వలేకపోతున్నామని పార్టీ అ ధిష్టానం స్పష్టంగా చెప్పినట్లు సమాచారం. కదిరి అసెంబ్లీ స్థానంలో ముస్లిం మైనార్టీలకు అవకాశం ఇవ్వాలని ప్రముఖ వ్యాపార వేత్త మగ్బుల్‌కి వైసీపీ టికెట్ ఖరారు చేసినట్లు సమాచారం. మంత్రి ఉషాశ్రీ చరణ్‌కు వచ్చే ఎన్నికల్లో పెనుకొండ నుంచి బరిలో దిగాలని, వెంటనే నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాధ్యత తీసుకోవాలని కూడా పార్టీ ముఖ్యులు ఆదేశించారు. ఆ మేరకు గురువారం అనంతపురంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వచ్చే ఎన్నికల్లో పెనుకొండ నుంచి పోటీ చేస్తానని ఉషాశ్రీ చరణ్ ప్రకటించడం గమనించదగ్గ విషయం. ఇదే సమయంలో రాయదుర్గం నుంచి వచ్చే ఎన్నికల్లో ఏపిఐఐసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డిని బరిలో దింపాలని పార్టీ అధిష్టానం నిర్ణయించినట్లు సమాచారం.

రాయదుర్గం స్థానంలో వైసీపీ అభ్యర్థి గెలుపు బాధ్యతలను కాపు రామచంద్రారెడ్డి అప్పగించి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మంచి గుర్తింపు ఇస్తామని పార్టీ ముఖ్యులు చెప్పినట్లు సమాచారం. ప్రస్తుత పరిస్థితుల్లో రాయదుర్గం టిడిపి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు ఎదుర్కోవాలంటే మెట్టు గట్టి అభ్యర్థి అవుతారు. మెట్టు గెలుపుకు గట్టిగా కృషి చేయాలని ప్రభుత్వ విప్‌కాపుకు పార్టీ ముఖ్యులు చెప్పినట్లు సమాచారం. ఇప్పటికే హిందూపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా దీపికను పార్టీ నియమించారు.

హిందూపురం సిట్టింగ్ ఎమ్మెల్యే బాలకృష్ణపై వైసీపీ అభ్యర్థిగా దీపికా పోటీ చేయడం దాదాపు ఖరారు అయినట్లే. మడకశిర స్థానంలో ఇద్దరు ముగ్గురు పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నప్పటికీ వైసీపీ తరుపున ఒక పోలీస్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ బరిలో దింపాలని పార్టీ ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఆ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ గతంలో మడకశిర ప్రాంతంలో పని చేసినప్పుడు ప్రజల్లో మంచి పేరు తెచ్చుకొన్నారు. ఇక ఉమ్మడి అనంతపురం జిల్లాలో మిగిలిన స్థానాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలకే వైసీపీ టికెట్ ఇవ్వనున్నట్లు తెలియవచ్చింది.

# ఉత్తరాంధ్ర అభివృద్ధికి మూలపేట పోర్టు నిదర్శనం

## 2025 నాటికి పోర్టు పూర్తి చేస్తాం - రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి




**సంతబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా), డిసెంబర్ 28 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎంతో ముందు చూపుతో ఆదాయ వనరులు పెంపొందించేందుకు శాశ్వత ప్రాజెక్టులు నిర్మిస్తున్నారని అందులో భాగంగా శ్రీకాకుళం జిల్లాలో మూలపేట పోర్టు నిదర్శనమని ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి అన్నారు. గురువారం మూలపేట పోర్టు నిర్మాణ పనులను పరిశీలించేందుకు వివిధ శాఖల మంత్రులతో గురువారం ఆయన వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విడిపోయాక ఆదాయ వనరులు లేక అభివృద్ధిలో కుంటు పడిందని ఎక్కువ తీర ప్రాంతం కలిగిన ఈ రాష్ట్రంలో జల రవాణా ద్వారా ఆదాయ వనరులు పెంచే దిశగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ముందు చూపుతో రాష్ట్రంలో ఐదు పోర్టులు నిర్మాణాలకు శంకుస్థాపన చేశారని తెలిపారు. రానున్న రోజుల్లో మరో మూడు పోర్టులు కూడా శంకుస్థాపన చేస్తారని తద్వారా ఆదాయ వనరులతో పాటు నిరుద్యోగులకు ఉపాధి దొరుకుతుందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 16వేల కోట్లతో రామయ్యపట్నం, మచిలీపట్నం, మూలపేట పోర్టులకు శ్రీకారం చుట్టారని దీని ద్వారా 75వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలి ్పంచబడుతున్నాయని అన్నారు. 4300 కోట్లుతో నిర్మాణం చేపట్టిన మూలపేట పోర్టు ఇప్పటికే శరవేగంగా పనులు జరుగుతున్నాయని, వచ్చే ఏడాది మే నెల నాటికి ట్రయల్ రన్ చేపడతామన్నారు. 2025 నాటికి పోర్టు పనులు పూర్తి చేసి పూర్తిస్థాయి వినియోగంలోకి తెస్తామని స్పష్టం చేశారు. మూలపేట పోర్టు ద్వారా 173 మిలియన్ టన్నులు ఎగుమతులు దిగుమతులు జరిగే అవకాశం ఉందన్నారు. ముందుగా 80 మిలియన్ టన్నులు ఎగుమతి జరుగుతుందన్నారు. అలాగే భోగాపురంలో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు, శ్రీకాకుళం జిల్లాలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్, ఉద్దాన ప్రాంతంలో శుద్ధ జలం వంటి ప్రాజెక్టులను ప్రాతిపదికన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఎంతో రుణపడి ఉంటారన్నారు. ఐటీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి చేసేందుకు చారిత్రాత్మక ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టారని అన్నారు. మూలపేట పోర్టుతో ఈ ప్రాంతం పారిశ్రామిక వాడగా అభివృద్ధి జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో శ్రీకాకుళం జిల్లా విశాఖపట్నంతో పోటీ పడే విధంగా తయారవుతుందన్నారు. మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ ప్రపంచ పటంలో మూలపేట పోర్టు నిలిచిపోతుందన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి భాగంలో శ్రీకాకుళం జిల్లాకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నో శాశ్వత ప్రాజెక్టులు తీసుకు వచ్చారన్నారు. మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ శ్రీకాకుళం అభివృద్ధిలో మూలపేట ప్రజల త్యాగం మరువలేనిదని, వారి త్యాగాలకు కృతజ్ఞతలు తెలిపారు. దీనికంటే ముందు జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ పోర్టు ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు దువ్వాడ శ్రీనివాస్, వరుదు కళ్యాణి, నర్తు రామారావు, మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి, కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేడాడ తిలక్, జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు (గోవిందు), ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, ఎంసి చైర్మన్ ప్రతినిది సుగ్గు రామిరెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బెంగళూరు టిడిపి ఐటిసెల్ సభలో ప్రసంగించిన చంద్రబాబు

**బెంగళూరు డిసెంబర్ 28,ప్రభాతవార్త ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం బెంగళూరులో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయనకు బెంగళూరు విమానాశ్రయంలో పలువురు తెలుగు ప్రముఖులు ఘనంగా స్వాగతం పలికారు. చిత్తూరు టిడిపి ఇన్‌ఛార్జీ గురజాల జగన్‌మోహన్, కుప్పం ఇన్‌ఛార్జీ శ్రీకాంత్, వంశీ, పవన్, వీర, బెంగళూరు తెలుగుసంఘం నాయకులు రమణ తదితరులు వెంటరాగా చంద్రబాబు త్రిలోక్ నివాసానికి వెళ్లి ఆయన ఆరోగ్యం గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల కుప్పంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి బెంగళూరు ఆసుపత్రిలో చికిత్స పొందిన కుప్పం మేయర్ అభ్యర్థి త్రిలోక్‌ను కలుసుకుని ఆరోగ్యం గురించి పరామర్శించారు. వైసిపి దురాగతాల గురించి భయపడ్డవద్దని కోరారు. తెలుగుదేశం పార్టీ త్రిలోక్ కుటుంబాన్ని ఆదుకుంటుందని అన్నిరకాల సాయం అందిస్తుందని చంద్రబాబు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో వైసిపి అరాజకాల గురించి టిడిపి ఐటి సెల్ ప్రజలకు నిజాలను తెలియజేయాలని ప్రపంచ వ్యాప్తంగా వైసిపి దుశ్చర్యలను ఖండించాలని కోరారు. బెంగళూరు హోసకోట ప్రాంతంలోని కల్యాణ మంటపం జరిగిన బెంగళూరు ఫోరం నిర్వహించిన సమరశంఖారావం సభలో చంద్రబాబు పాల్గొన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి ను గెలిపించేందుకు సమరశీల శక్తులన్నీ సహకరించాలని కోరారు. ఆంధ్రలో వైసిపి దురాగతాలకు చరమ గీతం పాడుతామని త్వరలో ఇది నిజం కానుందని చంద్రబాబు చెప్పారు.

# 2024లో మళ్లీ సిఎం జగన్

## ఎంపి విజయసాయిరెడ్డి



**విశాఖసిటీ డిసెంబర్ 28, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆశీస్సులతో 2024 లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వరుసగా రెండోసారి ముఖ్యమంత్రి కానున్నారని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా గురువారం ఆయన పలు అంశాలు వెల్లడించారు. సీఎం జగన్ అభివృద్ధి సంక్షేమంలో ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టారని అన్నారు. ఆయన చేతులు మీదుగా రాష్ట్రంలో కొన్ని ముఖ్యమైన పరిశ్రమలు ఉత్పత్తులు ప్రారంభించాయని ,గ్రాసిం ఇండస్ట్రీస్, ప్యానల్ ఆఫ్టోడిస్సే టెక్నాలజీస్ , ఫాక్స్‌లింక్ ఇండియా ఎలక్ట్రిక్, సన్నీ ఓప్పటెక్ , ఏటిసీ టైర్స్, రాంకో సిమెంట్స్ , డిక్సన్, గ్రీన్‌లాంసొత్, ఇన్ఫోసిస్ డివలప్మెంట్‌సెంటర్, యూజీయా స్టెరిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, లారస్ సింథటిక్ ల్యాబ్ , లారస్‌ల్యాబ్, సెంచరీ ప్యానల్స్ మొదలగు సంస్థలను ప్రధానమైనవని అన్నారు. గంజాయిసాగు, స్మగ్లింగ్ పై ఏపీ పోలీసులు ఉక్కుపాదం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆంధ్రా ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో గంజాయి సాగు, స్మగ్లింగ్ పై ఏపి పోలీసులు ఉక్కుపాదం మోపారని విజయసాయిరెడ్డి అన్నారు. 2023 సంవత్సరంలో ఆంధ్రా ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో 10 వేల ఎకరాల్లో సాగు చేస్తున్న గంజాయి మెక్కలు పోలీసులు ధ్వంసం చేశారని అన్నారు. గంజాయి ఒక రకమైన మానసిక ఉత్ప్రేరక డ్రగ్ అని అదిసమాజానికి హాని చేస్తుంని తెలిపారు. అదేవిధంగా గంజాయి అమ్మకం దార్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం పోలీసులను ఆదేశించారు. అమెరికాలోని టెక్సాస్ జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మమ్మడివరం ఎమ్మెల్యే వెంకటసతీష్‌కుమార్ కుటుంబసభ్యులు దుర్మరణం పాలవ్వడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేందని ,ఈ మేరకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నానని తెలిపారు. ఎమ్మెల్యే ఇతర కుటుంబ సభ్యులకు భగవంతుడు ఆత్మ స్థైర్యాన్ని అందించాలని ప్రార్థిస్తున్నానని , కష్ట సమయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని విజయసాయిరెడ్డి తెలిపారు.

# ప్రజల్లోకి ప్రధాని సంక్షేమ పథకాలు

## -రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి

**శ్రీకాళహస్తిరూరల్‌తొట్టంబేడు, డిసెంబర్ 28 ప్రభాతవార్త** క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి ప్రధాని ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా?లేదా అన్నది తెలుసుకునేందుకే వికసిత్ భారత్ సంకల్పయాత్ర అని రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి భాను ప్రకాష్‌రెడ్డి అన్నారు. వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటిపురందేశ్వరి ఆదేశాల మేరకు గురువారం తొట్టంబేడు మండలంలోని బోనుపల్లి, చిట్టత్తూరు, శ్రీకాళహస్తిరూరల్ మండలంలోని ఎరుకులపాడు, ముచ్చివోలు, ఏర్పేడు మండలంలోని మేర్లపాక, మన్నసముద్రం పంచాయతీల్లో రాష్ట్ర కార్యదర్శి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ కోలా.ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో సభలను నిర్వహించారు. ఈసందర్భంగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలందరికీ చేరే విధంగా లక్ష్యాన్ని సాధించడంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర సహాయపడుతుందన్నారు. మహిళల అభ్యుదయం కోసం యువతకు ఉపాధి అవకాశాల రూపకల్పన కోసం ప్రజలందరికీ పథకాలపై అవగాహన కల్పించడం కోసమే ఈ కార్యక్రమం అన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అసెంబ్లీ పార్టీ కో కన్వీనర్ మేళాగారంసుబ్రమణ్యంరెడ్డి, కార్యక్రమ కన్వీనర్లు సెంజిగరం వెంకటరమణయ్య, రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి చాగణం శైలజ, జిల్లా ఉపాధ్యక్షుడు గోపాల్, మండలాల అధ్యక్షులు కూనాటి నాగరాజు, వేడాం కృష్ణయ్య, ధర్మారెడ్డి, బొబ్బిలిరెడ్డి, మాజీ జిల్లా కార్యదర్శి లింగారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, ఈగలబాలాజీ, సుబ్బరామిరెడ్డి, ఆర్కాడువంశీ, రాజశేఖర్‌రెడ్డి, సుబ్రమణ్యం, మునిరాజ, చొక్కానిరమేష్, కె.వాసు, నాగరాజు, ధర్మయ్యయాదవ్, రామిరెడ్డి, సుందరరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# ఈ ప్రయాణం ఇలాగే సాగాలి...

## సెలబ్రేటింగ్ వెంకీ 75 ఈవెంట్‌లో చిరంజీవి

వెంకటేష్‌తో నాకు40 ఏళ్ల అనుబంధంఉంది.. సంపూర్ణ వ్యక్తిత్వానికి నిర్వచనం వెంకటేష్ అని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. విక్టరీ వెంకటేష్ 75 సినిమాల ప్రయాణాన్ని పురస్కరించుకుని సెలబ్రేటింగ్ వెంకీ 75 పేరుతో గ్రాండ్ ఈవెంట్ నిర్వహించారు..ఈ వేడుకలో చిరంజీవి మాట్లాడారు.. కొన్ని వేడుకలు ఎంతో మానసిక ఆనందాన్ని కల్గిస్తాయనానరు.. అలాంటి వేడుకే ఇది అని అన్నారు. కథల ఎంపికలో ఒక సినిమాకు మరోసినిమాకు పొంతన లేకుండా ప్రయాణం చేస్తున్నారు వెంకీ అని అన్నారు. తన మల్లేశ్వరి నాకు ఇష్టమైన సినిమా అన్నారు. కుటుంబం ,



యాక్షన్ , ప్రేమ కథలు..ఇలా అన్ని రకాల సినిమాలుచేశారన్నారు. ఈ ప్రయాణం అప్రతిహతంగా సాగాలని కోరుకుంటున్నానని తెలిపారు. మేం కలిసి సినిమా చేయాలనేది తన కోరికగా , నా కోరిక కూడ మంచి కథ కుదిరితే నా సోదరుడు వెంకీతో సినిమా చేయటం అత్యంత ఆనందకర విషయం అవుతుందన్నారు. విక్టరీ వెంకటేష్ మాట్లాడుతూ, గురువు కె.రాఘవేంద్రరావు దర్శకత్వం వహించిన కలియుగ పాండవులుతోనా ప్రయణం స్టార్ట్ అయ్యిందన్నారు.. దాసరి నారాయణరావు, కె.విశ్వనాథ్ తదితర అగ్ర దర్శకులతో కలిసి పనిచేయటం అద్భుత అనుభవం అన్నారు. జనవరి 13న నా 75వ చిత్రం సైంధవ్ అందరినీ అలరిస్తుందనే నమ్మకం ఉందన్నారు. నా ప్రయాణంలో కుటుంబం అందించిన ప్రోత్సాహం ఎంతో గొప్పదని పేర్కొన్నారు. చిరంజీవిగారితో కలిసి త్వరలో సినిమా చేస్తానని అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు కె.,రాగవేంద్రరావు, నాని, రానా, సురేష్‌బాబు, అనిల్‌రావిపూడి, బాబీ, శైలేష్ కొలను, శ్రీవిష్ణు, బ్రహ్మానందం, ఆలీ, నిఖిల్, విశ్వక్ సేన్, అడివిశేష్, దామోదర ప్రసాద్, విజయ్‌భాస్కర్, ముప్పలనేని శివ, భీమనేని శ్రీనివాసరావు, బెల్లంకొండ సురేష్, రామ్ ఆచంట, గోపీ ఆచంట, టీజీ విశ్వప్రసాదన, అభిషేక్ అగర్వాల్, వివేక్ కూచిభొట్ల, వెంకట్ బోయనపల్లి, ఆర్య, శ్రద్ధా శ్రీనాథ్, రుహానీశర్మ , ఆండ్రియా, సైంధవ్ టీం తదితరులు పాల్గొన్నారు.

దర్శకుడు రవికాంత్ పేరేపు దర్శకతనంలో రోషన్ కనకాల హీరోగా పరిచయం అవుతున్న చిత్రం బబుల్‌గమ్.. మానస చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. ఈచిత్రం డిసెంబర్ 29న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరో రోషన్ కనకాల మీడియాతో మాట్లాడారు..



# అదే నా కల..!

**హీరో కావాలనే ఆలోచన మీదా? పేరెంట్స్‌దా?**

నాదే.. చిన్నప్పటి నుంచి నటుడు కావాలనేది నా కోరిక.. సినిమానుముందుకు తీసుకెళ్లే హీరోగా చేయాలనే నా కోరిక ఎప్పటినుంచో ఉండేది..అలా దర్శకుడు రవికాంత్‌ను కలవటం, ఆయనకి నాతో సినిమా చేయాలని అన్పించటంతో ఈప్రయాణం మొదలైంది.

**హీరో కావాలనే ఆలోచన మీదా? మీ అమ్మానాన్నలదా?**

నాదే..చిన్నప్పటి నుంచి నటుడు కావాలనేది నా కోరిక.. సినిమాను ముందకు తీసుకెళ్లే కథానాయకుడిగా చేయాలనే కోరిక ఎప్పటినుంచో ఉండేది.. అలా దర్శకుడు రవికాంత్‌ను కలవటం, ఆయనకి నాతో సినిమా చేయాలని అన్పించటంతో ఈ ప్రయాణం మొదలైంది.

**మీ తాతయ్య ఎంతో మందికి నటనలో శిక్షణ ఇచ్చేవారు కదా.. ఆ రకంగా నటనపై ఆసక్తి ఏర్పడిందా?**

నా బాల్యం అంతా దాదాపుగా తాతగారి యాక్టింఘ్ ఇన్‌స్టిట్యూట్‌లోనే గడిచింది. మేం ఫస్ట్ ఫ్లోర్‌లో ఉంటే ఇన్‌స్టిట్యూట్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉండేది.. సబ్ కాన్షియస్‌గా దాని ప్రభావం ఉంటుంది.. అయితే నాకు చిన్నిప్పటి నుంచి యాక్టింగ్ అంటే ఇష్టం.. అది తెలియని ఒక థ్రిల్ ఇస్తుంది... దాన్ని చేజ్ చేసుకుంటూనే ఇప్పటి వరకూ వచ్చాను.. ఇలాను కొనసాగిస్తాను.

**నటనలోశిక్షణ తీసుకున్నారా?**

తాతగారి దగ్గర రెండు నెలలపాటు శిక్షణ తీసుకున్నాను. తర్వాత లాస్ ఏంజిల్స్ లో ఒక కోర్సు పూర్తిచేశాను. పాండిచ్చేరిలో ఒక కోర్సు చేవాను.. అలాగే నాన్నతో చర్చించి కొనిన ప్రాక్టీస్ చేస్తుంటాను.

**మీకు నచ్చే జోనర్?.కొత్తగా చేయబోయే ప్రాజెక్టుల గురించి?**

ప్రత్యేకమైన జోనర్ అంటై ఏమీ లేదు.. మంచిసినిమా ఏదైనా ఇష్టం.. ప్రేక్షకులను ఎంగేజ్ చేసి ప్రతిసినిమా ఇష్టం . కథలు వింటున్నారు. నా దృష్టి అంతా బబుల్‌గమ్ విడుదల పైనే ఉంది.



లేటెస్ట్ ఫొటో షూట్: యాషికా ఆనంద్

# థమన్‌చే 'రోటి కపడా రొమాన్స్' వీడియో సాంగ్

ప్రముఖ నిర్మాత లక్కీ మీడియా అధినేత బెక్కెం వేణుగోపాల్, సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం రోటి కపడా రొమాన్స్... హర్ష నర్రా, సందీప్ సరోజ్, సుప్రత్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్భూ చౌదరి హీరో, హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈచిత్రానికి విక్రమ్‌రెడ్డి దర్శకుడు.. ఇటీవల విడుదల అయిన ఫస్ట్ డోస్ (టీజర్)కు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈచిత్రం సెకండాఫ్‌లో భాగంగా . ఈసినిమాలోని అరెరె అరిరె.. లిరికల్ వీడియోను విడుదలచేశారు. ఆర్‌ఆర్ ధ్రువన్ సంగీతం అందించారు. ఈ పాటకు రఘురామ్



సాహిత్యం సమకూర్చారు.. కపిలన్ ఆలపిం చారు.. ఈసందర్భంగా థమన్ మాట్లాడారు. ఇదొక వైవిధ్యమైన కథాంశంతో రూపొందు తోంద ని తెలిపారు. యూత్‌ఫుల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా కన్పి స్తోంది. కాగా పాటతోపాటు చిత్రం కూడ హిట్ అవ్వాలని కోరు కుంటు న్నానని అన్నారు. తమన్‌చే ఈ పాట విడుదల కావటం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు మాట్లాడుతూ, తమన్‌గారు మా పాటను విడుదల చేయటం ఆనందంగా ఉందన్నారు. ఇదొక శుభసూచకంగా భావిస్తున్నామని తెలిపారు.. ఈచిత్రం నలుగురు స్నేహితుల మధ్య కథ అన్నారు.. వారి స్నేహం, ప్రేమ, భావోద్వేగాలు ఉంటాయన్నారు. అభిరుచి గల నిర్మాత బెక్కెం వేణుగోపాల్‌తో కలిసి సృజన్ కుమార్ బొజ్జా ఈచిత్రాన్ని రాజీపడ కుండా నిర్మించారని తెలిపారు.. అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుం టుందని నమ్మకంగా చెబుతున్నారు.

# 'పొట్టేల్' గుర్తుండిపోయేలా ఉంటుంది

తొలి ఇండిపెండెంట్ చిత్రం బంధం రేగడ్‌తో విమర్శకుల ప్రశంసలు అందుకున్న దర్శకుడు సాహిత్ మోత్ఖురి రెండో చిత్రం సవారీ..తో బాక్సాఫీసుప వద్ద హిట్ అందుకున్నారు. ఇపుడు తన మూడవ చిత్రం రాబోతోంది.. నిషా ఎంటర్‌టైన్ మెంట్స్‌పై నిశాంత్‌రెడ్డి కుడితి, ప్రజ్ఞ సన్నిధి క్రియేషన్స్‌పై సురేష్‌కుమార్ బడిగే నిర్మించారు.. ఈచిత్రంలో యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల ప్రధాన పాత్రల్లో నటించారు.. ఈ రెండు



బ్యానర్‌ల నుంచి ప్రొడక్షన్ నెంబర్ 1గా వస్తున్న ఈచిత్రానికి పొట్టేల్ అనే టైటిల్ ఫిక్స్ చేశారు.. ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్ ద్వారా టైటిల్‌ను లాంచ్ చేశారు... గ్రామీణ నేపథ్యంలో బోనాల ఉత్సవాలు, వేడుకల్లో మేకను బలి ఇవ్వటం, జోగిని రంగం ప్రదర్శించంటం వంటి వేడుకలను ఎమోషన్ పోస్టర్ ఆసక్తిగా ప్రజెంట్ చేసింది.. యూనిక్ కంటెంట్‌తో మోషన్ పోస్టర్ చాలా ఇంపాక్ట్‌ను క్రియేట్ చేసింది... యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల దంపతులుగా ఉత్సవాల్లో క్రతవులు నిర్వహిస్తూ కుమార్తెతో కలిసి కన్పించటం క్యూరియాసిటీని పెంచింది. ప్రణయ్ రెడ్డి వంగా మాట్లాడుతూ, పొట్టేల్ ఫస్ట్‌లుక్ వీడియో చాలా ఇంపాక్ట్‌ఫుల్‌గా ఉందన్నారు. ఈసినిమా షూటింగ్ చూడటానికి వికారాబాద్ వెళ్లానని, ప్రేక్షకులకు ఒక మంచి కథను చూపించానికి టీంయూనిట్ చాలా కష్టపడి పనిచేసిం దన్నారు.. తప్పకుండా ఈసినిమా అందరికీ నచ్చి పెద్ద విజయం సాధిస్తుందని అన్నారు.. యువచంద్ర బంధం రేగడ్‌లో చాలా చక్కని నటన కనబర్చారన్నారు. కార్యక్రమంలో అనన్య నాగల్ల, యువ చంద్ర కృష్ణ, దర్శకుడు సాయి సాహిత్, నిర్మాతలు నిశాంత్, సురేష్ తదితరులు మాట్లాడారు. యూనిక్ యాక్షన్ ఎంటర్ టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రానికి శేఖర్ చంద్ర సంగీతం అందిస్తున్నారు.

# కోలీవుడ్ స్టార్ హీరో విజయ్‌కాంత్ కన్నుమూత



ప్రముఖ కోలీవుడ్ నటుడు, డిఎంకె పార్టీ నాయకుడు విజయకాంత్ (71) గురువారం ఉదయం కోవిడ్-19 తో మృతిచెందారని కుటుంబ సభ్యులు తెలిపారు. గతనెలలో చెన్నైలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో ఆరోగ్య సమస్యల తో చికిత్స పొందుతున్న ఆయన కోవిడ్- 19కి సంబంధించిన టెస్టు నిర్వహించారు.. పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది... దీంతో రెండు రోజుల క్రితం చెన్నైలోని అంతర్జాతీయ హాస్పిటల్‌లో ఆయన చేరారు. వ్యాధకి వ్యతిరేకంగా పోరాడి కన్నుమూశారు.. 1079లో చిత్ర పరిశ్రమలో తన ప్రయాణాన్ని ప్రారంభించిన విజయ్ కాంత్ ఇనిక్కుం ఇలామై చిత్రంలో విలన్‌గా నటించారు.. తనదైన ముద్ర వేశారు.. 150కి పైగా సినిమాల్లో ఆయన హీరోగా నటించారు. ఆయన చాలా మందికి ఇష్టమైన వ్యక్తిగా నిలిచారు. కెప్టెన్ ప్రభాకర్, శివప్పు మల్లి, అమ్మన్ కోవిల్ కిజకాలే వంటి ప్రముఖ చిత్రాలు ఆయన అపారమైన ప్రేక్షకాదరణను తెచ్చిపెట్టాయి.

**ప్రముఖుల సంతాపం:**

కోలీవుడ్ నటుడు, డిఎంకె పార్టీ అధ్యఉడు విజయ్‌కాంత్ మృతికి సినీపరిశ్రమలకు చెందిన పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. ఇదిలా ఉండగా, గురువారం తమిళనాడులోని అన్ని సినిమా థియేటర్లలో ప్రదర్శనలను రద్దుచేశారు. 1952 ఆగస్టు 25న మధురైలో జన్మించిన విజయ్‌కాంత్ 2005 సెప్టెంబర్ 14న డిఎండికె పార్టీని స్థాపించిన సంగతి తెలిసిందే.. 2005లో తొలిసారిగా ఆయన ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2011లో ప్రతిపక్ష నేతగా నిలిచారు.. విజయ్ కాంత్, మధుర విరన్ లో చివరిసారిగా (2018)లో కన్పించారు.. విజయ్ కాంత్‌కు ఇద్దరు కుమారులు ఉన్నారు.. యాక్షన్ హీరోగా విజయ్‌కాంత్‌కు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు, తెలుగులో కూడ ఆయన సినిమాలు చాలానే విడుదల అయ్యాయి... ఆయన మృతికి సినీపరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు, నటులు సంతాపం తెలియజేశారు. ప్రముఖ25.8.1952లో మధురైలో జన్మించారని తెలిపారు.. నటుడిగా 100కు పైగాసినిమాల్లో నటించారని తెలిపారు. తెలుగు, హిందీ, భాషల్లో కూడ ఆయనచిత్రాలు వచ్చా యన్నారు. విజయ్‌కాంత్ గారి 100వ చిత్రం కెప్టెన్ ప్రభాకర్ అన్ని భాషల్లో బ్లాక్‌బస్టర్ అయ్యిం దన్నారు. ఆయన ది సౌత్ ఇండియన్ ఫిల్మ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్, చెన్నైలో 2000-2006 మధ్య కాలంలో అధ్యక్షునిగా ఉన్నారని పేర్కొన్నారు. విజయ్ కాంత్ మరణానికి సంతాపం తెలియ జేస్తున్నామని తెలిపారు. ఈమేరకు తెలుగుచలనచిత్ర వాణిజ్య మండలి గౌరవ కార్యదర్శి దామోదర్ ప్రసాద్, తెలుగు చలన చిత్ర మండలి గౌరవ కార్యదర్శి టి.ప్రసన్నకుమార్,మూవీ ఆర్టిస్ట్ అసోసి యేషన్ ఉపాధ్యక్షుడు మాదాల రవి సంతాపం తెలిపారు.

**సినీరంగానికి కెప్టెన్ విజయ్‌కాంత్: 'మా ఎపి' సంతాపం:**

సినీరంగంలో కెప్టెన్ స్థాయికి సంచలన నటుడు, తమిళ హీరో విజయ్‌కాంత్ ఎదిగారని మా ఎపి వ్యవస్థాకుడు ,దర్శకుడు దిలీప్‌రాజా పేర్కొన్నారు.. గురువారం విజయకాంత్ సంతాప సభను మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ నిర్వహించింది.. ఒకవైపు సినిమాల్లో రాణిస్తూ, మరోవైపు స్వయంగా తమిళనాడులో డిఎంకె పార్టీని స్థాపించి రాజకీయాల్లోనూ ఎదిగిన ప్రతిభాశాలి అని నివాళులర్పించారు.. ఆయన మృతికి మా ఏపి సానుభూతి వ్యక్తం చేస్తున్నట్టు దిలీజ్ రాజా తెలిపారు.

# 'సెటిల్‌మెంట్' విశేషాలు



సెటిల్ మెంట్ టైటిల్‌తో సినిమా తెనాలిలో రూపొందుతోంది.. జర్నలిస్టు జర్నీ గా సినిమాను రూపొందిస్తున్నట్టు దర్శకుడు అచ్చున శ్రీనివాస యాదవ్ తెలి పారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.. ఇది ఒక కలం కథ అన్నారు. కాలచక్రంలో కన్పిస్తున్న ఒక విలేకరి మానసిక వ్యధ అన్నారు. . భారత రాజ్యాంగం జర్నలిస్టులకు నాలుగోస్టేటస్ ఇచ్చిన నేపథనయంలో విలేకరుల బతుకు చిత్రాన్ని బ్లాక్ అండ్ వైట్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నిర్మిస్తున్నట్టు తెలిపారు. అందరూ కొత్తవాళ్లతోనే సెటిల్‌మెంట్ సిద్ధమవుతుందని తెలిపారు.. ఇందులో ఎంపిక చేసుకున్న నటీనటులు ఎవరికీ ఒక్క రూపాయి కూడ లంచం చెల్లించాల్సిన అవసరం లేదనానరున. కథలోని పాత్రల స్వభావం మేరకు టాలెంట్ ఉన్నవారని తాను స్వయంగా ఎంపిక చేసకుంటున్నట్టు తెలిపారు. జనవరిలో పూర్తిస్థాయిలో సినిమా చిత్రీకరణ తెనాలిన, గుంటూరు పరిసన ప్రాంతాల్లో జరుగుతుందని తెలిపారు. ముంబైకి చెందిన ఎస్‌విఎస్ ఫిలిమ్స్ ఫ్యాక్టరీ ఈసినిమాను నిర్మిస్తోందని వివరించారు. ఎస్బీవి రమణ, రచనా పర్యవేణ మరుధూరి రాజా కథ, స్క్రీన్‌ప్లే దర్శకత్వంగా శ్రీనివాస్ యాదవ్ వ్యవహరిస్తున్నారు.








పూర్ణాహుతి నిర్వహిస్తున్న దృశ్యం

# శివకామసుందరి నటరాజ స్వామివార్ల నగరోత్సవం ఆర్ద్రోత్సవాలు పరిపూర్ణం

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ శివకామసుందరి నటరాజస్వామివార్ల ఉత్సవాలు గురువారం ఉదయం నిర్వహించిన పూర్ణాహుతితో పరిపూర్ణం అయ్యాయి. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లకు గురువారం పలు వైదిక కార్యక్రమాలతో పూజలందించిన అర్చకస్వాములు సాయంసంధ్యాకాలంలో కమనీయంగా నగరోత్సవాన్ని నిర్వహించారు. శ్రీ స్వామి అమ్మవార్లకు అడుగడుగునా భక్తులు పూలు, పండ్లు, టెంకాయలతో ఎదురేగి హారతులతో స్వాగతం పలికి మొక్కుకున్నారు.

– పూజాసామాగ్రి విరాళం:

దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ క్షేత్రపాలక అభయాంజనేయస్వామి వారికి బంగారు కవచం, మకర తోరణం, శ్రీ అపరాజితా దేవి అమ్మవారికి వెండి కవచం మరియు ఇతర పూజా సామాగ్రిని తూర్పుగోదావరి జిల్లాకు చెందిన పెరవలి మండలం కండవల్లి గ్రామస్థులు భూపతిరాజు వరాహ వెంకట సూర్యనారాయణరాజు, హైమవతి సూర్యకుమారిలు గురువారం విరాళంగా అందజేశారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. అలాగే వారందంచిన పూజాసామాగ్రికి అర్చక పండితులు పూజలు నిర్వహించి శ్రీ స్వామి, అమ్మవార్లకు అలంకరించారు.

– దుర్గమ్మ సేవలో ఏపి స్పెషల్ ఛీఫ్ సెక్రటరి:

రాష్ట్ర స్పెషల్ ఛీఫ్ సెక్రటరి ప్రశాంత్‌భూషణ్ గురువారం దుర్గమ్మను దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు, తదుపరి దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.



# వైనాట్ 175 సాధనలో భాగంగా అభ్యర్థుల మార్పు

## - పెనుకొండ నుంచి పోటీ చేయబోతున్నా: మంత్రి ఉషాశ్రీ చరణ్

**అనంతపురం సిటీ, డిసెంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో** రానున్న ఎన్నికలోల వై నాట్ 175 సీట్ల సాధనలో భాగంగానే అభ్యర్థుల మార్పులు చేర్పులు జరుగుతున్నాయని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో తాను పెనుకొండ నియోజకవర్గం నుంచి పార్టీ అధిష్టానుసారం పోటీ చేయబోతున్నట్లు ఆమె స్పష్టం చేశారు. అనంతపురం నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో గురువారం ఆమె విలేకర్ల సమావేశం నిర్వహిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సామాజిక న్యాయం ప్రతికులానికి జరగాలన్నదే ముఖ్యమంత్రి ఐవెస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పమన్నారు. అందులో భాగంగానే అనేకమంది అభ్యర్థుల మార్పులు చేర్పులు జరుగుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి సారి నా ఎస్సీ, ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ అంటుంటారని, ప్రతి కులానికి ఒక రెప్రజంటేటివ్ చట్టసభల్లో ఉండాలన్నదే సీఎం జగన్ సంకల్పమన్నారు. రాష్ట్రంలో వై నాట్ 175 నినాదాన్ని సాకారం చేయడంలో భాగంగా ప్రజా సంక్షేమ పాలన మరోమారు తీసుకురావడానికై మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి రావాలన్న రాష్ట్రప్రజల ఆకాంక్ష మేరకు సంక్షేమం, అభివృద్ధి అన్ని నియోజకవర్గాల్లో రావాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమన్నారు. అందులో భాగంగానే కళ్యాణదుర్గం నియోజకవర్గం నుంచి వాల్మీకులకు స్థానం కల్పించబోతున్నారన్నారు. పెనుకొండ ను ంచి తాను పోటీ చేస్తానని స్పష్టం చేశారు. 2014, 2019 ఎన్నికల్లో కళ్యానదుర్గం నుంచి పోటీ చేశానని తనను ఆదరించిన ఆ ప్రాంత ప్రజలకు కృతజ్ఞతతో రుణపడి ఉంటానన్నారు. క ళ్యాణదుర్గం ప్రజలు అభివృద్ధికి సహకరించాలన్నారు. అధిష్టానం చెప్పిన మాట మేరకు సంతోషంగా కొత్త బాధ్యతలను తీసుకొనబోతున్నామన్నారు. దేవుని దయ సీఎం జగన్ ఆశీస్సులు ప్రజా బలం, చట్టానిన , నేను నమ్మిన సిద్దాంతం అన్నారు. ఎక్కడికి వెళ్లినా జగనన్న ఆశీస్సులు ఉంటాయని, ప్రజలంతా మళ్లీ జగన్ రావాలని ఆశిస్తున్నారన్నారు. తాము నిమిత్త మాత్రులని జగన్‌ని చూసే తమను ప్రజలు ఆదరిస్తారని స్పష్టం చేశారు. బిసిల రాజ్యాధికారం సిఎం జగనన్నతోనే సాధ్యమన్నారు. ఇప్పటికే బిసిలకు అనేక కార్పోరేషన్లు ఏర్పాటు చేసి వాటికి పాల్పక వర్గాలు ఏర్పాటు చేసి బిసిల పట్ల ఉన్న చిత్తశుద్ధిని చాటుకున్నారన్నారు. వంద శాతం జెండా, అజెండా సీఎం జగన్‌నిర్ణయం మేరకు ఉంటుందన్నారు. సామాజిక న్యాయాన్ని జగన్‌తోనే సాధ్యమవుతుందన్నారు. జిల్లాలోని మిగిలిన నియోజకవర్గాలకు అభ్యర్థులు ఎవరన్నది అధిష్టానం ఒకటి రెండు రోజుల్లో ప్రకటిస్తుందన్నారు.

# వైఎసార్సీ ప్రభుత్వంలో పేదల స్థితిగతులు మెరుగుపడ్డాయి : మంత్రి నాగార్జున

**విజయవాడ(గన్నవరం), డిసెంబర్ 28, ప్రభాతవార్త :** తమ ప్రభుత్వ పాలనలోనే పేదప్రజల స్థితిగతులు, ఆర్థిక పరిస్థితులు మెరుగు పడ్డాయని మంత్రి మెరుగ నాగార్జున తేల్చిచెప్పారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ చేపట్టిన సామాజిక సాధికార బస్సుయాత్ర గురువారం సాయంత్రం పెనమలూరు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి ఆద్వర్యంలో కంకిపాడులో నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన నాగార్జున సభనుద్దేశించి మాట్లాడుతూ సామాజికసాధికార యాత్రను చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించాలన్నారు. దేశంలో ఎందరో నాయకులు సామాజికసాధికారత కోసం ఉద్యమాలు చేసరని, కాని వారి కలలు ఇప్పుడు జగన్ ప్రభుత్వంలో సాకారం అవుతున్నాయని కొనియాడారు. జగన్ పాలనలో రాష్ట్రంలో బిసి,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ వర్గాలు ధైర్యంగా బతుకుతున్నారని పేర్కొన్నారు. పేదవాడి ఇంటి తలుపు తట్టి సంక్షేమపథకాలు అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. పేదపిల్లలకు ఇంగ్లీషు మీడియం విద్యాభోధన అందించామన్నారు. ఆరోగ్యశ్ర పరిమితిని రూ.5లక్షల నుండి రూ.25లక్షలకు పెంచిన సంగతి గుర్తు చేసారు. రాష్ట్రవ్యాప్తంగా 31లక్షల ఇళ్ళపట్టాలు ఇస్తే అందులో 80శాతం బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకే ఇచ్చామని చెప్పారు. రాజధానిలో పేదలకు ఇళ్ళస్థలాలు ఇస్తుంటే చంద్రబాబు అడ్డుపడ్డాడని ఆరోపించారు. పేదలు అందరూ కలిసికట్టుగా ఉండి జగన్‌మోహనరెడ్డిని మరోసారి అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ రాష్ట్రమంత్రి వర్గంలో 25మంది మంత్రులు ఉంటే అందులో 17మంది బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలే ఉన్నారని చెప్పారు. వర్ల రామయ్యకు రాజ్యసభ పదవి ఇస్తానని చెప్పిన చంద్రబాబు దానిని కనకమేడల రవీంద్రకుమార్‌కు అమ్ముకున్నాడని ఆరోపించారు. జగన్ మోహన్‌రెడ్డి రాజ్యసభ పదవులు ఎక్కువ శాతం బలహీనవర్గాల వారికే ఇచ్చారని తెలిపారు. 50శాతం నామినేటెడ్ పోస్టులు బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు దక్కేలా చట్టం చేసి వారికి పదవులు దకే ్కలా చేసిన గొప్పవ్యక్తి జగన్ అని కొనియాడారు. రైతుల్నీ, డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తానని మోసం చేసిన వ్యక్తి చంద్రబాబునాయుడని ఆరోపణల వర్షం కురిపించారు. నిరుద్యోగభృతి, ఇంటికో ఉద్యోగం ఇస్తానని మోసం చేసారని మండిపడ్డారు. యంపి మోపిదేవి వెంకటరమణ మాట్లాడుతూ ఓటుబ్యాంకుకే పరిమితమైన వర్గాలను సమాజంలో తలెత్తుకు తిరిగేలా చేస్తున్న మహనీయుడు జగన్ అని ప్రశంసల వర్షం కురిపించారు. రూ.2.50లక్షల కోట్లు నేరుగా ప్రజలకు అందించిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యేలు కైలే అనీల్‌కుమార్, సామినేని ఉదయభాను, హాఫీజ్‌ఖాన్, యంపి అయోధ్యరామిరెడ్డి, ఎమ్మెల్సీలు పోతుల సునీత, మర్రి రాజశేఖర్, జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారిక, తదితరులు ప్రసంగించారు. ముందుగా పెనమలూరులో ప్రెస్‌మీట్ నిర్వహించిన నాయకులు అనంతరం ర్యాలీగా సభకు చేరుకున్నారు. యువకులు బైక్‌ర్యాలీ నిర్వహించారు.

# విజయవాడలో జనవరి19న అంబేద్కర్ విగ్రహావిష్కరణ : సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో అంబేద్కర్ విగ్రహాన్ని జనవరి నెల19న ప్రారంభిస్తున్నట్లు ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు,గురువారం ఆయన ఈ విషయాన్ని వెల్లడిస్తూ విజయవాడను అంబేద్కర్ విగ్రహం విశ్వనగరంగా మారుస్తుందన్నారు.సామాజిక న్యాయానికి ప్రతిరూపంగా 125 అడుగుల ఈ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నామన్నారు.ఇందుకు రూ.404 కోట్లు వ్యయం చేసామన్నారు.ఈ విగ్రహా ఆవిష్కరణ,ప్రాధాన్యతపై సచివాలయం స్దాయి నుంచి రాష్ట్ర స్దాయి వరకు ప్రతి సచివాలయం పరిధిలో కుడా సమావేశాలు ఏర్పాటు చేసి ప్రచారం చేయాలన్నారు.

ప్రతి సచివాలయం నుంచి 5 మంది అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవానికి ఆహ్వానించాలన్నారు.ప్రతి మండలం కేంద్రం నుంచి ప్రతే ్యక బస్సులను విగ్రహావిష్కరణకు ప్రత్యేక బస్సులు నడుపుతామన్నారు,

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో గురుదక్షిణామూర్తికి షోడశాభిషేకాలు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 28 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్య వేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్ల ప్రధాన ఆలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. ఇక్కడి క్షేత్రపాలకుడు గురుదక్షిణామూర్తియే అంటారు. ఈ నేపథ్యంలో ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. అలాగే ప్రతి గురువారం స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించటం నిత్య పూజలుగా ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యం ధార్మిక కార్యక్రమాలతో పునీతమౌతుంది. ఏ రోజు కా రోజు నిత్యసేవలతో స్వామి అమ్మవార్లు భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు వేలాది మంది భక్తులు తరలి వస్తుండగా పలు సేవలు భక్తులను ఆధ్మాత్మిక చింతనలో విలీనం చేస్తున్నాయి. శ్రీకాళహస్తీశ్వరాలయంలో కంచుగడప నుంచి ప్రవేశిస్తూనే మొట్టమొదట దర్శనమిచ్చేది. గురుదక్షిణామూర్తి. ఇక్కడ దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాలజిల్లుతున్నారు. ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణ ఉంది. తమిళనాడునుంచి భక్తులు విశేష సంఖ్యలో వస్తారు. ఉభయదారులుగా కూడా ఉన్నారు.

# జగన్ రెడ్డికి ఓటు అడిగే నైతిక హక్కు లేదు

## - రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట (గండేపల్లి), డిసెంబర్ 28, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ్డకి ఓటు అడిగే నైతిక హక్కు లేదని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ్ట ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అన్నారు. కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం ఇర్రిపాక శివాలయం వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాడుకుని వదిలేయడం జగన్‌రెడ్డి నైజం తన సొంత ప్రయోజనాల కోసం ఎవరినైనా బలిపెట్టడం అతని లక్షణం అని చెప్పేదొకటి చేసేదొకటి విశ్వసనీయత లేని వ్యక్తి జగన్ రెడ్డి అని 57 నెలల పరిపాలనా కాలంలో స్పష్టమైందని అన్నారు. తన స్వార్థం , అధికారం కోసం తన చెల్లిని, తల్లిని వాడుకుని వదిలేసిన వ్యక్తి అన్నారు. జైల్లో ఉన్నప్పుడు పార్టీని బతికించిన చెల్లి పాదయాత్ర తల్లి ప్రజల్లో తిరిగి తనకు అధికారం కట్టబెడితే వారిద్దరిని వాడుకుని వదిలేసిన వ్యక్తి అని ఆరోపించారు. తల్లికి చెల్లికి తీరని ద్రోహం చేశాడని అన్నారు. అదేవిధంగా అధికారంలో రాకముందు ప్రతీ సంవత్సరం నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ విడుదల చేశానని మోసం చేశారన్నారు. అక్క చెల్లెమ్మలకు మద్య నిషేదం చేస్తానని చెప్పి మద్యం ఏ ప్రభుత్వం వచ్చినా నిషేదించలేని స్థాయిలో మద్యంపై 25వేల కోట్లు 25 సంవత్సరాలకు తాకట్లు పెట్టాడని అన్నారు. రాష్ట్రంలో సంపద సృష్టించ వల్సిన వ్యక్తి రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా మార్చి రాష్ట్రంలో సంపదంతా దోచుకుంటూ తన తాడేపల్లి ప్యాలస్‌లో దాచుకుంటున్నాడని అన్నారు. ఇసుక, గనులు, మట్టి, మద్యం ద్వారా రాష్ట్రాన్ని దోచేసున్నాడని అన్నారు. రైతులను, బీసీలను, అంగన్వాడీ వర్కర్లను, ఆశావర్కర్లను, టీచర్లను, మోసం చేయటమే కాకుండా తను గొప్పగా చెప్పుకునే వాలంటీర్లను కూడా మోసం చేశాడని అన్నారు. ఇటువంటి వ్యక్తి రాష్ట్రాన్ని పరిపాలించే నైతిక హక్కు లేదని అందుకే రేపు రాబోయే రోజుల్లో ప్రజలందరూ తిరస్కరించి రేపు రాబోయే ఎన్నికల్లో ఒక విజినరీ నాయకుడు చంద్రబాబును పోరాటయోధుడు పవన్ కళ్యాణ్‌ను ఆశీర్వదించి టిడిపి, జనసేన సంకీర్ణ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త కొండబాబు, మండపాక అప్పన్న దొర, జ్యోతుల సత్యమూర్తి, మురా సత్తిబాబు, జ్యోతుల వీరభద్రరావు, గొట్టుముక్కల రఘురామరాజు తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ అరెస్ట్‌కు అనుమతినివ్వాలంటూ హైకోర్టులో సిఐడి పిటిషన్‌పై విచారణ వాయిదా

**విజయవాడ,డిసెంబరు 28, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ మాజీ మంత్రి నారా లోకేష్ రెడ్‌బుక్ పేరుతో బెదిరిస్తున్న అంశంపై సీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం విజయవాడ ఏసీబీ కోర్టులో విచారణ జరిగింది.లోకేష్‌ను ఆయా కేసుల్లో సీఐడీ నిందితునిగా చేర్చింది. అనుచిత వ్యాఖ్యలు నేపథ్యంలో ఆయనను అరెస్ట్ చేయడానికి అనుమతించాలని సీఐడీ ఏసీబీ కోర్టును అభ్యర్థించింది.ఈ కేసులో ఏసీబీ కోర్టు తదుపరి విచారణ జనవరి 9కి వాయిదా వేసింది. నారా లోకేష్ తన పరిధి మీరి ఆయన,మాజీ సీఎం చంద్రబాబుపై నమోదు చేసిన సీఐడీని దూషిస్తున్నారని సీఐడీ అభియోగిస్తోంది.రెడ్ బుక్‌లో సీఐడీ అధికారుల పేరులు రాసామని, వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

# వాణిజ్యం

## రేఖా ఝున్‌ఝున్‌వాలా లాభం రూ.14,428 కోట్లు..

**ముంబై, డిసెంబరు 28:** 2023లో రేఖా ఝున్‌ఝున్‌వాలా పోర్ట్ ఫోలియో అత్యద్భుతమైన రాబడులను అందించింది. వాస్తవానికి ఈ కాలంలో ఆమె మొత్తం పెట్టుబడుల నుంచి రూ.14,428 కోట్లను ఆర్జించింది. ఈ క్రమంలో ప్రధానంగా టాటా మోటార్స్, టైటాన్ కంపెనీల నుంచి అత్యధికంగా రాబడులను అందుకుంది. అలాగే లిస్టింగ్ తర్వాత కాంకర్డ్ బయోటెక్ పెట్టుబడులు కూడా బలమైన రాబడులను అందించడం అధిక లాభాలకు తోడ్పడింది. ట్రెడిండ్లిన్లో అందుబాటులో ఉన్న డేటా ప్రకారం ఝున్‌ఝున్‌వాలా పెట్టుబడుల విలువ చివరిగా రూ.48,108.40 కోట్లుగా ఉన్నట్లు వెల్లడైంది. ఇది 2022 చివరి నాటి విలువ రూ.33,518 కోట్ల కంటే 43.53శాతం అధికంగా చెప్పుకోవచ్చు. టైటాన్ కంపెనీలో సెప్టెంబర్ 30 నాటికి 5.37 శాతం వాటాను కలిగి ఉండగా,



దాని విలువ రూ.17,731.90 కోట్లుగా నిలిచింది. ఇక టాటా మోటార్స్ షేర్లు 88.96శాతం పెరుగుదల కారణంగా మంచి రాబడిని ఆమె అందుకున్నారు. ఆగస్టు 18న జాబితా అయిన కాంకర్డ్ బయోటెక్ కంపెనీలో 2004 నుంచే ఝున్‌ఝున్‌వాలా ఫ్యామిలీకి పెట్టుబడులు ఉన్నాయి. లిస్టింగ్ గెయిన్స్ అధికంగా పొందారు. ఇదే క్రమంలో వారు మెట్రో బ్రాండ్స్, క్రిసిల్, కెనరా బ్యాంకు, ఫోర్టిస్ హాస్పిటల్స్, ఎన్సీసి, ఇండియన్ హోటల్స్ కంపెనీల్లోని పెట్టుబడులు కూడా 40-85 శాతం మధ్య రాబడులను అందించాయి. అయితే ఈ క్రమంలో కేవలం స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ మాత్రమే 8.74శాతం నెగెటివ్ రాబడిని అందించింది.

## జొమాటోకు రూ.402 కోట్ల టాక్స్ నోటీసులు..

**ముంబై, డిసెంబరు 28:** ఇటీవలి కాలంలో అనేక స్టార్టప్ కంపెనీలకు టాక్స్ అధికారుల నుంచి నోటీసులు వస్తున్నాయి. వందలు, వేల కోట్లలో టాక్స్ చెల్లించాలంటూ నోటీసులు రావడంపై సదరు కంపెనీలు షాక్‌కి గురవుతున్నాయి. తాజాగా ఈ క్రమంలో ఫుడ్ డెలివరీ స్టార్టప్ జొమాటో సైతం 401.70 కోట్ల రూపాయలు చెల్లించాలంటూ నోటీసులు అందాయి.



దీపేందర్ గోయల్ నడుపుతున్న స్టార్టప్ అక్టోబరు 29, 2019 నుంచి మార్చి 31, 2022 మధ్యకాలానికి పెనాల్టీ, వడ్డీలతో కలిపి ఈ మొత్తాన్ని చెల్లించాలని టాక్స్ అధికారుల నుంచి డిమాండ్ నోటీసులు రావడం సంచలనంగా మారింది. దీనిపై పన్ను అధికారులు వివరణ కోరారు. వాస్తవానికి టాక్స్ అధికారులు క్లెయిమ్ చేస్తున్న మొత్తం డెలివరీ ఛార్జీల రూపంలో వసూలు చేసినవే. దీనిపై జొమాటో బిఎస్ఇకి వివరణ పంపుతూ కంపెనీ డెలివరీ బాయ్స్ తరపున ఆ మొత్తాన్ని వసూలు చేస్తుందని, దానిని నేరుగా సదరు డెలివరీ పార్ట్నర్ పొందినట్లు కంపెనీ స్పష్టం చేసింది. ఇది కంపెనీకి వచ్చిన ఆదాయం లేదా లాభం కానందున తాము ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని జొమాటో వివరణ ఇచ్చింది. ఈ క్రమంలో డెలివరీ పార్ట్నర్ నేరుగా కస్టమర్లకు తన సేవలను అందించారని కంపెనీకి కాదని వివరించింది. ప్రస్తుతం కేవలం పన్ను అధికారులు వివరణ మాత్రమే అడిగారు. ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోలేదని కంపెనీ వెల్లడించింది. టాక్స్ అధికారుల నోటీసులకు సరైన సమాధానం తమవద్ద ఉందని, దీనివల్ల కంపెనీకి ఎలాంటి నష్టం ఉండబోదని వారు తెలిపారు. ఈ వార్తల నేపథ్యంలో ఎన్ఎస్ఇలో స్టాక్ 2.64 శాతం నష్టపోయి రూ.123.75 వద్ద కొనసాగింది.

## ఆజాద్ ఇంజినీరింగ్ లిస్టింగ్ అదుర్స్..

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** ఆజాద్ ఇంజినీరింగ్ లిమిటెడ్ షేర్లు గురువారం స్టాక్ ఎక్చేంజీల్లో లిస్టయ్యాయి. ఇష్యూ ధర రూ.524తో పోలిస్తే బిఎస్ఇలో 35.49 శాతం ప్రీమియంతో రూ.710 వద్ద ట్రేడింగ్ ప్రారంభించింది. కంపెనీ మార్కెట్ విలువ రూ.4,219.19 కోట్లుగా నమోదైంది. ఐపిఒలో షేర్లు అలాట్ అయినవారు కనీసం 28 షేర్లకు రూ.14,672 పెట్టుబడిగా పెట్టారు. వారికి లిస్టింగ్‌లో ఒక్కో లాట్‌పై రూ.5,488 లాభం వచ్చింది. గత శుక్రవారం ముగిసిన ఆజాద్ ఇంజినీరింగ్ ఐపిఒకు 80.60 రెట్ల స్పందన లభించిన విషయం విదితమే. రూ.240 కోట్లు విలువ చేసే తాజా షేర్లతో



పాటు రూ.500 కోట్లు విలువ చేసే షేర్లను ‘ఆఫర్ ఫర్ సేల్’ కింద విక్రయించారు. ఐపిఒలో ధరల శ్రేణిని రూ.499-524గా నిర్ణయించారు. సమీకరించిన నిధులను మూలధన వ్యయం, రుణ చెల్లింపులు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నట్లు కంపెనీ తెలిపింది. ఏరోస్పేస్, రక్షణ, ఇంధన, చమురు పరిశ్రమలకు చెందిన కంపెనీలకు ఆజాద్ ఇంజినీరింగ్ తమ ఉత్పత్తులను సరఫరా చేస్తుంటుంది. జనరల్ ఎలక్ట్రిక్, హానీవెల్ ఇంటర్నేషనల్, మిట్సుబిషీ హెవీ ఇండస్ట్రీస్, సీమెన్స్ ఎనర్జీ, ఈటన్ ఏరోస్పేస్, ఎంఎఎన్ ఎనర్జీ సొల్యూషన్స్ వంటి ప్రముఖ కంపెనీలు ఆజాద్ ఇంజినీరింగ్‌కు కస్టమర్లుగా ఉన్నాయి. ఆజాద్ ఇంజినీరింగ్‌లో సచిన్ టెండూల్కర్, సైనా నెహ్వాల్, వివిఎస్ లక్ష్మణ్, పివి సింధు, నిఖత్ జరీన్ వంటి ప్రముఖ క్రీడాకారులకు వాటాలున్నాయి. లిస్టింగ్ తర్వాత టెండూల్కర్ పెట్టుబడి విలువ దాదాపు ఏడు రెట్లు పెరిగింది. ఈ యేడాది మార్చిలో ఆయన ఒక్కో షేరును రూ.2 ముఖ విలువ కలిగిన ఐదు షేర్లుగా విభజించింది. అలాగే ఒక్కో షేరుకు మరో ఐదు షేర్లను బోనస్‌గా జారీచేసింది. వీటన్నింటిని పరిగణనలోకి తీసుకుంటే టెండూల్కర్ షేర్లు 4.5లక్షలకుచేరాయి. ఫలితంగాఒక్కో షేరు సగటు కొనుగోలు ధర రూ.110గా ఉంది.

## ఫాక్స్‌కాన్ మరో రూ.460 కోట్లు పెట్టుబడులు


**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** తైవాన్‌కు చెందిన ఎలక్ట్రానిక్స్ తయారీ దిగ్గజం ఫాక్స్‌కాన్ భారత్‌లో మరో రూ.461 కోట్లు పెట్టుబడిగా పెట్టింది. బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న ‘ఫాక్స్‌కాన్ ప్రెసిషన్ ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్’లో ఈ పెట్టుబడులు చొప్పించినట్లు రెగ్యులేటరీ ఫైలింగ్‌లో కంపెనీ తెలిపింది. సింగపూర్‌లోని అనుబంధ సంస్థ ‘ఫాక్స్‌కాన్ సింగపూర్ ప్రైవేట్ లిమిటెడ్’ ద్వారా ఈ పెట్టుబడులు పెట్టినట్లు పేర్కొంది. ఒక్కో షేరుకు రూ.10 చొప్పున 46,08,76,736 షేర్లను సింగపూర్ ఫాక్స్‌కాన్ కొనుగోలు చేసినట్లు కంపెనీ తెలిపింది. ఫాక్స్‌కాన్ ప్రెసిషన్‌ను ఆరు నెలల క్రితం ఏర్పాటు చేసిన విష



యం విదితమే. మరోవైపు దేవనహళ్లిలోని ‘ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్’లో రూ.8,800 కోట్లతో అనుబంధ సంస్థను ఏర్పాటు చేస్తామని ఫాక్స్‌కాన్ గత జులై ప్రకటించింది. అందుకోసం 300 ఎకరాల స్థలాన్ని కూడా కొనుగోలు చేసింది. తొలిదశలో ఇక్కడ దాదాపు 50వేల మందికి ఉపాధి లభిస్తుందని అంచనా.

## అక్రమ ఫారెక్స్ ట్రేడింగ్‌పై ఆర్‌బిఐ సీరియస్..

**న్యూఢిల్లీ, డిసెంబర్ 28:** దేశంలోని చట్టవిరుద్ధమైన ఫారెక్స్ ట్రేడింగ్ నిరోధించేందుకు రిజర్వ్ బ్యాంకు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో అనేక సంస్థల జాబితాను విడుదల చేసింది. ఈ అక్రమ ఫారెక్స్ ట్రేడింగ్ కార్యక్రమాలకు బ్యాంకింగ్ ఛానెళ్లను దుర్వినియోగంకాకుండా ఉండేలా కఠినమైన చర్యల కోసం రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ప్రభుత్వం, బ్యాంకులతో చర్చలు జరుపుతోంది. దీనిపై సలహాలు సూచనలు కోరు తూ గత నెలలో లేఖ రాసింది. ప్రజలకు వీటిపై అవగాహనకల్పించాలని వారిని కోరింది. ఈ యేడాది ప్రారంభంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇద్దరు వ్యాపారులను అక్రమ కార్యకలాపాలకు సంబంధించి అరెస్టు చేసింది. అలాగే ఇప్పటి వర కు 75 సంస్థల జాబితాను అలర్ట్ జాబితాలో చేర్చింది. కోల్‌కతాకు చెందిన నిందితులు 180 బ్యాంకు ఖాతాలను నియంత్రించి, నిర్వ హిం చారని దర్యాప్తులో వెల్లడైంది. ఈ క్రమంలో రూ.120 కోట్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.



యాప్‌లతో సహా అనధికారిక ప్లాట్ ఫారమ్‌లలో ఫారెక్స్ లావాదేవీలు చేసే ఖాతాదారులపై బ్యాంకుల ద్వారా చాలా ఎక్కువ పరిశీలన ఉంటుందని ఒక అధికారి వెల్లడించారు. ఈ క్రమంలో ఫారెక్స్ లావాదేవీలు చేపట్టేందుకు అధికారం లేని ఫారమ్‌లు, వెబ్‌సైట్‌లను కలిగి ఉన్న 75 సంస్థల జాబితాను రిజర్వ్ బ్యాంకు వెల్లడించింది. సెంట్రల్ బ్యాంకు ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్-1999 ప్రకారం ఫారెక్స్‌లో డీల్ చేయడానికి అధికారం లేని 34 ఎంటిటీల ప్రారంభ జాబితాను విడుదల చేసింది.

## లాభాల్లో సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, డిసెంబరు 28:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిసాయి. అలాగే సరికొత్త జీవన కాల గరిష్టాలను అధిరోహించాయి. ఉదయమే ఉత్సాహంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు రోజంతా అదే ధోరణిని కొనసాగించాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు మన సూచీలకు దన్నుగా నిలిచాయి. మరోవైపు వచ్చే యేడాది వడీనడరేట్ల కోత ఉంటుందనే సంకేతాలు సూచీల ర్యాలీకి దోహదం చేస్తున్నాయి. చివరికి సెన్సెక్స్ 371పాయింట్లు పెరిగి 72,410 పాయింట్ల వద్ద నిలిచింది.



నిఫ్టీ కూడా 123.95 పాయింట్లు పెరిగి 21,778.70 పాయింట్ల వద్ద నిలిచింది. డాలర్‌తో మారకంలో రూపాయి విలువ రూ.83.17 వద్ద నిలిచింది. మహీంద్రాఅండ్‌మహీంద్రా, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, నెస్లే ఇండియా, టాటా మోటార్స్, ఐటిసి, భారతీ ఎయిర్‌టెల్, హిందుస్థాన్ యూనిలీవర్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, రిలయన్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎల్‌అండ్‌టి, విప్రో, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఏసియన్ పెయింట్స్, టిసిఎస్, ఇన్ఫోసిస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. బూబీ అండ్ మదర్ కేర్ ఉత్పత్తుల కంపెనీ ఫస్ట్‌క్రౌ మాతృసంస్థ బ్రెయిన్‌బీస్ సొల్యూషన్స్ లిమిటెడ్ ఐపిఒకి సన్నాహాలు చేసుకుంటోంది.

## ఫండ్స్ నామినీ పేరు నమోదుకు గడువు పెంపు..

**ముంబై, డిసెంబరు 28:** మ్యూచువల్ ఫండ్ ఖాతా నామినీల కోసం సెబి డిసెంబరు 31 వరకు గడువు ఉంచింది. ఇప్పుడు నామినీ పేరు నమోదుకోసం 30 జూన్ 2024 వరకు సమయం ఇచ్చింది. మ్యూచువల్ ఫండ్ ఖాతాదారులు తమ ఖాతాకు నామినీ పేరును నిర్ధారించుకోవాలి. నామినీని చేర్చకూడదనుకుంటే, నామినీ లేదని డిక్లరేషన్ దాఖలు చేయాలి. లేదంటే ఫండ్ ఫోలియోలు స్తంభింపచేయబడతాయి. మ్యూచువల్ ఫండ్ పెట్టుబడిదారులు ఆకస్మిక అకాల మరణం సంభవించినప్పుడు వారి ఆస్తులను సరైన వారసులకు బదిలీ చేయడం సులభం చేయడానికి నామినీ పేరును నమోదు చేయడం ముఖ్యం. ఇంకా చాలా మంది ఖాతాదారులు నామినీ పేరు పెట్టనందున గడువు పొడిగించబడి ఉండవచ్చు. మార్కెట్ పార్టిసిపెంట్ల ఫీడ్‌బ్యాక్ ఆధారంగా డీమ్యాట్ ఖాతాలు, మ్యూచువల్ ఫండ్ ఫోలియోల కోసం నామినేషన్ ఆప్షన్‌ను సమర్పించడానికి చివరి తేదీ జూన్ 30, 2024 వరకు పొడిగించిందని సెబి ఒక ప్రకటనలో తెలిపింది. డీమ్యాట్ ఖాతా, మ్యూచువల్ ఫండ్ ఖాతాలు నామినీచే నామినేట్ చేయబడాలి. లేదా నామినేషన్ వేయకూడదు. లేకుండా అటువంటి ఖాతాలు, ఫోలియోలు స్తంభింపజేయబడతాయి. మీరు దాని నుంచి డబ్బు తీసుకోలేకపోవచ్చు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot Nos, 56,27,28, Block GXX, Auto Nagar, VIJAYAWADA-520007. Cellphone : 9848041146, RNI No.64861/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.